





UNSTOPPABLE

# Amaravati

## అమరావతి పున: ప్రారంభం

## మే 2, 2025



విధ్వంసం నుంచి వికాసానికి...
శిథిలాల నుంచి శిఖరాలకు...
నవ్యాంధ్ర నుంచి స్వర్ణాంధ్రకు...
5కోట్ల ఆంధ్రుల కలల సాకారానికి...

నేడు అమరావతి రాజధాని పనుల
పునః ప్రారంభానికి విచ్చేస్తున్న
ప్రజల ప్రధాని శ్రీ నరేంద్ర మోడీజీకి
స్వాగతం.... సుస్వాగతం....




**శ్రీ నారా చంద్రబాబు నాయుడు**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి



# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



11 ఎంఎస్ఎంఈ పార్కులు ప్రారంభించిన సీఎం చంద్రబాబు 6

'పేదల సేవలో' ముఖ్యమంత్రి స్వయంగా లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీ 5

## వస్తున్నాడు నరేంద్రుడు!



- విశ్వయోగి రాకకు ఎదురుచూస్తున్న ఏపీ ఆత్మ!
- నేడు అమరావతిలో ప్రధాని మోదీ పర్యటన
- స్వాగతం పలకనున్న సీఎం, డిప్యూటీ సీఎం
- 20 అడుగుల ఎత్తయిన 'ఏ' పైలాన్ ఆవిష్కరణ
- రూ.58వేల కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం
- 5 లక్షలమంది తరలివస్తారని అంచనా, భారీ బహిరంగ సభ
- 24 గంటలముందే ఎస్పీజీ ఆధీనంలో సభా ప్రాంగణం
- అటు భద్రతా ఏర్పాట్లు.. ఇటు ట్రాఫిక్ మళ్లింపు
- చారిత్రక దినంగా మిగిలిపోనున్న మే 2

10

## ప్రజా రాజధాని.. ప్రజల సమక్షంలో...

- ప్రధానమంత్రి అమరావతి పర్యటనకు సర్వం సిద్ధం
- చివరిగా సమీక్షించి సంతృప్తి వ్యక్తంచేసిన మంత్రుల బృందం
- సీఎం ఆదేశాల మేరకు సౌకర్యాలతో కూడిన ఏర్పాట్లు
- రాష్ట్రం నలుమూలల నుంచీ ప్రజలు వస్తున్నారు: పయ్యావుల
- ప్రజల ఆర్థిక ఉన్నతికి ఇది తొలి మెట్టు: నారాయణ
- రాజధాని మనది అన్న భావనను కల్పించాం: మనోహర్
- విధ్వంసం నుంచి వికాశంవైపు వెళ్తున్నాం: కొల్లు

2







## కొత్త ఆలోచనలతో రండి

- పరిశ్రమల ఏర్పాటుకు మౌలిక సదుపాయాల కల్పన
- ఇంటికో పారిశ్రామికవేత్తను తయారు చేయాలన్నదే లక్ష్యం
- 175 నియోజకవర్గాల్లో 175 ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు
- ఇచ్చిన మాట ప్రకారం 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం
- భవన నిర్మాణ కార్మికులకు చేతినిండా పని కల్పిస్తాం
- గత పాలకుల నిర్వాకంతో రోడ్డున పడిన కార్మిక కుటుంబాలు

4

- ఆత్మకూరు ప్రజావేదిక నుంచి సీఎం చంద్రబాబు పిలుపు
- నెల్లూరుపాలెంలో పేదల సేవలో పాల్గొన్న సీఎం
- మే డే సందర్భంగా భవన నిర్మాణ కార్మికులతో ముఖాముఖి
- 11 ఎంఎస్ఎంఈ పార్కులను వర్చువల్‌గా ప్రారంభించిన సీఎం
- దగదర్తి విమానాశ్రయం పనులు త్వరలో చేపడతామని హామీ

## ప్రగతి పరుగులు!



- రాష్ట్రంలో రూ.57,962 కోట్ల అభివృద్ధి పనులను శ్రీకారం
- ప్రధాని మోదీ చేతులమీదుగా శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు
- రైల్వే ట్రిప్లింగ్, డబ్లింగ్ ప్రాజెక్టులు జాతికి అంకితం
- రాష్ట్రాభివృద్ధిని కొత్తపుంతలు తొక్కిస్తున్న సీఎం చంద్రబాబు

5

## 7 లక్షల కోట్ల పెట్టుబడుల్లో అధిక భాగం రాయలసీమ... ఉత్తరాంధ్రకే

### అభివృద్ధి వికేంద్రీకరణ కూటమి ప్రభుత్వ విధానం

### నాడు సైబరాబాద్... నేడు అమరావతి

| S.no | Company | Investment(cr) | Employment | Place | Sector |
|---|---|---|---|---|---|
| 1 | Arcelor Mittal & Nippon | 1,35,964 | 55,000 | Anakapalli | Steal |
| 2 | BPCL | 96,862 | 3,000 | Ramaipatnam | Potroleum |
| 3 | Reliance Industries | 65,000 | 2,55,000 | State wide | Bio gas |
| 4 | LG | 5,001 | 1,945 | Sri City, Nellore | Electronics |
| 5 | TCS | 1,370 | 1,200 | Vizag | IT data center |
| 6 | SAEL solar MHP1 | 1,728.42 | 1,035 | Anantapur, Kadapa | Solar Energy |
| 7 | SAEL solar MHP1 | 1,728.42 | 1,035 | Kadapa, Nandyal | Solar Energy |
| 8 | Tata Power | 2,000 | 1,380 | Kurnool | Power |
| 9 | Tata Power | 2,000 | 1,380 | Anantapur | Power |
| 10 | Asta Enterprises | 8,240 | 4,000 | Kadapa | Green Energy |

మిగతా 2లో..

## కేంద్ర విద్యాసంస్థల్లో అధిక భాగం రాయలసీమ.. ఉత్తరాంధ్రకే

| | కేంద్ర విద్యాసంస్థలు | కేంద్ర నిధులు (కోట్లలో) |
|---|---|---|
| 1 | ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, మంగళగిరి | 1,618.23 |
| 2 | ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ విశాఖపట్నం | 472.61 |
| 3 | ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ తిరుపతి | 1091.75 |
| 4 | ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ డిజైన్ అండ్ మాన్యుఫ్యాక్చరింగ్, కర్నూలు | 296.12 |
| 5 | ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం అండ్ ఎనర్జీ(IIPE), విశాఖపట్నం | 134.82 |
| 6 | ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ & సెర్చ్ (IISER), తిరుపతి | 1,437.91 |
| 7 | నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (NIT), తాడేపల్లిగూడెం | 438 |

మిగతా 3లో..

# 7 లక్షల కోట్ల పెట్టుబడుల్లో అధిక భాగం రాయలసీమ... ఉత్తరాంధ్రకే అభివృద్ధి వికేంద్రీకరణ కూటమి ప్రభుత్వ విధానం

## నాడు సైబరాబాద్... నేడు అమరావతి

| S.no | Company | Investment(cr) | Employment | Place | Sector |
|---|---|---|---|---|---|
| 11 | AyanaEcoren Energy India | 4,436 | 639 | Kurnool | Renewable |
| 12 | AmpinEcoren Energy India | 3,142 | 1,200 | Kurnool | Renewable Energy |
| 13 | NSL Ecoren Energy India | 567.73 | 170 | Anantapur | Renewable Energy |
| 14 | Ecoren Energy India | 227 | 1,725 | Anantapur, Kadapa | Renewable Energy |
| 15 | Clean Energy Hybrid 3 | 2,000 | 650 | Nandyal, Kadapa | Renewable Energy |
| 16 | TAFE Pareshia | 76 | 250 | - | Automobile |
| 17 | Philips Corbon Black | 798 | 200 | - | - |
| 18 | KalyaniStratagy Systems | 1,430 | 565 | - | Manufacturing |
| 19 | IRAP | 2,000 | 1,725 | - | Solar Energy |
| 20 | Azad India Mobility | 1,046 | 2,381 | - | - |
| 21 | Dallas Tech Center LLP | 50 | 2,000 | - | IT |
| 22 | Balaji Action Buildwell | 1,174 | 1,500 | Anakapalli | - |
| 23 | John Cockerill | 2,000 | 500 | Kakinada | Energy |
| 24 | Navayuga Engineering | 14,328 | 3,450 | Gujjili, AlluriDt | Pumped Storage |
| 25 | Megha Engineering & Infrastructures | 10,300 | 3,000 | Kommuru, AnnamayyaDt | Pumped Storage |
| 26 | Aspire Energy | 918 | 150 | Anantapur, SatysaiDt's | Solar Energy |
| 27 | Anantapur Renewable | 972 | 225 | Anantapur | Solar Energy |
| 28 | Kadapa Renewable | 1,163 | 300 | SatyaSaiDt | Solar Energy |
| 29 | Coramandel International Ltd | 1,539 | 750 | Kakinada | Fertilizer |
| 30 | ALEP (Association of Lady Enterpreneurs of India) | 305 | 6,000 | - | Food Processing |
| 31 | Premium Energies Ltd | 4,200 | 1,500 | MP Sez, Nayudupeta | - |
| 32 | MaaMahamaya Industries | 2,063 | 1,000 | Vizayanagaram | - |
| 33 | LG Polymers | 839 | 692 | Sri City | Pharma |
| 34 | Protierial Ltd | 1,055 | 515 | Sri City | - |
| 35 | Sneha Pharms | 459 | 559 | - | Pharma |
| 36 | Petra Selicon | 585 | 477 | Sri SatyasaiDt | - |
| 37 | Avisa Foods and Fules | 500 | 500 | Krishna Dt | Food Processing |
| 38 | Ramco Cements | 478 | 550 | Nandyal | Cements |
| 39 | HFCL & NWML | 1,198 | 870 | Sri SatyasaiDt | - |
| 40 | Top Stone Metals & Alas India | 32 | 200 | SrikakulamDt | - |
| 41 | Ursa Clusters | 5,728 | 2,500 | Vizag | AI & IT Data Center |
| 42 | JSW Neo Energy | 660 | 110 | Kurnool Dt | Solar Energy |
| 43 | RenueVikramSakti | 3,000 | 1,860 | AnantapurDt | Solar Energy |
| 44 | Chinta Green | 9,450 | 9,300 | Tirupati&SatyasaiDt's | Solar Energy |
| **Committed Investments** | | | | | |
| 45 | Lulu Mall | | | Vizag | Shopping |
| 46 | Unity Mall | 172 | | Vizag | Shopping |
| 47 | HCL 2nd Phase | | 15,000 | Mallavalli, Gannavaram | IT |
| 48 | NTPC | 1.87 L cr | 1.6L | | Power |

| S.no | Company | Investment(cr) | Employment | Place | Sector |
|---|---|---|---|---|---|
| 49 | Allana Group | 100 | | Vijayawada | Food Processing |
| 50 | Channel Play | 70 | 900 | Kopparti, Kadapa | Sound Systems |
| 51 | Technodom | 120 | 800 | Kopparti, Kadapa | TV Manufacturing |
| 52 | DGG Garments | 45 | 2,100 | Kopparti, Kadapa | Textiles |
| 53 | HP | 60,000 | | Ramayapatnam | Petroleum |
| 54 | Indosole | 43,000 | | Ramayapatnam | Solar Energy |
| 55 | Johnson Infra | 10,000 | | Ramayapatnam | |
| 56 | JSW | 50,000 | | Ramayapatnam | |
| 57 | Utkarsha Ltd | 4,500 | | Dagadarti | |
| 58 | HPCL | 2000 | | Juvvaladinne | |
| 59 | Cribco | 725 | | Venkatachalam | Solar Energy |
| 60 | Sri Chakra Ltd | 360 | | Manbolu | Food Processing |
| 61 | Viswasamudra Ltd | 315 | | Venkatachalam | |
| 62 | Godrej | 2,800 | | | |
| 63 | Moglix | | | | |
| 64 | Brook Field | | | | |
| 65 | Foxcon | | | | |
| 66 | JairajIspat 2nd Phase | | | | |
| 67 | Substrate Manufacture | | | Vizag | AI |
| 68 | Air Bus | | | Anantapur | Helicopter Manufacture |
| 69 | APP 2nd Phase | 520 | | Rajahmundry | |
| 70 | Resolute Electronics (Celkon Subsidiary) | | | Tirupati | Wifi Routers Manufacture |
| 71 | Indian Design Garments | | | Madakasira | Textiles |
| 72 | Vermiran | 100 | | ChittoorDt | |
| 73 | Vinfast | | | Krishnapatnam | Automobile (Batteries) |
| 74 | 3F Oil Farm Expansion | 300 | | E. Godavari Dt | Oil |
| 75 | Serentica Global | 60,000 | | | Renewable Energy |
| 76 | JK Group | | | Sri Satyasai DT | Aerospace |

- **నాడు సైబరాబాద్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని ప్రతి పంచాయతీ... ప్రతి మున్సిపాలిటీలలోని యువతి, యువకులకు 30 లక్షల ఉద్యోగాలు, ఉపాధి కల్పించింది.**
- **నేడు అమరావతి నవ్యాంధ్రలోని 175 నియోజకవర్గాల యువతి, యువకులకు 21 లక్షల ఉద్యోగ, ఉపాధి కల్పించబోతుంది.**
- **అమరావతిపై విద్వేషం రెచ్చగొట్టడమంటే... యువత భవితపై గొడ్డలి వేటు వేయడమే.**

# విభేదాలు లేకుండా పనిచేయండి



- **తాడేపల్లిగూడెం సమన్వయ కమిటీ భేటీలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా సూచన**
- **హాజరైన జనసేన ఎమ్మెల్యే బొలిశెట్టి, టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి వలవల బాబ్జి**

అమరావతి (చైతన్యరథం): తాడేపల్లిగూడెంలో జనసేన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి వలవల బాబ్జి సమన్వయంతో పనిచేసి ప్రజా సంక్షేమానికి కలిసికట్టుగా కృషి చేయాలని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ సూచించారు. ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, టీడీపీ ఇన్‌ఛార్జి వలవల బాబ్జితో టీడీపీ-జనసేన కోఆర్డినేషన్ కమిటీ భేటీ అయింది. విజయవాడలో గురువారం జరిగిన ఈ భేటీలో పల్లా శ్రీనివాస్, జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, జనసేన ఎమ్మెల్సీ హరిప్రసాద్, ఆ పార్టీ నాయకులు కె.కె.సత్యనారాయణ, చక్రవర్తి పాల్గొన్నారు. తాడేపల్లిగూడెంలో ఎటువంటి విభేదాలు లేకుండా కలిసి పని చేస్తామని, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళతామని ఈ సందర్భంగా బొలిశెట్టి శ్రీనివాస్, వలవల బాబ్జి స్పష్టం చేశారు.

## కేంద్ర విద్యాసంస్థల్లో అధిక భాగం రాయలసీమ.. ఉత్తరాంధ్రకే

| కేంద్ర విద్యాసంస్థలు | కేంద్ర నిధులు(కోట్లలో) |
|---|---|
| 8. నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఓషనోగ్రఫీ, విశాఖపట్నం | N/A |
| 9. నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డిజైన్, విజయవాడ, నంబూరు | 100.38 |
| 10. ఇండియన్ క్యులినరీ ఇన్స్టిట్యూట్, తిరుపతి | 97.92 |
| 11. నేషనల్ అకాడమీ ఆఫ్ కస్టమ్స్ పరోక్ష పన్నులు మరియు నార్కోటిక్స్, హిందూపూర్ | 730 |
| 12. సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్, అనంతపురం | 450 |
| 13. సెంట్రల్ ట్రైబల్ యూనివర్శిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్, విజయనగరం | 300 |
| 14. ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ప్యాకేజింగ్ | N/A |
| 15. ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్, కాకినాడ | 230 |
| 16. నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డిజాస్టర్ మేనేజ్మెంట్, విజయవాడ | 36.76 |


# కులగణనను స్వాగతిస్తున్నాం

**- మంత్రి నారా లోకేష్**

అమరావతి (చైతన్యరథం): కుల గణన నిర్వహించాలనే కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని రాష్ట్ర విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ హృదయపూర్వకంగా స్వాగతించారు. దశాబ్దాలుగా నెలకొన్న అడ్డంకులను అధిమించి ప్రధాని నరేంద్ర మోదీ తీసుకున్న ఈ సాహసోపేత నిర్ణయం చరిత్రను తిరగరాసిందన్నారు. సామాజిక న్యాయ సాధనలో భాగంగా సాధికారత అనే తన దార్శనికతకు కట్టుబడి ప్రధాని మోదీ ఈ విప్లవాత్మక చర్య తీసుకున్నారన్నారు.

# కొత్త ఆలోచనలతో రండి

- పరిశ్రమల ఏర్పాటుకు మౌలిక సదుపాయాల కల్పన
- ఇంటికో పారిశ్రామికవేత్తను తయారు చేయాలన్నదే లక్ష్యం
- 175 నియోజకవర్గాల్లో 175 ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు
- ఇచ్చిన మాట ప్రకారం 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం
- భవన నిర్మాణ కార్మికులకు చేతినిండా పని కల్పిస్తాం
- గత పాలకుల నిర్వాకంతో రోడ్డున పడిన కార్మిక కుటుంబాలు
- ఆత్మకూరు ప్రజావేదిక నుంచి సీఎం చంద్రబాబు పిలుపు
- నెల్లూరుపాలెంలో పేదల సేవలో పాల్గొన్న ముఖ్యమంత్రి
- మే డే సందర్భంగా భవన నిర్మాణ కార్మికులతో ముఖాముఖి
- 11 ఎంఎస్ఎంఈ పార్కులను వర్చువల్‌గా ప్రారంభించిన సీఎం
- దగదర్తి విమానాశ్రయం పనులు త్వరలో చేపడతామని హామీ




నెల్లూరుజిల్లా, ఆత్మకూరు(చైతన్య రథం): ఇంటికో పారిశ్రామికవేత్తను తయారుచేయడమే ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యమని,అందులో భాగంగానే 175 నియోజకవర్గాల్లో 175 ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేస్తున్నట్లు సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. 20 లక్షల ఉద్యోగాల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గత పాలకుల నిర్వాకంతో భవన నిర్మాణ కార్మికులు ఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డారని, వారిని ఆదుకునే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని సీఎం హామీ ఇచ్చారు. మే డే సందర్భంగా నెల్లూరుజిల్లా నారంపేటతోపాటు మరో 10చోట్ల ఎంఎస్ఎంఈ పార్కులను ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించారు. అంతకుముందు ఆత్మకూరు మండలం నెల్లూరుపాలెం గ్రామం ఎస్టీ కాలనీలో చలంచర్ల సుస్మితకు వితంతు పింఛన్‌ను సీఎం స్వయంగా అందించారు. టీటీసీ చదివిన సుస్మితకు డీఎస్సీలో ఉద్యోగం కొరకు ఉచితంగా శిక్షణ ఇప్పిస్తామని భరోసా ఇచ్చారు. సుస్మిత ఐదేళ్ల కుమార్తె చైత్రికను గురుకుల పాఠశాలలో చేర్పించి చదువు చెప్పిస్తామన్నారు. అనంతరం పేదల సేవలో కార్యక్రమంలో ప్రజలను ఉద్దేశించి ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడారు.

## ఇంటికో ఎంట్రప్రెన్యూర్‌ని తయారు చేస్తాం

'నారంపేటలో ఒక మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. 175 నియోజకవర్గాల్లో 175 ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేయబోతున్నాం. ఎవరైనాసరే నేరుగా వచ్చి ఫ్యాక్టరీ పెడితే చాలు. మిగిలిన కరెంటు, షెడ్ల ఏర్పాటు, ఇతర మౌలిక సదుపాయాలన్నీ ఇక్కడ మేమే కల్పిస్తాం. ఆనాడు తెలుగువారికి ఒక మహానగరం ఉండాలి, సంపద రావాలని హైదరాబాద్‌ను అభివృద్ధి చేశాం. ఇపుడు అమరావతిని నిర్మిస్తున్నాం. ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటుకు రైతాంగం సహకారం ఎంతో ముఖ్యం. మొత్తం 40 నియోజకవర్గాల్లో మొదటి దశలో ఎంఎస్ఎంఈ పార్కులు అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. నియోజకవర్గానికో ఎంఎస్ఎంఈ పార్కుతో మొత్తం రూ.2,000 కోట్లకుపైగా పెట్టుబడులు కార్యరూపం దాల్చనున్నాయి. 2027-28 ఆర్థిక సంవత్సరానికి 15,000 ఎంఎస్ఎంఈ యూనిట్లు నెలకొల్పేలా చూడటం ద్వారా 2 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని చంద్రబాబు ఉద్ఘాటించారు.

## రైతులూ పారిశ్రామికవేత్తలు కావొచ్చు

'20 లక్షలమందికి ఉపాధి కల్పిస్తామన్న మాటకు కట్టుబడి ఉన్నాం. ప్రభుత్వంపై నమ్మకంతో రాష్ట్రానికి పెద్దఎత్తున పెట్టుబడులు వస్తున్నాయి. దీనివల్ల యువతకు ఉద్యోగాలు వస్తాయి. ఎమ్మెల్యేలు వారి నియోజకవర్గాల్లో యువతకు ఉద్యోగాలు కల్పించే బాధ్యత తీసుకోవాలి. రైతులూ పారిశ్రామికవేత్తలుగా తయారుకావాలి. రైతులు కూడా ఎంఎస్ఎంఈ పార్కులు పెట్టవచ్చు. అందుకు అవసరమైన అనుమతులిస్తాం. పదెకరాల్లో నానో పార్కు, వందెకరాల్లో ఎంఎస్ఎంఈ, వంద ఎకరాలకు పైగావుంటే మేజర్ పార్కులు ఏర్పాటు చేసుకోవచ్చు. అలాగే ఆడబిడ్డలు కూడా ఇండస్ట్రీలు పెట్టి ఆర్థికంగా బలోపేతం కావాలి' అని చంద్రబాబు పిలుపునిచ్చారు.

## కార్మికులకు ఉపాధి కల్పించి ఆదుకుంటాం

'మన దేశంలో 85శాతం అసంఘటిత కార్మికులే ఉన్నారు. అందులో 65 శాతం వ్యవసాయంపైనే ఆధారపడుతున్నారు. కేంద్రం నరేగా ద్వారా పేదలకు 100 రోజులు పనిచేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. భవన నిర్మాణ కార్మికుల కష్టాలు నేను స్వయంగా చూశాను. మండుటెండలో ఇనుప రాడ్లతో పనిచేస్తారు. వారిని ఆదుకునే బాధ్యత ప్రభుత్వానిదే. కార్మికుల్లో 56శాతం మహిళలే ఉన్నారు. స్వర్గీయ ఎన్టీఆర్ తెలుగుదేశం జెండాలో కార్మికుల కోసం చక్రం పెట్టారు. ఇలా చేసిన ఏకైన రాజకీయ పార్టీ టీడీపీనే' అని చంద్రబాబు స్పష్టం చేశారు.

## గత పాలకుల నిర్లక్ష్యంతో కార్మికులు రోడ్డున పడ్డారు

'గత పాలకుల నిర్లక్ష్యంవల్ల భవన నిర్మాణ కార్మికులు ఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డారు. ఇసుకను ఇతర రాష్ట్రాలకు బ్లాక్‌లో తరలించారు. ఇసుక ద్వారా ప్రభుత్వానికి వచ్చే వేల కోట్ల ఆదాయాన్ని వదులుకుని మరీ ఇసుకను ఉచితంగా అందిస్తున్నాము. భవన నిర్మాణ కార్మికులకు చేతినిండా పని ఉండాలి. భవనాలు కడితే వారికి ఉపాధి లభిస్తుంది. సంపద పెరుగుతుంది. భవిష్యత్‌లో ఆదాయం వస్తుంది. ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాక భవన నిర్మాణాలు, లే అవుట్ల అనుమతులు సులభతరం చేశాం. నిర్మాణ రంగాన్ని ప్రోత్సహిస్తున్నాం. నాలా చట్టాన్ని రద్దు చేశాం. 500 చదరపు మీటర్లకంటే ఎక్కువ విస్తీర్ణంలో భవన నిర్మాణాలు చేస్తే సెల్లార్లకు అనుమతిచ్చాం. లే అవుట్ల రహదారుల కోసం 12 మీటర్ల నుంచి 9 మీటర్లకు తగ్గిం చాం. కార్మికులకు వైద్య సేవలు అందించేందుకు గుంటూరు, శ్రీ సిటీలో 100 పడకలు, కర్నూలులో 30 పడకల ఆస్పత్రులు కడుతున్నామ'ని చంద్రబాబు వివరించారు.

## పింఛన్‌తో పేదల జీవితాల్లో వెలుగులు

మన దేశంలో ఒక్క పెన్షన్ల కిందే ప్రతి నెలా 64 లక్షలమందికి ఏడాదికి రూ.33 వేల కోట్లు వెచ్చిస్తోంది ఏపీ ప్రభుత్వమే. ప్రతి రెండున్నర కుటుంబాల్లో ఒకరికి పింఛను ఇస్తున్నాం. కొందరి ఆదాయం కంటే పింఛనే ఎక్కువగా ఉంటోంది. గత ప్రభుత్వంలో ముక్కుతూ మూలుగుతూ పింఛన్లు ఇచ్చారు. రూ.200 పింఛన్లను రూ.2 వేలు చేసింది నేనే. ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు రూ.3,000 పింఛను రూ4,000 వేలు చేశాను. డయాలసిస్ రోగులకు రూ.10 వేలు ఇస్తున్నాం. మంచానికే పరిమితమైన వారికి రూ.15 వేలు పింఛను ఇస్తూ మానవత్వాన్ని నిరూపించుకున్నాం. జూన్ 1నాటికి వెరిఫికేషన్ పూర్తిచేసి వితంతుపింఛన్లు అందిస్తా'మని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

## ప్రపంచం మెచ్చే రాజధానిగా అమరావతి

'అమరావతి నిర్మాణంతో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయి. అమరావతిలో 29 వేలమంది రైతులు 34 వేల ఎకరాలు భూమి ఇచ్చారు. రాజధాని మనకు అవసరం. అందులో మేము భాగస్వాములు అవుతామని రైతులు అన్నారు. మేమిచ్చిన భూమి అభివృద్ధి చేసి అందులో కొంత తిరిగి ఇవ్వాలని రైతులు కోరారు. ఒక్క పైసా ఖర్చు లేకుండా అమరావతి నిర్మాణం చేస్తూ ప్రజలను కోటీశ్వరులను చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ఘనత తెలుగుదేశానిదే. అమరావతిలో కాలేజీలు, కేంద్ర ప్రభుత్వ సంస్థలు వచ్చాయి. నేను ఏ ప్రాజెక్టు చేపట్టినా ఏ రైతుకు అన్యాయం జరగనివ్వలేదు. అభివృద్ధి సహించలేని వారి విమర్శలు నేను పట్టించుకోను. పోర్టు, ఎయిర్‌పోర్టు, ఇండస్ట్రీ రావడంవల్ల ఆ ప్రాంతం అభివృద్ధి అవుతుంది. ఉద్యోగాలు వస్తా'యని చంద్రబాబు వివరించారు.

## ఇన్నోవేషన్ హబ్‌గా అమరావతి

త్వరలో అమరావతిలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు చేయబోతున్నాం. ఆనాడు నేను ఐటీకి ప్రాధాన్యత ఇచ్చాను. మంచి ఉద్యోగాలు వచ్చాయి. ఇప్పుడు ఏఐని ప్రోత్సహిస్తున్నాను. భవిష్యత్ ఏఐదే. దాన్ని ఉపయోగించుకుంటే జీవితాలు బాగు పడతాయి. ఉత్తరాంధ్రకు విశాఖ కేంద్రంగా గోదావరి జిల్లాలకు రాజమండ్రి కేంద్రంగా, గుంటూరు, కృష్ణా జిల్లాలకు విజయవాడ కేంద్రంగా, ప్రకాశం, నెల్లూరు, చిత్తూరుజిల్లాలకు తిరుపతి కేంద్రంగా, అనంతపురం, కడప, కర్నూలు జిల్లాలకు అనంతపురం కేంద్రంగా రీజనల్ హబ్బులు పెడుతున్నాం. ప్రపంచవ్యాప్తంగా మన తెలుగువారే ఉన్నత స్థితిలో ఉన్నారు. ఉద్యోగం చేయడం కాదు... ఉద్యోగం ఇచ్చే పరిస్థితికి రావాలి' అని చంద్రబాబు ఉద్ఘాటించారు.

## నెల్లూరు జిల్లా అభివృద్ధి బాధ్యత నాది

నెల్లూరు జిల్లాలో తరతరాలుగా పేదరికంలోనే యానాదులు మగ్గుతున్నారు. వారిని ఆదుకుంటాం. సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటాం. రామాయపట్నంలో రూ.95 వేల కోట్ల వ్యయంతో బీపీసీఎల్ రిఫైనరీ వస్తోంది. కావలి పక్కన దగదర్తి ఎయిర్ పోర్టు త్వరలో ప్రారంభిస్తాం. శ్రీ సిటీ ఇక్కడే ఉంది. రూ.5 వేల కోట్ల వ్యయంతో ఎల్‌జీ వస్తోంది. 10 వేల ఉద్యోగాలు కల్పిస్తారు. సీమను గ్రీన్ ఎనర్జీ హబ్‌గా తయారుచేస్తాం. శ్రీశైలం నుంచి నీటిని ముందుగా సీమకు ఇచ్చింది ఎన్టీఆరే. సోమశిల, కండలేరుకు శ్రీకారంచుట్టింది ఎన్టీఆరే. ఆత్మకూరులో ఇంజినీరింగ్ కాలేజీ ఏర్పాటు చేస్తా'మని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు.


## సూపర్ సిక్స్‌తో పేదల జీవితాల్లో వెలుగులు

'రాష్ట్రంలోని అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం. ఇల్లు, మంచినీటి కుళాయి, మరుగుదొడ్లు, కరెంటు, దీపం కింద గ్యాస్ కనెక్షన్లు ఇవ్వాలన్నదే నా లక్ష్యం. పేదలందరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నాం. ఇప్పటికే 200కు పైగా అన్నక్యాంటీన్లు ఏర్పాటుచేశాం. దీపం 2 పథకం కింద 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. మత్స్యకారులకు రూ.20 వేలు వేశాం. 16,347 టీచరు పోస్టులు భర్తీ చేయబోతున్నాం. రైతులకు అన్నదాత సుఖీభవ కింద ఏడాదిలో మూడు విడతల్లో రూ.20 వేలు పెట్టుబడి సాయం అందిస్తాం. జూన్ నాటికి తల్లికి వందనం కింద ఇంట్లో ఎంతమంది పిల్లలుంటేఅందరికీ రూ.15వేలు అందిస్తాం. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా 270 సేవలు అందిస్తున్నాం. వాటిని 1000కి పెంచుతామని సీఎం చంద్రబాబు అన్నారు.

ప్రజావేదికపైనే నిర్వహించిన పీ-4 కార్యక్రమంలో భాగంగా బంగారు కుటుంబానికి ఎంపికైన జ్ఞానమ్మ మాట్లాడుతూ.. 'నాకు నలుగురు పిల్లలు. భర్త కూలీ పనులకు వెళ్లి పోషిస్తున్నారు. కూలీకెళ్లని రోజున యాచించి పూట గడుపుకుంటాము. ఉండటానికి ఇల్లు లేదు. ఎవర్నైనా అప్పు అడిగితే మీకు ఏముందని తిరిగి ఎలా చెల్లిస్తారని అంటున్నారు. పిల్లల్ని చదివించుకోవాలని నా కోరిక. నేను, నా భర్త చదువుకోలేదు. మాకు ఇల్లు ఇప్పించాలని' కోరారు. దీనిపై సీఎం చంద్రబాబు స్పందిస్తూ.. 'జ్ఞానమ్మ నలుగురు బిడ్డలను ఆస్తిగా భావించాలి. ఆ నలుగురినీ చదివిస్తే భవిష్యత్తులో బాగా రాణిస్తారు. జ్ఞానమ్మ కుటుంబానికి ప్రభుత్వం తరపున స్థలం కేటాయించి ఇల్లు నిర్మించి ఇస్తాం. మౌలిక వసతులైన నీరు, విద్యుత్, గ్యాస్, మరుగుదొడ్డి ఏర్పాటు చేస్తాం. నలుగురి పిల్లలకు కలిపి మొత్తం రూ.4 లక్షలు బ్యాంకులో డిపాజిట్ చేస్తా'మని చంద్రబాబు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మార్గదర్శి నాగేశ్వరరావు మాట్లాడుతూ 'నా చిన్నతనంలో నాన్న చనిపోతే అమ్మ కూరగాయలు అమ్మి చదివించారు. పేదింటి కష్టాలు ఎలా ఉంటాయో నేను ప్రత్యక్షంగా చూశాను. 2020 విజన్ ద్వారా చాలామంది జీవితాలు మారాయి. మర్రిపాడులో సాహెూ ఫౌండేషన్ ద్వారా 190 మంది తల్లి, తండ్రిలేని పిల్లలను దత్తత తీసుకుని చదివిస్తున్నాం. జ్ఞానమ్మ నలుగురు పిల్లలను చదివించే బాధ్యత నేను తీసుకుంటాను' అని సీఎం చంద్రబాబు సమక్షంలో ప్రకటించారు.

# ప్రగతి పరుగులు!

- రాష్ట్రంలో రూ.57,962 కోట్ల అభివృద్ధి పనులను శ్రీకారం
- ప్రధాని మోదీ చేతులమీదుగా శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు
- రైల్వే ట్రిప్లింగ్, డబ్లింగ్ ప్రాజెక్టులు జాతికి అంకితం
- రాష్ట్రాభివృద్ధిని కొత్తపుంతలు తొక్కిస్తున్న సీఎం చంద్రబాబు



అమరావతి (చైతన్య రథం): రాష్ట్ర చరిత్రలో మే 2, 2025 కీలకమైన రోజు. ఒకేరోజున ఒకేసారి పెద్దఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు, శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలను ప్రధాని నరేంద్రమోదీ చేతులమీదుగా నిర్వహిస్తోంది రాష్ట్ర ప్రభుత్వం. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మే 2న రాజధాని అమరావతి పనుల పునఃప్రారంభ కార్యక్రమానికి వస్తున్నారు. రాజధానిలో రూ.49,040 కోట్లతో చేపట్టిన 74 ప్రాజెక్టు పనులకు శంకుస్థాపన చేస్తారు. దీనితో పాటు రాష్ట్రంలోని డీఆర్డీవో, డీపీఐఐటీ, ఎన్హెచ్ఎఐ, రైల్వేకు సంబంధించిన ప్రాజెక్టులు కలుపుకుని.. మొత్తంగా రూ.57,962 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. కేపిటల్ సిటీ పనుల పునఃప్రారంభంలో భాగంగా ఒక్క అమరావతిలోనే రూ.49,000 కోట్లతో చేపడుతున్న 74 ప్రాజెక్టుల పనులకు శంకుస్థాపన చేస్తారు. వీటికి అదనంగా రూ.5,028 కోట్లతో చేపట్టే 9 కేంద్ర ప్రాజెక్టులకూ శంకుస్థాపన జరుగుతుంది. అలాగే, రూ.3,680 కోట్లతో నిర్మాణం పూర్తిచేసుకున్న ఎనిమిది జాతీయ రహదారులను ప్రధాని ప్రారంభిస్తారు. మరో రూ.254కోట్లతో నిర్మించిన మూడు రైల్వే ప్రాజెక్టులను జాతికి అంకితం చేస్తారు. మొత్తంగా రూ.57,962 కోట్ల విలువైన 94 ప్రాజెక్టులకు శుక్రవారం శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేపట్టడం రాష్ట్ర చరిత్రలో మరిచిపోలేని సుదినంగా మిగలనుంది.

**శంకుస్థాపనలు:**

రాజధానిలో అసెంబ్లీ, సెక్రటేరియేట్, హైకోర్టు భవనాలు కొత్తవి నిర్మించడంతోపాటు న్యాయమూర్తుల నివాస సముదాయాల భవనాలు... ఇలా మొత్తం 74 ప్రాజెక్టులకు శంకుస్థాపన చేయనున్నారు. రూ.1,459 కోట్లతో నాగాయలంకలో డీఆర్డీఓ చేపట్టే క్షిపణి ప్రయోగ కేంద్రానికి శంకుస్థాపన చేస్తారు. రూ.100 కోట్లతో విశాఖలో డీపీఐఐటీ చేపట్టే యూనిటీ మాల్‌కు, రూ.293 కోట్లతో గుంతకల్– వెస్ట్– మల్లప్ప గేట్ రైల్ ఓవర్ నిర్మాణానికి, రూ.3,176 కోట్లతో ఎన్హెచ్ఏఐ చేపట్టే ఆరు జాతీయ రహదారుల ప్రాజెక్టులకు ప్రధాని నరేంద్రమోదీ శంకుస్థాపన చేయనున్నారు.

**ప్రారంభోత్సవాలు:**

రూ.3,680 కోట్లతో ఎన్హెచ్ఏఐ నిర్మాణం పూర్తి చేసిన ఎనిమిది జాతీయ రహదారి ప్రాజెక్టులను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించనున్నారు.

**జాతికి అంకితం:**

రూ.254 కోట్లతో చేపట్టిన 3 రైల్వే ప్రాజెక్టులను ప్రధాని మోదీ జాతికి అంకితం చేస్తారు.

## కార్మిక లోకంలో కొత్త చైతన్యం: చంద్రబాబు



అమరావతి (చైతన్య రథం): శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా ఎందరో మహానుభావులు జరిపిన పోరాట ఫలితంగా కార్మికలోకంలో కొత్త చైతన్యం వెల్లివిరిసిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మేడే) సందర్భంగా కార్మిక, కర్షక సోదరులకు శుభాకాంక్షలు చెబుతూ.. ఆనాటి దోపిడి విధానాలను సమూలంగా మార్చుకుని కార్మికులు తమ హక్కులను సాధించుకున్న రోజే మేడే అని గుర్తు చేశారు. 'కార్మిక శక్తి లేనిదే సమాజం ముందుకెళ్లదు. కార్మిక, కర్షకులు ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ ముందుకెళ్లడం ప్రస్తుతం అత్యంత అవసరం. కార్మిక వర్గం పక్షాన నిలబడి వారికి మేలు చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోంది' అని చంద్రబాబు పేర్కొన్నారు. నాలా చట్టం రద్దు, ఉచిత ఇసుక విధానం, భవన నిర్మాతలకు లే అవుట్లకు అనుమతులు సరళతరం చేయడంవంటి నిర్ణయాలతో ఇప్పటికే నిర్మాణ రంగాన్ని నిలబెట్టి లక్షలమంది జీవితాలకు భద్రత కల్పించామని అన్నారు. 175 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కులు, అన్ని ప్రాంతాల్లో పరిశ్రమల ఏర్పాటుతో పెద్దఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సృష్టిస్తామని హామీ ఇచ్చారు. 'కూటమి ప్రభుత్వం కార్మికుల ప్రభుత్వం. కష్టజీవుల ప్రభుత్వం' అని చంద్రబాబు ఎక్స్ వేదికపై పోస్టు చేశారు.

## 'పేదల సేవలో' ముఖ్యమంత్రి

### స్వయంగా లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీ

ఆత్మకూరు (చైతన్య రథం): శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఆత్మకూరులో సీఎం చంద్రబాబు గురువారం స్వయంగా పింఛన్లు పంపిణీ చేశారు. స్థానిక ఎస్టీ కాలనీలో పలువురు లబ్ధిదారుల ఇళ్లకువెళ్లి వారితో మాట్లాడారు. కుటుంబసభ్యుల బాగోగులు తెలుసుకున్నారు. తమ సమస్యలను వారు చెప్పుకోగా.. ప్రభుత్వం తరపున అందించాల్సిన సాయంపై అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు.










శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఆత్మకూరు మండలం నెల్లూరుపాలెం గ్రామ ఎస్టీ కాలనీలో సీఎం చంద్రబాబు నాయుడు గురువారం పింఛన్లు పంపిణీ చేశారు. చలంచర్ల సుస్మితకు వితంతు పింఛన్ అందించారు. టీటీసీ చదివిన సుస్మితకు డీఎస్సీలో ఉద్యోగం కొరకు ఉచితంగా శిక్షణ ఇప్పిస్తామని సీఎం భరోసా ఇచ్చారు. సుస్మిత ఐదేళ్ల కుమార్తె చైత్రికను గురుకుల పాఠశాలలో చేర్పించి చదువు చెప్పిస్తామని హామీ ఇచ్చారు. మరో మహిళ అంకోజి సుమ తన కుమారుడికి ఉపాధి మార్గం చూపించాలని విన్నవించగా వ్యవసాయ శాఖనుంచి డ్రోన్ అందించి శిక్షణనిచ్చి ఉపాధి చూపిస్తానన్నారు. అనంతరం కాలనీ వాసులనుంచి పలు అర్జీలను సీఎం చంద్రబాబు స్వీకరించి పరిష్కారానికి హామీ ఇచ్చారు.







ఆత్మకూరు నియోజకవర్గం నెల్లూరుపాలెం గ్రామంలో భవన నిర్మాణ కార్మికులతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముఖాముఖి. కార్మికులకు మే డే శుభాకాంక్షలు చెబుతూ.. కార్మికులతో మాట్లాడి రాడ్ బెండింగ్, వైండింగ్ గురించి అడిగి తెలుసుకున్న సీఎం. పనితీరు, రోజువారీ లభించే కూలీ వివరాలపై ఆరా. కార్మిక సంక్షేమానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని భవన నిర్మాణ కార్మికులకు భరోసానిచ్చిన సీఎం చంద్రబాబు.





## అమరావతికి వైభవం..

# తెలుగువారి ఆశలకు జీవం

ప్రపంచాన్ని గడగడలాడించి అల్లకల్లోలం సృష్టించిన కరోనా వైరస్‌ను నియంత్రించేందుకు తయారైన వ్యాక్సిన్‌లలో 33శాతం వాటా హైదరాబాద్‌లోని జీనోమ్ వ్యాలీదే. బయోటెక్ సంస్థను ప్రోత్సహించేందుకు ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ముందు చూపుతో ఏర్పాటు చేసిన ఈ జీనోమ్ వ్యాలీలో 200కు పైగా ప్రధాన ఫార్మాస్యూటికల్ కంపెనీలు, 10 వేలమందికి పైగా శాస్త్రవేత్తలు పనిచేస్తున్నారు. ప్రపంచం మొత్తంలోని టీకాలలో 3వవంతు ఇక్కడి నుంచే వస్తున్నాయి. విశాలమైన రాజధాని యొక్క ప్రాధాన్యత ఏమిటో హైదరాబాద్‌ను చూస్తే అర్థమవుతుంది. విజన్‌తో హైదరాబాద్‌లో చేసిన అభివృద్ధి మన కళ్లముందు ఫలితాన్ని ఇచ్చింది. హైదరాబాద్ కేవలం తెలంగాణకే కాదు... దేశంలోనే నేడు అతిపెద్ద నగరం అయ్యింది. అదే అనుభవంతో అర్థిక, ప్రజా రాజధాని చెయ్యాలని ప్రభుత్వం అమరావతి నిర్మాణం తలపెట్టింది. విశాలమైన రోడ్లు, అండర్ గ్రౌండ్ పవర్ లైన్స్, నీటివసతి, బ్లూ అండ్ గ్రీన్ కాన్సెప్ట్‌తో ఆహ్లాదకరమైన, ప్రపంచస్థాయి నగరంగా రాజధాని ప్రణాళిక సిద్ధం చేసి పనులు ప్రారంభంకానున్నాయి.



ప్రణాళికాబద్ధంగా పనిచేసి నాడు దెబ్బతీసిన బ్రాండ్‌ను పునరుద్ధరిస్తూ ప్రజలు గర్వంగా చెప్పుకునేలా, ప్రపంచస్థాయి నగరంగా రాజధాని అమరావతి నిర్మాణం చేపట్టారు.

రాష్ట్రానికి పరిశ్రమలు, పెట్టుబడులు రావాలంటే ఇతర రాష్ట్రాలకు ధీటుగా రాజధాని ఉండాలన్న ఉద్దేశంతో ప్రజా రాజధాని అమరావతి నిర్మాణాన్ని చేపట్టారు. చంద్రబాబునాయుడుపై నమ్మకంతో రైతులు ఒక్క రూపాయి తీసుకోకుండా రేయింబవళ్లు క్యూలో నిలబడి 58 రోజుల్లో 34,281 ఎకరాల భూముల్ని స్వచ్ఛందంగా రాజధాని నిర్మాణం కోసం ఇచ్చారు. 2015 అక్టోబర్ 22న రాజధానికి ఉద్దండరాయునిపాలెంలో దేశం మనవైపు చూసేలా ప్రధానమంత్రి నరేంద్రమోదీ చేతుల మీదుగా శంకుస్థాపన జరిగింది. 2015లో పనులు ప్రారంభించి హైకోర్టు, సచివాలయం, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రజా ప్రతినిధులు, అధికారుల నివాస భవనాలు, రహదారుల నిర్మాణాన్ని చేపడితే జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత కక్షపూరితంగా వ్యవహరించి భూములిచ్చిన రైతులను అక్రమ కేసులతో వేధించి, అవమానించి రాజధాని పనులు నిలిపివేశారు. వైసీపీ హయంలో ఐదేళ్లపాటు అక్కడే ఆగిపోయిన మహత్కార్యం.. చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మళ్లీ దేదీప్యమానమైంది. ఏపీ రాష్ట్రానికి ఆత్మలాంటి రాజధాని అమరావతిని 'విశ్వనగరి'గా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నడుంగట్టారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా నేడు శంకుస్థాపనకు నోచుకుంటున్న వేల కోట్ల ప్రాజెక్టులు –ఏపీలో అద్భుత అమరావతి ఆవిష్కరణకు బాటలు వేస్తాయని ఆశిద్దాం.

**- రావి రాధాకృష్ణ**
**గల్ఫ్ తెదేపా కౌన్సిల్ అధ్యక్షుడు**









నెల్లూరు జిల్లా ఆత్మకూరు నియోజకవర్గంలో 'పేదల సేవలో' కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన సీఎం చంద్రబాబుకు స్వాగతం పలికిన జిల్లా ఎంపీలు, ఎమ్మెల్యేలు, మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు.

## 11ఎంఎస్ఎంఈ పార్కులు

# ప్రారంభించిన సీఎం చంద్రబాబు

ఆత్మకూరు (చైతన్య రథం): రాష్ట్రంలో తొలిదశలో పూర్తిచేసిన 11 ఎంఎస్ఎంఈ పార్కులను సీఎం చంద్రబాబు ప్రారంభించారు. శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఆత్మకూరు నియోజకవర్గం నారంపేటలో నిర్వహించిన కార్యక్రమంలో వర్చువల్‌గా ప్రారంభోత్సవం చేశారు. రూ.216 కోట్లతో ఈ 11పార్కులను ప్రభుత్వం పూర్తిచేసింది. దీంతోపాటు మరో 39 ఎంఎస్ఎంఈ పార్కులను రూ.376 కోట్లతో అభివృద్ధి చేస్తోంది. పూర్తయిన పార్కులు అనకాపల్లి, పీలేరు, రాజానగరం, బద్వేల్, గన్నవరం, పాణ్యం, డోన్, ఆత్మకూరు (నారంపేట), దర్శి, పుట్టపర్తి నియోజకవర్గాల్లో ఉన్నాయి. వీటితో పాటు రాంబిల్లిలోని ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్‌నూ (ఎఫ్ఎఫ్‌సీ) సీఎం ప్రారంభించారు. 2028నాటికి రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో ఒకటి చొప్పున 175 ఎంఎస్ఎంఈ పార్కులను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.






నెల్లూరు జిల్లా ఆత్మకూరు ప్రజావేదిక సభకు హాజరైన సీఎం చంద్రబాబు, నారంపేట ఎంఎస్‌ఎంఈ పార్కును ప్రారంభించారు. అనంతరం టెన్త్ పరీక్షల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థినులను, పీ4 కార్యక్రమంలో భాగంగా పేదలను ఆదుకునేందు ముందుకొచ్చిన మార్గదర్శులను సీఎం సన్మానించారు.





















## కార్మికులకు అండగా కూటమి ప్రభుత్వం

### - మంత్రి లోకేష్ మే డే శుభాకాంక్షలు



అమరావతి (చైతన్యరథం): అంతర్జాతీయ కార్మిక దినోత్సవవ మే డే సందర్భంగా కార్మిక లోకానికి విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. కార్మికులు తమహక్కుల కోసం రక్తం చిందించి పోరాడి సాధించిన రోజే మే డే. శ్రామికులే అభివృద్ధిలో అసలైన భాగస్వాములు. కూటమి ప్రభుత్వ పాలనలో కార్మికులు, కర్షకుల అభ్యున్నతికి కృషిచేస్తున్నాం. వారికి అన్ని విధాల అండగా నిలుస్తున్నాం. కార్మిక సోదర, సోదరీమణులకు అంతర్జాతీయ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతున్నానన్నారు.

## రాబందుల ముఠా పార్టీకి అధ్యక్షుడు జగన్

### - మంత్రి రామానాయుడు ధ్వజం




పాలకొల్లు (చైతన్యరథం): జగన్ రెడ్డి వైసీపీకి అధినేత కాదని, రాబందుల ముఠా పార్టీకి అధ్యక్షుడని రాష్ట్ర జల వనరుల అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు విమర్శించారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో ..మన మంత్రి మన రామానాయుడు.. కార్యక్రమంలో కోటి అరవై లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన సందర్భంగా గురువారం మీడియాతో మంత్రి నిమ్మల మాట్లాడారు. జగన్ తీరు చూస్తే శవ రాజకీయాలు చేస్తున్నట్టుగా కనిపిస్తుందని, ఎక్కడ ఎవరు చనిపోయినా అక్కడకు వాలిపోతున్నారన్నారు. సింహాచలం ఆలయంలో ప్రకృతి విపత్తు వల్ల జరిగిన ప్రమాదాన్ని కూడా శవ రాజకీయంగా మార్చి మాట్లాడడం సరికాదన్నారు. గుండ్లకమ్మ, అన్నమయ్య ప్రాజెక్టు గేట్లు కొట్టుకుపోయిన ఘటనల్లో మృతులు, తిరుపతిలో ఆక్సిజన్ అందక పలువురు మృతిచెందిన సందర్భాల్లో జగన్ కనీసం ఆ ప్రాంతాలకు కూడా వెళ్లలేదన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో ఆంధ్రప్రదేశ్ తగలబడుతుంటే, నీరో చక్రవర్తిలా మద్యం డబ్బులు లెక్కపెట్టుకున్న జగన్‌కి, జనాల సమస్యలపై మాట్లాడే అర్హత లేదన్నారు. బారికేడ్లు, పరదాలు, 144 సెక్షన్, 30 యాక్టులు, ముందస్తు అరెస్టులతో, తాడేపల్లికి బందీగా నాడు జగన్ పాలన సాగిందన్నారు. అమరావతి రాజధాని పునర్నిర్మాణ పనులు ప్రారంభమయ్యే రోజు దేశ చరిత్రలో చారిత్రాత్మకంగా నిలిచిపోతుందన్నారు. ప్రధాని మోదీ చేతుల మీదుగా అమరావతి పున:ప్రారంభం జరగబోతుందన్నారు. ఈ కార్యక్రమానికి లక్షలాదిమంది ప్రజలు స్వచ్ఛందంగా తరలి వస్తున్నారన్నారు. ఉద్యోగ, ఉపాధి కల్పనా కేంద్రంగా, సెల్ఫ్ ఫైనాన్స్ రాజధానిగా, లక్ష కోట్ల ఆదాయం అమరావతి నగరం అందించబోతుందన్నారు. రాజధాని రైతుల త్యాగంతో, ప్రతి పౌరుడు, గర్వించేలా ప్రపంచస్థాయి రాజధానిని నిర్మించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు శ్రమిస్తున్నారని మంత్రి రామానాయుడు తెలిపారు. విధ్వంస పాలకుడి చేతిలో శిథిలమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం.. రాజధాని అమరావతి పున:నిర్మాణంతో స్వప్న సాకారం దిశగా అడుగులు వేస్తోందన్నారు.

## రికార్డు స్థాయిలో జీఎస్టీ వసూళ్లు

అమరావతి (చైతన్యరథం): ఏప్రిల్ నెలలో రాష్ట్రంలో జీఎస్టీవసూళ్లు రికార్డు స్థాయిలో నమోదయ్యాయి. ఈ ఏడాది ఏప్రిల్‌లో ఏకంగా 3,354 కోట్ల జీఎస్టీ వసూళ్లు నమోదయ్యాయి. గత ఏడాది ఏప్రిల్‌తో పోలిస్తే జీఎస్టీ నెట్ వసూళ్లు 12.6 శాతం పెరగటం విశేషం. జీఎస్టీ చట్టం వచ్చినప్పటి నుంచి ఇంత భారీ మొత్తం ఎప్పుడూ రాలేదు. ఇది కేవలం పన్నుల శాఖ పనితీరుకు నిదర్శనం మాత్రమే కాదు, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ఎంత బలంగా ఉందనే విషయాన్ని చెప్పకనే చెబు తోంది. గత ఏడాది నవంబర్, డిసెంబర్ నెలల్లో కొంచెం నెమ్మదించి నట్లు కనిపించినా, 2025 మొదటి త్రైమాసికంలో జీఎస్టీ ఆదాయం క్రమంగా పెరుగుతూ వచ్చింది. ఇక ఏప్రిల్ నెలలో అయితే ఏకంగా రికార్డులనే బద్దలు కొట్టింది. ఇది ఆర్థిక చరిత్రలో ఒక మైలురాయి. పన్నుల ఆదాయం ఇలా పెరుగుతూ పోతుంటే, రాష్ట్రం ఆర్థికంగా మరింత శక్తివంతం అవుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు.

## రాష్ట్రంలో ఆస్ట్రేలియా సంస్థ సీబీజీ ప్లాంట్

- రూ. 150 కోట్ల పెట్టుబడికి ఆర్వెన్సిస్ గ్రూప్ ఆసక్తి
- ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటితో సంస్థ ప్రతినిధుల బృందం భేటీ



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో కంప్రెస్డ్ బయో గ్యాస్ యూనిట్‌ను ఏర్పాటు చేసేందుకు ఆస్ట్రేలియాకు చెందిన ఆర్వెన్సిస్ గ్రూప్ ముందుకు వచ్చింది. ఈ మేరకు తాడేపల్లిలో ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌తో ఆ సంస్థ ప్రతినిధులు గురువారం భేటీ అయ్యి చర్చించారు. రాష్ట్రంలో పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్టుల ఏర్పాటుకు ఉన్న విస్తృత అవకాశాలను ఆర్వెన్సిస్ గ్రూప్ సంస్థ ప్రతినిధులకు మంత్రి గొట్టిపాటి వివరించారు. ప్రభుత్వం వైపు నుంచి పెట్టుబడిదారులకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని మంత్రి గొట్టిపాటి హామీ ఇచ్చారు. దీనిపై సంతృప్తి వ్యక్తం చేసిన ఆర్వెన్సిస్ ప్రతినిధులు రాష్ట్రంలో తొలుత ఒక సీబీజీ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. 12 - 20 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల ప్లాంట్‌ను సుమారు రూ. 150 కోట్ల పెట్టుబడితో నెలకొల్పుతామని మంత్రికి వివరించారు.

పునరుత్పాదక విద్యుత్ రంగంలో ప్రాజెక్టుల ఏర్పాటుకు సింగిల్ విండో విధానం ద్వారా అనుమతులు మంజూరు చేస్తామని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. ఆర్వెన్సిస్ సీబీజీ ప్లాంట్ ఏర్పాటుతో యువతకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అదే విధంగా ప్లాంట్ ఏర్పాటుకు ముందుకు వచ్చిన ఆర్వెన్సిస్ గ్రూప్ ప్రతినిధులను మంత్రి గొట్టిపాటి అభినందించారు.

## ప్రధాని సభకు పక్కాగా రవాణా ఏర్పాట్లు

- ఆర్టీసీ అధికారుల సమావేశంలో మంత్రి మండిపల్లి
- పాల్గొన్న ఎమ్మెల్సీలు ఆలపాటి, బీటీ నాయుడు



తెనాలి (చైతన్యరథం): రాష్ట్ర రాజధాని అమరావతి పునఃనిర్మాణం కార్యక్రమంలో పాల్గొనేందుకు రాష్ట్ర ప్రజలు ఉత్సాహంగా ముందుకు వస్తున్నారని రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అన్నారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలో అమరావతి పనుల పున:ప్రారంభంలో పాల్గొనేందుకు 175 నియోజకవర్గాల నుంచి అమరావతికి తరలివచ్చేందుకు జనం సిద్ధంగా ఉన్నారన్నారు. ఆర్టీసీ అధికారులు ప్రజా రవాణాకు అవసరమైన మేర పక్కాగా ఏర్పాట్లు చేయాలన్నారు. అమరావతిలో ప్రధాని నరేంద్ర మోదీ సభకు రవాణా ఏర్పాట్లపై ఆర్టీసీ ఉన్నతాధికారులతో మంత్రి మండిపల్లి గురువారం సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీలు ఆలపాటి రాజేంద్రప్రసాద్, బీటీ నాయుడు, ఆర్టీసీ అధికారులు, గుంటూరు ప్రాంతీయ మేనేజర్, డిపో మేనేజర్లు, రవాణా శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి మాట్లాడుతూ రైతుల కలలను సాకారం చేసే సమయం వచ్చిందన్నారు. గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిన రాజధాని కలను ఇప్పుడు మళ్లీ పునరుజ్జీవింప చేస్తున్నాం. రాజధాని పునఃనిర్మాణం ప్రపంచ చరిత్రలో నిలిచే ఘట్టం అవుతుంది. ఇందు కోసం ప్రతీ అధికారి చిత్తశుద్ధితో పనిచేయాలని పిలుపునిచ్చారు.

## ప్రధాని అమరావతి సభకు విస్తృత వైద్య సేవలు

- 30 వైద్య బృందాలు, అంబులెన్సులు, 3 తాత్కాలిక ఆసుపత్రులు
- ఎమర్జెన్సీ స్పందనకు అన్ని ఏర్పాట్లు



అమరావతి (చైతన్యరథం): అమరావతి నిర్మాణ పనుల పున:ప్రారంభోత్సవానికి విచ్చేస్తున్న ప్రధాని మోదీ సభ నిర్వహణను ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాష్ట్ర ప్రభుత్వం ఈ సభకు హాజరయ్యే ప్రముఖులు, అతిథులు, ప్రజానీకం అవసరార్థం వైద్య సేవలందించేందుకు విస్తృత ఏర్పాట్లు చేసింది. ఇందులో భాగంగా సూపర్ స్పెషాలిటీ వైద్యులు, స్పెషాలిటీ వైద్యులతో కూడిన 30 వైద్య బృందాల్ని వివిధ పాయింట్లలో నియమించారు. అడ్వాన్స్‌డ్ లైఫ్ సిస్టమ్స్‌తో కూడిన 6 అంబులెన్సులు, బేసిక్ లైఫ్ సిస్టమ్స్‌తో కూడిన మరో 21 అంబులెన్సులు వివిధ చోట్ల అందుబాటులో ఉంటాయి. అంబులెన్సులతో కూడిన వైద్య బృందాలు విమానాశ్రయం, హెలీప్యాడ్, కాన్వాయ్ మార్గం, గ్యాలరీలు, పార్కింగ్ ప్రాంతాల్లో సేవలందిస్తాయి. వీటితో పాటు సభాస్థలి ప్రాంతంలో ఒక్కోటి 10 పడకలతో కూడిన 3 తాత్కాలిక ఆసుపత్రులను కూడా వైద్య,ఆరోగ్య శాఖ ఏర్పాటు చేసింది. వైద్య సేవల ఏర్పాట్లను రాష్ట్ర వైద్య,ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు, ఇతర ఉన్నతాధికారులతో రెండు సార్లు సమీక్షించారు.

### ఏర్పాట్ల వివరాలు

విమానాశ్రయం, హెలిప్యాడ్‌ల వద్ద అవసరాల మేరకు సేవలందించడం, విఐపి కాన్వాయ్‌లను అనుసరించే అంబులెన్సులతో కూడిన వైద్య బృందాలతో పాటు పార్కింగ్ ప్రాంతాల్లో 11 వైద్య నిపుణుల బృందాలు సేవలందిస్తాయి. ప్రతి పార్కింగ్ ఏరియాకు ఒక బృందాన్ని ఏర్పాటు చేశారు. అదనంగా 20 మెడికల్ క్యాంపులను కూడా అందుబాటులో ఉంచారు. వివిఐపి పార్కింగ్ ప్రాంతంలో ఒకటి, పబ్లిక్ గ్యాలరీస్‌కు సమీపంలో రెండు తాత్కాలిక ఆసుపత్రుల్ని ఏర్పాటు చేస్తున్నారు. 10 పడకలతో కూడిన ఈ ఆసుపత్రులలో కార్డియాక్ డిఫిబ్రిలేటర్, గ్లూకో మీటరు, ఇసిజి మెషీన్, ఆక్సిజన్ సిలిండర్, నెబ్యులైజర్ వంటి 11 పరికరాలతో పాటు మందులు అందుబాటులో ఉంటాయి.

వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని సభకు హాజరయ్యే వారికి మజ్జిగ, ఓఆర్ఎస్ ద్రావకం ప్యాకెట్లను అందించడానికి ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లతో కూడిన 31 బృందాల్ని నియమించారు.

# ఆయనో రాజకీయ రాబందు

- జగన్‌పై మంత్రి సవిత ఫైర్
- సింహాచలం ఘటన బాధాకరం...
- బాధితులకు అండగా నిలిచిన సీఎం చంద్రబాబు
- ప్రమాదంపై విచారణకు ప్రభుత్వం ఆదేశం
- బాధితులకు ఓదార్పు పేరుతో జగన్ శవ రాజకీయాలు
- ఆయన హయాంలో ఎన్ని ఘటనలు జరిగినా స్పందించలేదు



అమరావతి (చైతన్యరథం): జగనో రాజకీయ రాబందు అని, శవ రాజకీయాలతోనే ఆయన రాజకీయ జీవితం సాగుతోందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత , జౌళి శాఖల మంత్రి ఎస్ సవిత తీవ్రంగా విరుచుకుపడ్డారు. ఈ మేరకు గురువారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. సింహాచలం ప్రమాదం చాలా బాధాకరమని, గోడ కూలిన ఘటనలో ఏడుగురు ప్రాణాలు కోల్పోవడంతో గుండె తరుక్కుపోతోందని మంత్రి సవిత ఆవేదన వ్యక్తంచేశారు. పగవారికి కూడా ఈ కష్టం రాకూడదని, బాధిత కుటుంబాలకు అన్ని విధాలా అండగా ఉంటామని వెల్లడించారు. ఇప్పటికే మృతుల కుటుంబాలకు రూ.25 లక్షలు, గాయపడిన వారికి రూ.3 లక్షల చొప్పున సీఎం చంద్రబాబు ఎక్స్ గ్రేషియా ప్రకటించారన్నారు. అలాగే, మృతుల కుటుంబాల్లోని ఒకరికి దేవాదాయ శాఖలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగం కల్పిస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా మరణించిన వారి కుటుంబానికి రూ. 2 లక్షలు, గాయపడిన వారికి రూ. 50 వేలు సాయం ప్రకటించిందన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే తమ మంత్రులు అనిత, డోలా బాల వీరాంజనేయ స్వామి, అనగాని సత్యప్రసాద్, ఆనం రామనారాయణ రెడ్డి, ఎంపీ శ్రీభరత్, దేవస్థానం అనువంశిక ధర్మకర్త అశోక్ గజపతిరాజు ఘటనా స్థలానికి వెళ్లారన్నారు. బాధిత కుటుంబాలకు అండగా నిలిచారని, ఇప్పటికే ముగ్గురు సభ్యుల కమిటీతో విచారణకు సీఎం చంద్రబాబు ఆదేశించారని అన్నారు. నివేదిక రాగానే, బాధ్యులపై చర్యలు తీసుకుంటామని మంత్రి సవిత స్పష్టంచేశారు.

**ఆనాడెందుకు పరామర్శించలేదు..?**

ఆది నుంచి శవ రాజకీయాలు చేయడం జగన్ కు అలవాటైపోయిందని, రాజకీయ రాబందులా మారాడని మంత్రి సవిత మండిపడ్డారు. సింహాచలంలో ప్రమాదం జరిగితే వెంటనే అక్కడ వాలిపోయి, బాధితులను ఓదార్చడం మానేసి, శవ రాజకీయాలకు తెరతీశాడన్నారు. జగన్ అధికారంలో ఉన్నప్పుడు ఆయన సొంత జిల్లాలో అన్నమయ్య డ్యామ్ కొట్టుకుపోయి 40 మందికి మంది జల సమాధయ్యారని, పశువులు కొట్టుకుపోయాయని, వందలాది గ్రామాలు నీట మునిగాయని అన్నారు. ఇంత నష్టం జరిగినా...తీరిగ్గా వారం రోజుల పోయిన తరవాత వచ్చి, అంతా చూసుకుంటానని చెప్పి రూపాయి కూడా ఇవ్వకుండా ముఖం చాటేసిన ప్రబుద్ధుడు జగన్ అని ధ్వజమెత్తారు. తిరుపతి రుయా ఆసుపత్రిలో ఆక్సిజన్ అందక 112 మంది మృతి చెందితే, వారి కుటుంబాలను జగన్ ఎందుకు పరామర్శించలేదని ప్రశ్నించారు. కల్తీ మద్యం ఘటనలో 27 మంది చనిపోయినపుడుగాని, విశాఖపట్నం హిందూస్తాన్ షిప్ యార్డులో క్రేన్ కూలిన ఘటనలో 11 మంది ప్రాణాలు కోల్పోయిన ఘటనలోగాని జగన్ స్పందించలేదన్నారు. విశాఖ ఎల్జీ పాలిమర్స్ గ్యాస్ లీకేజ్ ఘటనలో బాధిత కుటుంబాలకు పైసా కూడా జగన్ ఇవ్వలేదని, కంపెనీ ఇచ్చిన నష్టపరిహారాన్ని తాను ఇచ్చినట్లు గొప్పలు చెప్పుకున్న ప్రబుద్ధుడు జగన్ అని విమర్శించారు. విజయవాడ వరద బాధితులకు రూ.కోటి ఇస్తానని చెప్పి జగన్ ముఖం చాటేయ్యలేదా అని మంత్రి సవిత ప్రశ్నించారు.

**రాజకీయ ఉనికి కోసమే శవ రాజకీయాలు**

తండ్రి శవంతో ఒకసారి, గొడ్డలిపోటుతో బాబాయ్ హత్యకు గురైతే ఆయన శవంతో మరోసారి రాజకీయాలు చేసి ప్రజల సెంటిమెంట్‌తో జగన్ ఆడుకున్నాడని మంత్రి సవిత మండిపడ్డారు. సింహాచలం ఘటనతో మరోసారి శవ రాజకీయాలకు తెరతీశాడన్నారు. దు:ఖంలో ఉన్న బాధితులను ఓదార్చి అండగా ఉంటామని చెప్పకుండా శవ రాజకీయాలు చేయడం సరికాదన్నారు. అధికారంలో ఉన్నన్నాళ్లు జగన్‌కు అహంకారం తలకెక్కి ఏ రోజూ రోడ్డు మీదకు రాలేదన్నారు. పొరపాటున వచ్చినా పరదాలు కప్పుకుని తిరిగాడన్నారు. ఏ ఘటనలోనూ బాధితులను పరామర్శించలేదన్నారు. ఇప్పుడు తన రాజకీయ ఉనికి కోసం శవ రాజకీయాల కోసం రోడ్డెక్కుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. హిందూ సంప్రదాయాలను తూ.చ. తప్పకుండా పాటించే వ్యక్తి సీఎం చంద్రబాబు అని మంత్రి సవిత తెలిపారు. జగన్ అందుకు విరుద్ధంగా వ్యవహరించారన్నారు. తిరుమల బ్రహ్మోత్సవాలకు ఏనాడూ తన సతీమణితో కలిసి పాల్గొనలేదన్నారు. జగన్ హయాంలో హిందూ దేవతల విగ్రహాలను ధ్వంసం చేశారని, అంతర్వేదిలో రథాన్ని దగ్ధం చేసిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. నేడు దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా జగన్ మాట్లాడుతున్నాడని మంత్రి సవిత మండిపడ్డారు.

# అమరావతికి ప్రధాని ఆగమనం..

## రాష్ట్ర పునర్వికాసానికి శంఖారావం

- ఈ జైత్రయాత్రను ఏ శక్తీ అడ్డుకోలేదు
- మంత్రి సత్యకుమార్ ఉద్ఘాటన



అమరావతి (చైతన్యరథం): ప్రధాని నరేంద్ర మోదీ రాక.. రాష్ట్ర పునర్వికాసానికి పూరించనున్న శంఖారావమని వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అభివర్ణించారు. ఈ జైత్రయాత్రను ఈ సారి ఏ శక్తీ అడ్డుకోలేదని ఆయన ఉద్ఘాటించారు. అమరావతి పునర్వికాసానికి సంబంధించి పలు ప్రాజెక్టులకు పునాదిరాయి వేయడానికి ప్రధాని మోదీ శుక్రవారం రాష్ట్ర రాజధానికి వస్తున్నందుకు రాష్ట్ర ప్రజల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయన్నారు. ఆయన పునరాగమనం రాష్ట్ర పునర్వికాసానికి శంఖారావం లాంటిదని ప్రజలు భావిస్తున్నారు. అత్యుత్తమ రాజధానిగా అమరావతి నిర్మాణానికి 2015లో ప్రధాన మంత్రి మోదీ శంకుస్థాపన చేయగా అప్పటి కూటమి ప్రభుత్వం ఎన్నో అవాంతరాల్ని దాటుకుని రాష్ట్ర నవ్య రాజధాని నిర్మాణానికి పలు ప్రాజెక్టుల్ని చేపట్టింది. తద్వారా రాష్ట్ర ప్రజలు కట్టుకున్న ఆశా సౌధాన్ని 2019లో అధికారంలోకొచ్చిన జగన్మోహన్ రెడ్డి కసితో, కక్షతో విధ్వంసం చేసి ప్రజల ఆశయాలకు, ఆకాంక్షలకు తిలోదకాలిచ్చి, వారిని తీవ్ర నిరాశా,నిస్పృహలకు గురి చేశారు. ఐదేళ్ల పాటు నిర్దయగా సాగిన విధ్వంసకాండకు బెంబేలెత్తిన రాష్ట్ర ప్రజలు 2024 ఎన్నికల్లో భారీ స్థాయిలో కూటమికి మద్దతు ఇచ్చి గెలిపించుకున్నారు. రాష్ట్రంలో 2014లో ఏర్పడిన కూటమి ప్రభుత్వం నిర్మించదలచి... జగన్ కారణంగా ఆగిపోయిన రాజధాని పునర్నిర్మాణ విషయం గత ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలిచ్చిన తీర్పులో అంతర్భాగమనేది సుస్పష్టం. ఈ సందేశానికనుగుణంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం అమరావతికి రావటం ద్వారా.. నవ్య రాజధాని పునర్నిర్మాణానికి తాను అండగా ఉంటానంటూ స్పష్టమైన సంకేతాల్ని రాష్ట్ర ప్రజలకిస్తున్నారు. అందుకు ప్రధాని మోదీకి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

పాకిస్తాన్‌తో సరిహద్దు ప్రాంతంలో తీవ్రమైన పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో పలు ఉన్నతస్థాయి సమావేశాలతో తీరికలేకుండా ఉన్నప్పటికీ ప్రధాన మంత్రి మోదీ అమరావతికి రెండో సారి రావడం గమనార్హం. దీంతో రాష్ట్ర ప్రజలపై ఆయనకున్న మక్కువ, అమరావతి పునర్నిర్మాణం పట్ల ఆయన నిబద్ధత స్పష్టమవుతున్నాయి.

రాష్ట్ర రాజధాని నిర్మాణానికి అకుంఠిత దీక్షతో కృషి చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి రాష్ట్ర ప్రజలు ఎంతో రుణపడి ఉంటారు. మే2న రాజధాని నిర్మాణంతో పాటు, రాష్ట్రాభివృద్ధికి సంబంధించిన దాదాపు లక్షకోట్ల రూపాయల పనులకు ప్రధాని నరేంద్ర మోదీ శంకుస్థాపన/ ప్రారంభోత్స వాలు చేయడంతో రాష్ట్ర వికాసంలో ఒక నూతన శకం ప్రారంభం కానున్నదని ప్రగాఢంగా విశ్వసిస్తున్నాను. ఈ జైత్ర యాత్రను మరోసారి అడ్డుకునే శక్తి ఎవరికీ లేదని ప్రగాఢంగా నమ్ముతున్నాను. ఈ శుభ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతున్నానని మంత్రి సత్యకుమార్ పేర్కొన్నారు.

## ప్రధాని పర్యటనకు

# పకడ్బందీ ఏర్పాట్లు

**- సీఎస్ విజయానంద్**



అమరావతి (చైతన్యరథం): ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం అమరావతి రాజధాని పనులు పున:ప్రారంభానికి విచ్చేస్తున్న సందర్భంగా జరుగుతున్న ఏర్పాట్లను గురువారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) కే విజయానంద్ పరిశీలించారు. ప్రధాన సభా వేదిక, పైలాన్, పార్కింగ్ ప్రాంతాల్లో జరుగుతున్న ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని పర్యటనకు సంబంధించి ఎక్కడా ఎలాంటి లోపాలకు తావులేని రీతిలో పెద్దఎత్తున ఏర్పాట్లు చేశామని తెలిపారు. ముఖ్యంగా వేసవిని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమానికి బస్సుల్లో వస్తున్న ప్రజలకు అల్పాహారం, తాగునీరు, మధ్యాహ్న భోజనం, రాత్రి భోజన ఏర్పాట్లు చేశామన్నారు. ఏర్పాట్లపై అధికారులను అడిగి వివరాలు తెల్సుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి ముకేష్ కుమార్ మీనా, ఆర్అండ్‌బీ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే, ప్రధాని పర్యటన ఏర్పాట్లపై రాష్ట్ర నోడల్ అధికారి జి.వీరపాండ్యన్, గుంటూరు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, తదితర అధికారులు పాల్గొన్నారు.

# వస్తున్నాడు నరేంద్రుడు!

- విశ్వయోగి రాకకు ఎదురుచూస్తున్న ఏపీ ఆత్మ!
- అమరావతిలో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన
- స్వాగతం పలకనున్న సీఎం, డిప్యూటీ సీఎం
- 20 అడుగుల ఎత్తయిన 'ఏ' పైలాన్ ఆవిష్కరణ
- రూ.58వేల కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం
- 5 లక్షలమంది ఆహూతులతో బహిరంగ సభ
- 24 గంటలముందే ఎస్పీజీ ఆధీనంలో సభా ప్రాంగణం
- అటు భద్రతా ఏర్పాట్లు.. ఇటు ట్రాఫిక్ మళ్లింపు
- చారిత్రక దినంగా మిగిలిపోనున్న మే 2

అమరావతి (చైతన్య రథం): అమరావతి పనుల పునర్నిర్మాణ ప్రారంభోత్సవ సభకు సర్వం సిద్ధమైంది. ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా శుక్రవారం రాజధాని పనులు ప్రారంభం కానున్నాయి. ఆంధ్రుల కలల రాజధాని అమరావతిలో దాదాపు రూ.58 వేల కోట్లకు పైగా పనులకు ప్రధాని శ్రీకారం చుట్టబోతున్నారు. పునర్నిర్మాణ పనుల ప్రారంభానికి సూచికగా సుమారు 20 అడుగుల ఎత్తైన పైలాను ఆవిష్కరించనున్నారు. ఈ సభకు దాదాపు 5 లక్షల మందికి పైగా ప్రజలు హాజరయ్యే అవకాశం ఉండటంతో అధికారులు.. రవాణా, భోజనం, పార్కింగ్, ట్రాఫిక్‌కు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేశారు.

### ఎస్పీజీ ఆధీనంలోకి సభా ప్రాంగణం

సభ ప్రాంగణాన్ని ఇప్పటికే ప్రధాని భద్రతా ఏర్పాట్లు పర్యవేక్షించే ఎస్పీజీ తన ఆధీనంలోకి తీసుకుంది. ప్రధాని వేదికకు ఇరువైపులా రెండు వేదికలు ఏర్పాటు చేసి ఒకదానిపై మంత్రులు, మరో దానిపై అమరావతికి భూములు ఇచ్చిన రైతులు ఆశీనులయ్యేలా తొలుత ఏర్పాట్లు చేశారు. అయితే భద్రతా కారణాల రీత్యా ఈ రెండు వేదికలనూ తొలగించారు. ప్రధాన వేదికపై కేవలం 14 మందిని మాత్రమే అనుమతించారు. ప్రధాని మోదీతోపాటు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్‌తోపాటు కేంద్రమంత్రులను మాత్రమే ప్రధాన వేదికపైకి అనుమతించనున్నారు.

### మోదీ షెడ్యూల్ ఇదే..

మోదీ శుక్రవారం మధ్యాహ్నం 2.55 గంటలకు గన్నవరం విమానాశ్రయానికి చేరుకోనున్నారు. మంత్రులతో పాటు కూటమి నేతలు ఆయనకు స్వాగతం పలకనున్నారు. అక్కడినుంచి హెలికాప్టర్లో సభాప్రాంగణానికి ప్రధాని చేరుకుంటారు. అక్కడ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆయనను సాదరంగా ఆహ్వానిస్తారు. అక్కడినుంచి కారులో సభావేదిక వద్దకు ప్రధాని చేరుకొని అమరావతి పునర్నిర్మాణానికి సూచికగా పైలాన్ ఆవిష్కరిస్తారు. అనంతరం బహిరంగ సభలో పాల్గొని ప్రసంగించనున్నారు. తిరిగి సాయంత్రం 4.55 గంటలకు మోదీ ఢిల్లీకి బయల్దేరి వెళ్లనున్నారు.

### 'ఏ' ఫర్...

అమరావతి పునర్నిర్మాణ పనుల్ని ప్రతిబింబించేలా ప్రభుత్వం ప్రత్యేకంగా పైలాన్ ఏర్పాటు చేస్తోంది. మే 2న అమరావతికి రానున్న ప్రధాని మోదీ ఈ పైలాన్‌ను ఆవిష్కరించనున్నారు. అమరావతిని సూచించేలా ఆంగ్ల అక్షరం 'ఏ' ఆకృతిలో పైలాన్‌ను రూపొందించడం విశేషం. అలాగే ఆంధ్రప్రదేశ్, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌ను రిప్రజెంట్ చేసేలా ఈ పైలాన్‌ను తీర్చిదిద్దడం విశేషం. రాష్ట్రానికి గుండెలాంటి రాజధానికి ప్రత్యేక గౌరవం కల్పిస్తూ.. 'ముకుళిత హస్తాలు' సింబల్ స్ఫురించేలా కూడా 'ఏ' పైలాన్‌ను తీర్చిదిద్దుతున్నారు. బహిరంగ సభ వెనక వైపున ఈ పైలాన్‌ను ఏర్పాటు చేశారు. పైలాన్ మధ్యలో ప్రధాని మోదీ సహా ముఖ్యమంత్రి చంద్రబాబు తదితరుల పేర్లను గ్రానైట్ రాళ్లపై చెక్కారు. దాదాపు 20 అడుగుల పొడవున్న ఈ పైలాన్ విశేషంగా ఆకట్టుకుంటోంది.

### కట్టుదిట్టమైన భద్రత

ప్రధాని పర్యటన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసింది. భద్రత, రవాణా, పార్కింగ్ ఏర్పాట్లను మంత్రుల కమిటీ ప్రత్యక్షంగా పరిశీలించి అధికారులకు సూచనలు చేసింది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలనుంచి సుమారు 8వేల బస్సులు, 5వేలకు పైగా కార్లలో దాదాపు 5 లక్షల మందికిపైగా ప్రజలు బహిరంగ సభకు తరలిరానున్నట్లు మంత్రి నారాయణ తెలిపారు. ప్రత్యేక వైద్య బృందాలను సైతం అందుబాటులో ఉంచారు. తాడికొండ నుంచి వెలగపూడి వరకు రాజధాని రైతులు ర్యాలీ చేపట్టనున్నారు. రైతుల కోసం ప్రత్యేకంగా ఐదు గ్యాలరీలను ఏర్పాటు చేశారు.

### అందరికీ ఆహ్వానం

అలాగే, అమరావతి బహిరంగ సభకు రావాలంటూ ప్రత్యేకంగా 5వేల మంది పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వం ఆహ్వానాలు పంపింది. రాజధాని ప్రాంతవాసులకు ఇంటింటికీ వెళ్లి కుటుంబ సమేతంగా తరలిరావాలని అధికారులు కోరారు. వైకాపా అధినేత జగన్‌ను సైతం ప్రభుత్వం ఆహ్వానించింది. ఈ మేరకు జగన్ పీఏకు అధికారులు ఆహ్వానపత్రికను అందజేశారు. రాష్ట్ర ప్రజలందరినీ పేరుపేరున సీఎం ఆహ్వానించినట్లు అధికారులు తెలిపారు. ప్రధాని సభకు అందరూ హాజరు కావాల్సిందిగా సచివాలయ ఉద్యోగులకు సాధారణ పరిపాలన శాఖ ఆదేశాలు జారీ చేసింది.

### ట్రాఫిక్ మళ్లింపు

ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన నేపథ్యంలో విజయవాడ పరిధిలో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. భారీ వాహనాలు నగరంలోకి రాకుండా మళ్లింపు చేపట్టారు. ముఖ్యమైన నేతలు సభాప్రాంగణానికి చేరుకొనేలా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా డ్రోన్లు, అస్త్రం యాప్ పోలీస్ శాఖ పర్యవేక్షిస్తోంది.

### 50 వైద్య బృందాలు, అడ్వాన్స్ అంబులెన్సులు

అమరావతి సభకు వైద్య ఆరోగ్యశాఖ వైద్య సేవలు ఏర్పాటు చేసింది. 50 వైద్య బృందాలు, అత్యాధునిక అంబులెన్సులు, మూడు తాత్కాలిక ఆస్పత్రులు ఏర్పాటు చేశారు. అలాగే, సభప్రాంగణంలో ఎమర్జెన్సీ స్పందనకు పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేశారు. సూపర్ స్పెషాలిటీ, స్పెషాలిటీ వైద్యులతో 50 వైద్య బృందాలను ఏర్పాటు చేశారు. అడ్వాన్స్ లైఫ్ సిస్టమ్స్ ఆరు, బేసిక్ లైఫ్ సిస్టమ్స్ 21 అంబులెన్సులు సిద్ధంగా ఉంచారు. విమానాశ్రయం, హెలిప్యాడ్ వద్ద అంబులెన్సులతో కూడిన వైద్య బృందాలను ఏర్పాటు చేశారు. కాన్వాయ్ మార్గం, గ్యాలరీలు, పార్కింగ్ ప్రాంతాల్లో ఈ వైద్య బృందాలను అందుబాటులో ఉంచారు. అలాగే, సభాస్థలి వద్ద ఒక్కోటి 10 పడకలతో మూడు తాత్కాలిక ఆస్పత్రులు ఏర్పాటు చేశారు.

---

## ప్రజా రాజధాని..

# ప్రజల సమక్షంలో...

- ప్రధానమంత్రి అమరావతి పర్యటనకు సర్వం సిద్ధం
- చివరిగా సమీక్షించి సంతృప్తి వ్యక్తంచేసిన మంత్రుల బృందం
- సీఎం ఆదేశాల మేరకు సౌకర్యాలతో కూడిన ఏర్పాట్లు
- రాష్ట్రం నలుమూలల నుంచీ ప్రజలు వస్తున్నారు: పయ్యావుల
- ప్రజల ఆర్థిక ఉన్నతికి ఇది తొలి మెట్టు: నారాయణ
- రాజధాని మనది అన్న భావనను కల్పించాం: మనోహర్
- విధ్వంసం నుంచి వికాశంవైపు వెళ్తున్నాం: కొల్లు



అమరావతి (చైతన్య రథం): అమరావతి రాజధాని పనులు పునఃప్రారంభానికి విచ్చేస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయని మంత్రుల బృందం వెల్లడించింది. ప్రధాని పర్యటన ఏర్పాట్ల పర్యవేక్షణకు నియమించబడిన పయ్యావుల కేశవ్, పి నారాయణ, కొల్లు రవీంద్ర, నాదెండ్ల మనోహర్‌లతో కూడిన మంత్రుల బృందం గురువారం సభా వేదిక ప్రాంగణంలో సంబంధిత అధికారులతో ఏర్పాట్లను సమీక్షించింది. అనంతరం ప్రధాన సభా వేదికను పరిశీలించి తుది దశకు చేరుకున్న ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈసందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మీడియాతో మాట్లాడుతూ ప్రధాని పర్యటనకు సంబంధించి ఇప్పటికే ఏర్పాట్లన్నీ పూర్తయ్యాని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల నుండి ప్రజలు తరలి రానున్నారని, వేసవి దృష్ట్యా సభకు వచ్చేవారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారన్నారు. ఆ ప్రకారం విస్తృతమైన ఏర్పాట్లు చేశామన్నారు. ప్రతి బస్సుకు ఒక ప్రభుత్వ అధికారిని ఇన్‌ఛార్జిగా పెట్టడంతోపాటు 25 బస్సులకు ఒక ప్రత్యేక ఇన్చార్జి అధికారిని నియమించి ఎక్కడా ఎటువంటి ఆటంకం కలగకుండా సభాస్థలికి చేర్చేలా తగిన ఏర్పాట్లు చేశామన్నారు. బస్సులు బయలుదేరే సమయంలోనే అల్పాహారం, తాగునీరు, దారిమధ్యలో మధ్యాహ్న భోజనం కల్పించడంతోపాటు సభా ప్రాగంణంలో ఏర్పాటు చేసిన వివిధ పార్కింగ్ ప్రాంతాల్లోనూ భోజన వసతి కల్పించడమేగాక సభానంతరం తిరిగి వారి గమ్యస్థానాలకు బయలుదేరే ముందు రాత్రి భోజనం కూడా అందించడం జరుగుతుందన్నారు. పార్కింగ్ ప్రాంతాల్లో ప్రత్యేక వైద్య బృందాలను కూడా అందుబాటులో ఉంచామని చెప్పారు. రాజధాని కార్యక్రమం మనది అనే భావన అందరిలో కలిగేలా తగిన ఏర్పాట్లు చేయడం జరిగిందని మంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడించారు.

రాష్ట్ర మున్సిపల్ మంత్రి పి.నారాయణ మాట్లాడుతూ అమరావతి రాజధాని నిర్మాణానికి 29 గ్రామాల ప్రజలు సుమారు 34వేల ఎకరాలను ఇచ్చారని, వారందరినీ కార్యక్రమంలో పెద్దఎత్తున భాగస్వాములను చేస్తున్నామన్నారు. అమరావతి రాజధాని నిర్మాణంతో ప్రజల ఆర్థికస్థితి మెరుగుపడుతుందని ఆ దిశగా పెద్దఎత్తున అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు. ఇప్పటికే సభా ప్రాంగణంలో ఏర్పాట్లన్నీ పూర్తికావడం జరిగిందని మంత్రి నారాయణ చెప్పారు. రాష్ట్ర పౌర సరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ అమరావతి రాజధాని పనులు పునఃప్రారంభానికి విచ్చేస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కార్యక్రమానికి సంబంధించి గతంలో ఎన్నడూ లేని రీతిలో అద్భుతమైన ఏర్పాట్లు చేయడం జరిగిందని చెప్పారు. అమరావతి రాజధాని మనది అనే భావన అందరిలో కలిగి.. అన్ని నియోజకవర్గాల నుండి ప్రజలు ఈ కార్యక్రమంలో భాగస్వాములు కానున్నారని మనోహర్ అన్నారు. రాష్ట్ర ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ అమరావతి రాజధాని నిర్మాణానికి 29 గ్రామాలకు చెందిన రైతులు 34వేల ఎకరాలను స్వచ్ఛందంగా ముందుకొచ్చి ఇస్తే.. గత జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం మూడు రాజధానుల పేరిట మూడు ముక్కలాటఆడి అమరావతి రాజధానిని సర్వనాశనం చేశారన్నారు. మరలా అమరావతి రాజధాని పనులను తిరిగి ప్రారంభించుకుంటున్నామని తెలిపారు. అనంతరం ప్రధాని సభ ప్రధాన వేదిక, అమరావతి రాజధాని పైలాన్ తదితర ఏర్పాట్లను మంత్రుల బృందం పరిశీలించింది. ఈ కార్యక్రమంలో ప్రధాని పర్యటన ఏర్పాట్ల రాష్ట్ర నోడల్ అధికారి జి వీరపాండ్యన్, సీఎం కార్యదర్శి ప్రద్యుమ్న, గుంటూరు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి తదితర అధికారులు పాల్గొన్నారు.

# అమరావతి నిర్మాణం జగన్‌రెడ్డికి చెంపపెట్టు

- చరిత్రలో సువర్ణాక్షరాలతో నిలిచే రోజు వచ్చేసింది
- ధైర్యముంటే ప్రధాని సభకు వచ్చి తప్పు దిద్దుకోవాలి
- ఆ పార్టీ విషప్రచారాలు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు
- అమరావతిపై విషం..మూడు రాజధానులంటూ మోసం
- మాజీ ఎమ్మెల్సీ పరుచూరి అశోక్‌బాబు



మంగళగిరి (చైతన్యరథం): ఏపీ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించే రోజు అమరావ తి నిర్మాణం వైసీపీకి చెంపపెట్టు..జగన్‌రెడ్డికి ధైర్యం ఉంటే ప్రధాని మోదీ సభకు వచ్చి తాను చేసిన తప్పును సరిదిద్దుకోవాలని మాజీ ఎమ్మెల్సీ పరుచూరి అశోక్‌బాబు హితవు పలికారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నాడు రెక్కలు తెగిన పక్షిలా అమరావతిని ముక్కలు చేసి మూడు రాజధాను ల పేరుతో జగన్‌రెడ్డి మోసం చేశాడు. రాజధానిని పూర్తిగా విధ్వంసం చేసి శ్మశానం అం టూ కారుకూతలు కూశారు. అయినా రాజధాని రైతుల పోరాటం, టీడీపీ, బీజేపీ, జనసే న నేతల పోరాటం ఫలించి నేడు అమరావతిని పునర్నిర్మించుకుంటున్నాం. దీనికి ప్రధాని రావడం ఎంతో ఆనందదాయకమన్నారు. అమరావతి నిర్మాణానికి కేంద్రం కూడా సాయం చేస్తుంది. కావాల్సిన రుణ సదుపాయం అందించడం సంతోషించాల్సిన విష యం. అమరావతి పునర్నిర్మాణంతో పాటు మరికొన్ని అభివృద్ధి కార్యక్రమాలను మోదీ ప్రారంభించనున్నారు. వైసీపీ చేసిన దుష్ప్రచారం ప్రజలు గుర్తుంచుకోవాలి. రాజధానిని ఒక కులానికి చెందిందని, ఒక ప్రాంతానికి చెందిందని, మునిగిపోయేదని, కట్టడాలకు పనికి రాని నేల అని.. శ్మశానం అని అంతా గ్రాఫిక్ నిర్మాణాలని.. టెంపరరీ క్యాపిటల్ కట్టి డబ్బులను నష్టపరిచారని ఎన్నో ఆరోపణలు చేశారు.. కౌన్సిల్‌లో మూడు రాజధా నులను చట్టబద్ధం చేయాలని చూస్తే బిల్లును అడ్డుకున్నాం. ప్రజల సంకల్ప బలంతో నేడు అమరావతి నిలబడింది. రాజధాని అంటే అవకాశాలకు అడ్రస్.. నేడు హైదరా బాద్, బాంబే, చెన్నై, ఢిల్లీ వంటి నగరాలే దీనికి ఉదాహరణ. నాడు 1931లో ఢిల్లీని కట్టినప్పుడు అక్కడ ఏమీ లేదు. ఢిల్లీ అంటే పార్లమెంట్, రాష్ట్రపతి భవన్, ఎంపీ క్వార్టర్స్ మాత్రమే కాదు..నేడు ఢిల్లీ ఎన్నో అవకాశాలు నిలయంగా మారింది. పరిపాలనా సౌలభ్యం కోసం ఒక రాజధానిని ఏర్పరుచుకోవడం సహజం. కానీ ఆ రాజధాని రాష్ట్రాని కి మార్గదర్శకంగా ఉంటుంది. రాష్ట్రం ప్రజలకు అవకాశం కల్పించే ప్రాంతంగా ఉంటుం ది. రాష్ట్ర అభివృద్ధికి ట్రెండ్ సెట్‌లా ఉండే రాజధాని అమరావతిలో నేడు రూ.60 వేల కోట్ల నుంచి రూ.70 వేల కోట్ల పనులు జరుగుతున్నాయి. కనీసం అందులో రూ.30 వేల కోట్లు లేబర్ వర్క్స్ ఉంటాయి. అక్కడ 20 వేల మంది కార్మికులు పనిచేస్తున్నారు. 2024 - 2029లో అమరావతిని పూర్తి చేసి ప్లాట్స్‌ను రైతులకు ఇవ్వడంతో పాటు.. రోడ్ల ను పూర్తి చేసి కేంద్ర కార్యాలయాలు నిర్మించుకునేలా చేయడం. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అం తా పూర్తి చేసి ల్యాండ్ తీసుకున్న సంస్థలు కార్యాలయాలు నిర్మించుకునేలా ప్రభుత్వం కృషి చేస్తుంది. ప్రజల రాజధాని హైటెక్ రాజధానిగా ఉండేలా కృషి చేస్తుంది.

### వైసీపీ పాలనలో ప్రాజెక్టులను భ్రష్టు పట్టించారు

ఐదేళ్లలో శ్రీశైలం ప్లంజ్ పూల్‌కు జగన్‌రెడ్డి ఐదు రూపాయలు కూడా కేటాయించ లేదు. నేడు శ్రీశైలం ప్రాజెక్ట్ ప్రమాదంలో ఉందని జాతీయ డ్యామ్ భద్రతా అథారిటీ నివే దించింది. గత పాలనలో డ్యామ్‌లు కొట్టుకుపోయినా.. గేట్లు కొట్టుకుపోయినా కనీసం పట్టించుకున్న పాపాన పోలేదు. మళ్లీ నేడు సిగ్గులేకుండా అమరావతి నిర్మాణంపై విషం చిమ్ముతున్నారు. అమరావతి నిర్మాణానికి పెట్టే ఖర్చు ఏదీ కూడా ప్రభుత్వం ఖజానా నుంచి పెట్టడం లేదు. రైతులు ఇచ్చిన భూములను తనఖా పెట్టి అమరావతి డెవలప్ మెంట్ కార్పొరేషన్ డబ్బులు తీసుకువచ్చి రాజధాని నిర్మాణం చేపడుతుంది. 2029కి రాజధానిని చూడలేక జగన్‌రెడ్డి కళ్లు మూసుకుని చీకటి గదిలో గడపాల్సిన పరిస్థితి వస్తుంది. అభివృద్ధి జరుగుతుంటే చూడలేని తత్వం. ఎవరైనా బాగుంటే తట్టుకోలేని మనస్తత్వం. 35 వేల ఎకరాలు ఇచ్చి రాజధాని కోసం పోరాటం చేస్తున్న రైతులను జగ న్‌రెడ్డి కొట్టించాడు. రైతులు 1630 రోజుల పాటు పోరాటం చేసినా పట్టించుకోలేదు. డ్రోన్‌లతో మహిళల వీడియోలు తీయించాడు. ఎస్సీలపైనే ఎస్సీ, ఎస్టీ కేసులు పెట్టించా డు. రైతుల యాత్రను అడ్డుకున్నాడు. ఇన్ని రకాలుగా ఇబ్బంది పెట్టినా రాజధాని కోసం వారు పోరాటం ఆపలేదు. వారి పోరాట ఫలితం, కేంద్ర మద్దతుతో నేడు అమరావతి కలల నిర్మాణం సాధ్యమైంది. దేశంలో అన్ని రాజధానులకంటే తలమానికంగా మన రాజధాని నిర్మాణం జరుగుతుంది. హైదరాబాద్ ఎలా ఉద్యోగాలకు ఆవాసమైందో అమ రావతి కూడా ఉద్యోగాలు కల్పించే కల్ప వృక్షంగా మారుతుంది. మన పిల్లలకు ఇక్కడే ఉద్యోగాలు వస్తాయి. ప్రధాని మోదీ సభను అందరూ దిగ్విజయం చేయాలి. సభకు వచ్చే వారికి ఎటువంటి ఇబ్బంది లేకుండా అధికారులు చూడాలి. ప్రజా రాజధానికి అందరి మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

# చంద్రన్న పాలనలో కార్మికులకు మంచిరోజులు

- కార్మిక దినోత్సవం జరుపుకోవడం సంతోషంగా ఉంది
- తెలుగుదేశం జెండాలో కార్మిక చిహ్నం ప్రతిబింబిస్తోంది
- జగన్‌రెడ్డి హయాంలో సంక్షేమ నిధిని దారిమళ్లించారు
- వారిని మోసగించి దోపిడీ చేసిన చరిత్ర వైసీపీ పార్టీదే
- మండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ, వక్తలు
- టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా మేడే వేడుకలు



మంగళగిరి (చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం మే డే వేడుక లు ఘనంగా జరిగాయి. మండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ, నాయకులు పాల్గొన్నా రు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్మికుల చిహ్నం తెలుగుదేశం పార్టీ జెండాలో ఉండడం పార్టీకి కార్మికులపై ఉన్న నిబద్ధతను తెలియజేస్తుందన్నారు. కార్మికుల బాగోగు లు చూసేది టీడీపీ ప్రభుత్వం మాత్రమేనని స్పష్టం చేశారు. చంద్రబాబు ఆధ్వర్యంలో కార్మిక వ్యవస్థ నానాటికీ పుంజుకుంటోంది. 2017లో కోటి మంది కార్మికులకు బీమా ఇప్పించిన ఘనత ఆయనకే దక్కింది. 2014-19 వరకు మళ్లీ ఇప్పుడు ఉచిత ఇసుక విధానం ద్వారా భవన నిర్మాణ కార్మికులకు 40 లక్షల మందికి ఊతమిచ్చే విధంగా పనిచేశారు. ఆశా వర్కర్లకు రూ.6 వేల నుంచి 10 వేలు చేశారు. అన్న క్యాంటీన్లు స్థాపిం చి కార్మికులకు ఉపాధి కల్పించారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను సమీక్షించి అందులో పనిచేసే కార్మికుల బాగోగులు చూశారు. ఆర్టీసీ కార్మికులను ఉద్ధరించారని గుర్తుచేశారు.

### జగన్‌రెడ్డి హయాంలో కార్మికుల ఆత్మహత్యలు

జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కార్మిక రంగాన్ని నిర్వీర్యం చేశారు. కార్మికులు ఆత్మహత్యలు చేసుకునే స్థాయికి తెచ్చారని మండిపడ్డారు. రూ.1800 కోట్ల కార్మికుల సంక్షేమ నిధిని దారి మళ్లించి ఎక్కడ వాడారో తెలియని పరిస్థితి. 30 లక్షల కార్మికులను రోడ్డున పడేశాడు. నాడు జగన్ అమరావతి, పోలవరాన్ని నిర్వీర్యం చేసి కార్మిక వ్యవస్థ నడ్డి విరిచారు. చంద్రబాబు అమరావతి, పోలవరం పనులు ప్రారంభించారు. దాదాపు 10 లక్షల మందికి పని దొరుకుతోంది. నాడు జగన్ తెలంగాణ కన్నా ఆశా వర్కర్లకు వెయ్యి రూపాయలు అధికంగా ఇస్తానని మాట ఇచ్చి ఇవ్వలేదు. స్టీల్ ప్లాంట్‌ను ఆదుకోలే దు. ప్రైవేటీకరణ చేయడానికి సంసిద్ధులయ్యారు. అన్న క్యాంటీన్లు తీసేశారు. కార్మికులం టే ఎవరో కూడా జగన్‌కు తెలియదు. ఎంతసేపు ప్యాలెస్‌ల చుట్టూ తిరగడమే తప్ప కార్మికుల గురించి పట్టించుకున్న పాపాన పోలేదు. నేడు మళ్లీ కార్మిక వ్యవస్థ ఊపిరి పోసుకుంది. అందరి ఆశీర్వాదాలతో కూటమి ప్రభుత్వంతో కార్మిక దినోత్సవాన్ని జరుపు కోవడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు.

### కార్మిక సెస్ వసూలు చేసి జగన్‌రెడ్డి మోసం

ప్రభుత్వ సలహాదారులు ఎన్.ఎం.డి.షరీఫ్ మాట్లాడుతూ ఎన్టీఆర్ దూరదృష్టితో కార్మికుల చిహ్నమైన చక్రాన్ని, రైతు చిహ్నం నాగలిని, పేదవాడి గుడిసెను తెలుగుదేశం జెండాలో ఇనుమడింపజేశారు. ఆనాటి నుంచి నేటి వరకు వారి అభివృద్ధినే కాంక్షిస్తూ వస్తున్నాం. సాధారణ ఎన్నికల్లో టీడీపీనే కార్మికులు బలపరుస్తున్నారు. కార్మికులు టీడీపీ ఎప్పటికీ అధికా రంలోకి రావాలని, ఉండాలని కోరుకుంటున్నా రు. సంఘటితన కార్మికు ల్లో పట్టు సాధించాలి. వారికి సంక్షేమ కార్యక్రమాలను అందించాలి. కార్మికులు పార్టీకి పట్టుకొమ్మలు. పేద, బడుగు, బలహీన వర్గాల పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుం టోంది. వారి అభివృద్ధికి కావలసిన పథకాలపై ప్రభుత్వం ఫోకస్ పెడుతుంది. కార్మికు లకు చెందాల్సిన అనేక వేల కోట్ల నిధులు వైసీపీ హయాంలో దారి మళ్లించారు. ఈ విషయం చాలామందికి తెలియదు. కార్మికులకు వివరించి చెప్పాలి. ఏ ప్రభుత్వం అయి నా కార్మిక సెస్ వసూలు చేస్తుంది. ఆ సెస్ కార్మికుల అవసరాలకు, అభివృద్ధికి చెందాలి. ఆ డబ్బులు కార్మికులకు విద్య, వైద్య సదుపాయాలకు ఖర్చు పెట్టాలి. గత ప్రభుత్వం అలా చేయకుండా కార్మికులను మోసం చేసింది. ఈ మోసాన్ని ఎండగట్టాలి. కార్మికు నిధి నుంచి ఈఎస్ఐ ఆసుపత్రులు నిర్మించాలి. ఏ కష్టం వచ్చినా ఈ ప్రభుత్వం ఉందనే భరోసాని కార్మికుల్లో కలిగించాలి. టీడీపీ అనుబంధ సంస్థలో కార్మికులను చేర్పించుకుని వారి ద్వారా పార్టీని ఇంకా బలోపేతం చేసుకోవాలని కోరారు. 139వ కార్మిక దినోత్సవం సందర్భంగా కార్మికులకు అభినందనలు తెలిపారు.

### కార్మికులకు మంచిచేసేది టీడీపీ ప్రభుత్వమే

మాజీ ఎమ్మెల్సీ అశోక్‌బాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం కార్మికులకు మంచి చేయాలనే ఉద్దేశంతో ముందుకు వెళుతుంది. 2019-24 మధ్యకాలంలో వైసీపీ ప్రభు త్వం కార్మిక రంగాన్ని కుదేలు చేసింది. కూటమి ప్రభుత్వం కార్మికుల సంక్షేమమే పరమా వధిగా భావిస్తూ ముందుకు సాగుతోంది. కార్మికుల కోసం అనేక నిధులు కేంద్ర ప్రభు త్వం నుంచి తీసుకురావడం జరుగుతోంది. వారికి ఏది చేస్తే మంచి జరుగుతుందో దాన్ని టార్గెట్‌గా పెట్టుకోవాలి. టీఎన్‌ఎస్‌ఎఫ్‌ను అన్ని జిల్లాల్లో బలోపేతం చేయాలి. ఈ పనిని స్థానిక ఎమ్మెల్యేలు వారి భుజాన వేసుకోవాలి. కార్మికుల విషయంలో టీడీపీ తరపు న కేంద్రంలో పోరాడుతుంది. కార్మికులకు కూటమి విభాగాలు కూడా అండగా ఉన్నాయి.కార్మికుల కోసం అధిక సంఖ్యలో ఈఎస్ఐ ఆసుపత్రులు పెట్టాల్సిన అవసరం ఉంది. వీటిని ఎంపీలతో మాట్లాడి సాధించుకోవాలి. కేంద్రం నుంచి లభించే అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి. కార్మికుల బాధలు వినాలి. పీ4 పథకంలో కార్మికులకు ప్రాధాన్యత కల్పించాలని కోరారు.

మాజీ ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు మాట్లాడుతూ వైసీపీ హయాంలో కార్మికులు నిర్మాణ రంగం కుదేలైంది. భవన నిర్మాణ కార్మికులు పనులు లేక ఒరిస్సా, హైదరా బాద్‌కు వలస వెళ్లాల్సిన పరిస్థితులతో ఈ ఐదేళ్లు అల్లాడిపోయారు. వారి సంక్షేమ నిధిని కూడా ఇతర వాటికి మళ్లించారు. ఇతర వాటికి మళ్లించి వారి పొట్టకొట్టారు. చంద్రబా బు ఎన్టీఆర్ అడుగుజాడల్లో నడుచుకుంటూ కార్మిక రంఘాన్ని బలోపేతం చేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్ నిలబెట్టుకున్నాం. కూటమి ప్రభుత్వం కార్మికుల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. భవన నిర్మాణ కార్మిక సంక్షేమ సంఘం చైర్మన్ గొట్టిముక్కల రఘురామరాజు మాట్లాడుతూ కార్మికులు, కర్షకులు, శ్రామికుల కోసం కష్టపడే పార్టీ టీడీపీ. ఎన్టీఆర్ అడుగుజాడల్లో చంద్రబాబు కార్మికుల సంక్షేమం కోసం అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. 2014-19 మధ్యకాలంలో మధ్య కార్మికులకు స్వర్ణయుగమని చెప్పుకోవచ్చు. ఆ తరువాత ఐదేళ్ల పాటు జగన్‌రెడ్డి పాలనలో కార్మికులు నరకయాతన అనుభవించారు. రాష్ట్రంలోని కార్మికులందరూ కదంతొక్కి 2024 ఎన్నికల్లో ఎన్డీయే కూటమిని అధికారంలోకి తీసుకురావడానికి కీలక భాగస్వామ్యం వహించారని పేర్కొన్నారు. బయో డైవర్సిటీ బోర్డు ఛైర్మన్ నీలాయపాలెం విజయకుమార్ మాట్లాడుతూ కార్మికులకు కూటమి ప్రభుత్వ పాలనలో పెద్ద స్థాయిలో మంచి జరుగనుంది. ఈ విశ్వా సాన్ని ప్రజల్లో కలిగించాలి. వైసీపీ పాలనలో ఇసుక లభించక భవన నిర్మాణ కార్మికులు ఇబ్బందులు పడ్డారు. చేయడానికి ఏ పనులు లేక చాలా కష్టాలు పడ్డారు. వలస పోయే స్టేజికి కార్మికులు వచ్చారు. కోట్లాది నిధులతో రాజధాని పనులు జరుగుతాయి. అందరికీ పనులుంటాయి. ఎవరూ నిరాశ చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.

చైతన్యరథం

# గ్రామీణ రోడ్ల అభివృద్ధికి రూ.400 కోట్లు

- అన్ని నియోజకవర్గాల్లో మెరుగైన రహదారులే లక్ష్యం
- ఆర్ఐడీఎఫ్ ద్వారా 192 పనులు చేపట్టనున్నాం
- ఇప్పటికే రూ.861 కోట్లతో గుంతల రహితంగా తీర్చిదిద్దాం
- సీ కేటగిరీ కింద రూ.600 కోట్లతో రోడ్లను అభివృద్ధి చేస్తున్నాం
- పాత్ పనులకు రూ.100 కోట్ల విడుదలకు సీఎం ఆదేశం
- బిల్లులు సీనియార్టీ ప్రాతిపదికన అందజేయాలని నిర్ణయం
- రోడ్లు భవనాలు, పెట్టుబడుల మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో రహదారులకు తిరిగి పూర్వవైభవం తీసుకొస్తామని రోడ్లు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు సూచనల మేరకు రూ.400 కోట్లతో రాష్ట్రంలోని రోడ్లను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. నాబార్డు పథకంలో భాగంగా గ్రామీణ రహదారుల అభివృద్ధి నిధి (ఆర్ఐడీఎఫ్) ద్వారా రూ.400 కోట్లతో 192 పనులను చేపట్టి 1246 కి.మీ జిల్లా ప్రధాన రహదారుల అభివృద్ధికి నిధులు మంజూరు చేసినట్లు మంత్రి వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా గత వైసీపీ ప్రభుత్వంలో పూర్తిగా ధ్వంసమైన రహదారులు ఇంకా మర మ్మతులు చేయాల్సి ఉన్న రోడ్లను ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి చేసేందుకు నిర్దిష్టమైన ప్రణాళికలతో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజలకు మెరుగైన రహదారులను అందించాలనే ఆలోచనతో తమ ప్రభుత్వం శక్తివంచన లేకుండా పనిచేస్తుందన్నారు. రాష్ట్రాన్ని ఆర్థిక ఇబ్బందులు వెంటాడుతున్నా, ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.861 కోట్లతో దాదాపు 20 వేల కి.మీ రోడ్లను గుంతల రహితంగా నిర్ణీత కాల వ్యవధిలో తీర్చి దిద్దడం జరిగిందన్నారు. అలాగే గుంతలు పూడ్చడానికి వీలులేని విధంగా పూర్తిగా ధ్వంసమైన రాష్ట్ర హైవేలు, జిల్లా ప్రధాన రహదారులను సీ కేటగిరీ కింద రూ.600 కోట్లతో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు.. రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాల్లో రహదారులను గత ప్రభుత్వం సకాలంలో మరమ్మతులు పూర్తి చేయడంలో విఫలమైం దన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజల కష్టాలను దృష్టిలో పెట్టుకుని ఆయా ప్రాంతాల్లో మెరుగైన రహదారుల కల్పనే లక్ష్యంగా నాబార్డు నిధుల కింద రాష్ట్రవ్యాప్తంగా 1246 కి.మీ రహదారుల అభివృద్ధికి నిధులు కేటాయించినట్లు మంత్రి తెలిపారు..

### పాత్ బిల్లులు సీనియార్టీ ప్రాతిపదికన అందజేయాలని నిర్ణయం

రాష్ట్రంలో గతంలో గుంతల రహిత రహదారులే లక్ష్యంగా ఆయా పనులకు విజయవంతంగా పూర్తి చేసిన కాంట్రాక్టర్లకు బిల్లుల త్వరితగతిన ఇవ్వాలని తాజాగా ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయం తీసుకుని రూ.100 కోట్లు విడుదల చేశారు. పాత్ హెూల్ ఫ్రీ పనులకు సంబంధించి ఆయా బిల్లులు అప్‌లోడ్ చేసిన వారికి సీని యార్టీ ప్రాతిపదికగా తీసుకుని త్వరితగతిన బిల్లులు అందజేయనున్నట్లు తెలిపారు. గత ఐదేళ్ల పాటు గుంతలు–గోతుల రోడ్లతో ఇబ్బందులు పడ్డ రాష్ట్ర ప్రజలకు మెరుగైన రోడ్లను కల్పించాలనే గొప్ప సంకల్పంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. వచ్చే ఐదేళ్ల కాలంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని రోడ్లను మరింత మెరుగ్గా అభివృద్ధి చేయడంతో పాటు రాష్ట్ర రహదారులకు తిరిగి పూర్వవైభవం తీసుకొస్తామని మంత్రి వెల్లడించారు.

## సింహాచలం ఘటనపై రాజకీయాలు సిగ్గుచేటు

- ప్రమాదంపై సీఎం తక్షణమే చర్యలకు ఆదేశించారు
- ప్రకృతి వైపరీత్యాలకు ప్రభుత్వంపై దుష్ప్రచారమా
- మృతుల కుటుంబాలకు అండగా ప్రభుత్వం
- గనులు, ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర



మచిలీపట్నం (చైతన్యరథం): సింహాచలం దేవస్థానం వద్ద చందనోత్సవం సందర్భం గా జరిగిన ప్రమాదాన్ని రాజకీయం చేయడం దుర్మార్గమని గనులు భూగర్భ వనరులు, ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర మండిపడ్డారు. మచిలీపట్నంలో మీడియాతో మాట్లాడుతూ సింహాచలంలో గోడ కూలి మరణించిన వారికి సంతాపం తెలిపారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం తరపున అండగా నిలుస్తామని అన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే ముఖ్యమంత్రి స్పందించి సహాయక చర్యలు ముమ్మరం చేశారు. మంత్రులు అధికారు లను ఘటనా స్థలానికి పంపించి బాధితులకు భరోసా కల్పించారు. ఇప్పటికే మృతులకు పరిహారం కూడా ప్రకటించాం. ప్రకృతి వైపరీత్యం కారణంగా జరిగిన ప్రమాదంపై ప్రతిపక్ష నాయకులు రాజకీయ విమర్శలు చేయడం దుర్మార్గం. విపత్తులు జరిగినపుడు ప్రజలకు అండగా నిలవాలి కానీ రాజకీయ విమర్శలు చేయడం తగదు. ప్రమాదంపై విచారణ కమిటీ ఏర్పాటు చేశాం. గోడ నిర్మాణంలో నిర్లక్ష్యం ప్రదర్శించిన అధికారు లపైనా చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు.

***పెన్షన్ల పంపిణీ***

అంతకుముందు మచిలీపట్నంలో పలు ప్రాంతాల్లో పర్యటించిన మంత్రి పేదలకు పెన్షన్లు పంపిణీ చేశారు. అన్న ఎన్టీఆర్ రూ.30తో పెన్షన్లు ప్రారంభిస్తే నేడు రూ.4000కు పెంచి అందిస్తున్న ఘనత చంద్రబాబుదేనన్నారు. గత పాలకులు పెన్షన్ పెంపు పేరుతో దగా చేశారన్నారు. అధికారంలోకి రాగానే పెంచుతామని హామీ ఇచ్చి.. అధికారంలోకి వచ్చాక మాట మార్చారు. కానీ కూటమి అధికారంలోకి రాగానే ఏప్రిల్ నెలతో కలిపి పెన్షన్ అందించాం. సుమారు 65 లక్షల మందికి ఒకటో తేదీన ఇంటికి వెళ్లి పెన్షన్ అందిస్తున్నాం. దివ్యాంగులకు రూ.6000, పూర్తిగా మంచానికే పరిమితమైన వారికి రూ.15 వేల చొప్పున అందిస్తున్నాం. గత ప్రభుత్వం 2023 డిసెంబరు నుంచి నిలిపివేసిన సుమారు 90వేల మందికి కూడా పెన్షన్లు మంజూరు చేశాం. పెన్షన్ల కోసమే ఏటా రూ.33 వేల కోట్లు ఖర్చు చేస్తున్న ఘనత తమదేనని పేర్కొన్నారు.

## కార్మికుల సంక్షేమంపై చంద్రబాబు ప్రత్యేక శ్రద్ధ

- ఈఎస్ఐ ఆసుపత్రులను బలోపేతం చేస్తున్నాం
- పరిశ్రమల్లో కాలుష్య నియంత్రణకు ప్రణాళికలు
- బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ శాఖ మంత్రి సవిత




ఇబ్రహీంపట్నం(చైతన్యరథం): కార్మికుల సంక్షేమమే సీఎం చంద్రబాబు లక్ష్యమని, తన కుటుంబసభ్యుల మాదిరిగా కార్మికుల బాగోగులపై ప్రత్యేక శ్రద్ధ చూపుతారని బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టం చేశారు. కార్మికుల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా సీఎం చంద్రబాబు పాలన సాగిస్తున్నారన్నారు. తెలుగునాడు విద్యుత్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గురువారం ఇబ్రహీంపట్నంలో నిర్వహించిన మే డే ఉత్సవాల్లో ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్‌తో కలిసి ఆమె పాల్గొన్నారు. కార్మికులకు మే డే శుభాకాంక్షలు తెలిపారు. సంపద సృష్టికి మూలమైన కార్మికుల క్షేమం, సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. పరిశ్రమల్లో పనిచేసే కార్మికుల భద్రతకు ప్రభుత్వం అత్యం త ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. రాష్ట్రంలోని నాలుగు ఈఎస్ఐ ఆసుపత్రులను మరింత బలోపేతం చేస్తున్నామన్నారు. ముఖ్యంగా కార్మికుల ఆరోగ్య భద్రత, కాలుష్య నివారణపై ప్రత్యేక దృష్టి పెట్టామని, దీనిలో భాగంగా ఫ్యాక్టరీల్లో భద్రతా ప్రమాణాలపై థర్డ్ పార్టీతో ఆడిట్ చేయిస్తున్నామని తెలిపారు. ఇబ్రహీంపట్నం థర్మల్ విద్యుత్ ప్లాంట్ (వీటీపీఎస్) కాలుష్యం నియంత్రణతో పాటు ప్లాంట్ నుంచి విడుదలయ్యే కాలుష్య కారకాలను తగ్గిం చడానికి రూ.600 కోట్లతో ప్రణాళికలు రూపొందించామని వివరించారు. వీటీపీఎస్ కార్మికుల సమస్యల పరిష్కారానికి కూడా కృషిచేస్తామని భరోసా ఇచ్చారు. కార్మికుల సమస్యలపై స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్‌తో కలిసి విద్యుత్ మంత్రి గొట్టిపాటి రవికుమార్ దృష్టి తీసుకెళతామన్నారు. గతంలో ఇదే పరిశ్రమలో నాలుగు వేల మందికి పైగా కార్మికులను రెగ్యులైజ్ చేసిన ఘనత చంద్రబాబుదేనన్నారు. కార్మికుల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పాలన సాగిస్తున్నారని పేర్కొన్నారు. ఉచిత ఇసుకతో భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి లభించే అవకాశం కలిగిందన్నారు. అనంతరం వీపీటీఎస్ కార్మికులు తమ సమస్యల పరిష్కారానికి మంత్రి సవితకు వినతిపత్రం అందజేశారు. కూటమి నాయకులు, తెలుగునాడు విద్యుత్ కార్మిక సంఘం సంఘ నాయకులు మంత్రి సవితను ఘనంగా సత్కరించారు. అంతకుముందు తెలుగునాడు విద్యుత్ కార్మిక సంఘం ఆధ్వ ర్యంలో పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పట్టణంలోని గొల్లపూడిలో మంత్రి సవిత, ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లను పంపి ణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి గాంధీ, ఇతర కూటమి నేతలు, భారీ సంఖ్యలో వీటీపీఎస్, ఇతర కార్మికులు పాల్గొన్నారు.

## దేశం గర్వించేలా రాజధాని నిర్మాణం

- అన్ని వర్గాల సంక్షేమ కూటమి ప్రభుత్వ ధ్యేయం
- దేశంలోనే ఎక్కువ మొత్తంలో పెన్షన్లు ఇస్తున్నాం
- ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలు అమలు చేస్తున్నాం
- చంద్రబాబు నాయకత్వంలో అన్ని రంగాల్లో అభివృద్ధి
- మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి



సింగరాయకొండ (చైతన్యరథం): ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలు ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని, అన్ని వర్గాల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి పేర్కొన్నారు. గురువారం ప్రకాశం జిల్లా సింగరాయకొండ మండలం ఊళ్లపాలెంలో లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి మంత్రి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు. అనంతరం అదే గ్రామంలో రూ.20 లక్షల నిధులతో నిర్మించిన బీచ్ సీసీ రోడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో మంత్రి మాట్లాడుతూ కూటమి 10 నెలల పాలనలోనే రాష్ట్రంలో పెద్దఎత్తున అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాం. దేశంలోనే పెద్ద మొత్తంలో సామాజిక భద్రత పింఛన్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఏపీనే. ప్రతినెలా రాష్ట్రంలో 63 లక్షల మందికి రూ.2,717 కోట్లు, ప్రకాశం జిల్లాలో 2.83 లక్షల మందికి రూ.123 కోట్లు పంపిణీ చేస్తున్నాం. పింఛన్ రూ.200 నుంచి రూ.2 వేలకు, రూ.2 వేలను రూ.4 వేలకు పెంచిన ఘనత చంద్రబాబుదే. ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలు అమలు చేస్తున్నాం. మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇచ్చాం. మత్స్యకారులకు వేట నిషేధ కాలభృతి రూ.10 వేల నుంచి రూ.20 వేలకు పెంచాం. ఎస్సీ, బీసీలకు ఇంటి నిర్మాణం కోసం రూ.3 లక్షలు, ఎస్టీలకు రూ.3.25 లక్షలు ఇవ్వబోతున్నాం. చేపల చెరువుల రైతులకు రూ.1.50 పైసల సబ్సిడీకి విద్యుత్ ఇస్తున్నాం. మత్స్యకారులకు వలలు, డీజిల్ సబ్సిడీకి అందజేశాం. సోనా బోట్ల వివాదంలో తమిళనాడు ప్రభుత్వం ముందుకు వచ్చి అక్రమంగా ఏపీలోకి ప్రవేశించిన బోట్లపై కేసులు పెడతామని చెప్పింది. ఇది కూటమి ప్రభుత్వం విజయమని తెలిపారు. రేపటి నుంచి అమరావతిలో నూతన అధ్యాయం ప్రారంభం కాబోతుందని, మోదీ అమరావతిలో వేల కోట్ల పనులకు శంకుస్థాపన చేయనున్నట్టు తెలిపారు. తెలుగువారు గర్వపడేలా అమరావతి రాజధాని నిర్మాణం జరుగుతుందని, ముఖ్యమంత్రి చంద్రబాబు సమర్థవంతమైన నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందని స్పష్టం చేశారు.

## ప్రధాని సభను విజయవంతం చేయాలి

**- అయినవోలు రచ్చబండ సభలో మంత్రి నాదెండ్ల పిలుపు**



అమరావతి (చైతన్యరథం): ప్రపంచంలో ఎక్కడా జరగని విధంగా రాజధాని అమరావతి కోసం 34 వేల ఎకరాల భూములను 50 రోజుల్లో రైతులు స్వచ్ఛందంగా ప్రభుత్వానికి అందజేశారని పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. అప్పటి సీఎం చంద్రబాబు మీద నమ్మకంతో రాజధాని నిర్మాణానికి రైతులు భూములు ఇచ్చారన్నారు. గుంటూరు జిల్లా తుళ్లూరు మండలం ఐయినవోలు గ్రామం రామాలయం సెంటర్ వద్ద గురువారం జరిగిన రచ్చబండ కార్యక్రమంలో మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ ఈ నెల రెండవ తేదీన అమరావతిలో జరుగబోయే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రాజకీయ నాయకులు, చైతన్యం కలిగిన ప్రజలు భారీగా రావాలన్నారు. ప్రజలకు మంచి పరిపాలన అందించాలనే సంకల్పంతో ప్రభుత్వాన్ని నడుపుతున్నామని మంత్రి నాదెండ్ల స్పష్టం చేశారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా అమలు చేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం ప్రజల నమ్మకాన్ని కోల్పోయిందన్నారు. కావాలనే విధ్వంసానికి పాల్పడి, అభివృద్ధికి ఆటంకాలు కలిగించిందని విమర్శించారు. అప్పటి పాలకులు రాజధాని ప్రాజెక్టులను నిలిపివేసి, రోడ్లను తవ్వించి, కేబుళ్లను ఎత్తుకుపోయారన్నారు. ప్రధాని మోదీ అమరావతి పునర్నిర్మాణ పనుల ప్రారంభోత్సవానికి రావటం చారిత్రక ఘట్టంగా అభివర్ణించారు. ఇది రాష్ట్ర అభివృద్ధికి మరో కీలకమైన మైలురాయిగా పేర్కొన్నారు. అమరావతి రైతులు త్యాగాల ఫలితమే కూటమి ప్రభుత్వ ఏర్పడడానికి కారణం అన్నారు. రాజధాని నిర్మాణానికి భూములు ఇచ్చిన 29 గ్రామాల అభివృద్ధికి మంత్రి భరోసా ఇచ్చారు. ఒక నగరం అభివృద్ధి జరగాలంటే ఔటర్ రింగ్ రోడ్డు, ఇన్నర్ రింగ్ రోడ్, ఎయిర్పోర్ట్ రావాలన్నారు. కార్యక్రమంలో తాడికొండ ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, ఎర్రబాలెం, బేతపూడి, అయినవోలు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## కసిరెడ్డి పీఏ అరెస్ట్

అమరావతి (చైతన్యరథం): వైసీపీ హయాంలో రాష్ట్రంలో జరిగిన మద్యం కుంభకోణం కేసులో కీలక నిందితుడు రాజ్ కసిరెడ్డి పీఏ పైలా దిలీప్‌ను సిట్ అధికారులు గురువారం అరెస్ట్ చేశారు. దుబాయ్ పారిపోయేందుకు చెన్నై ఎయిర్ పోర్టుకు చేరుకున్న దిలీప్‌ను సిట్ అధికారులు పట్టుకున్నారు. ఈ కేసుకు సంబంధించి పోలీసులు ఎదుట హాజరుకావాలని ఇప్పటికే సిట్ బృందం దిలీప్‌కు నోటీసులు జారీ చేసింది. అయితే పోలీసుల ముందు హాజరుకాకుండానే దేశం విడిచి వెళ్లేందుకు దిలీప్ ప్రయత్నించాడు. డిజిటల్, ఫోన్ లొకేషన్ ద్వారా దిలీప్ కదలికలపై సిట్ బృందం నిఘా పెట్టింది. ఈ క్రమంలో దిలీప్‌ను చైన్నై ఎయిర్‌పోర్టులో ఉన్నట్లు గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. కాగా.. మద్యం కుంభకోణానికి సంబంధించి రాజ్ కేసిరెడ్డి పీఏ వద్ద కీలక సమాచారం ఉన్నట్లు సిట్ బృందాలు భావిస్తున్నాయి. కమీషన్‌లు ఇచ్చే డిస్టిలరీల యజమానులతో దిలీప్ కాంటాక్టులో ఉండేవాడని డిస్టిలరీల యజమానులు సిట్ బృందానికి ఇచ్చిన వాంగ్మూలంలో పేర్కొన్నారు.

### వారం రోజులు సీఐడీ కస్టడీకి కసిరెడ్డి

మద్యం కుంభకోణం కేసులో కీలక నిందితుడు రాజ్ కసిరెడ్డిని వారం రోజులపాటు సీఐడీ కస్టడీకి అనుమతిస్తూ విజయవాడ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. శుక్రవారం నుంచి ఏడు రోజుల పాటు ప్రతీ రోజు ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం ఆరుగంటల వరకు విచారణకు న్యాయస్థానం అంగీకారం తెలిపింది. ఈ విచారణ ద్వారా రాజ్ కసిరెడ్డి వెనుక ఉన్న

# కార్మికుల సంక్షేమానికి టీఎన్‌టీయూసీ ఎనలేని సేవలు

**- మే డే సభలో మంత్రి కొల్లు రవీంద్ర**

విజయవాడ (చైతన్యరథం): లక్షలాది మంది కార్మికుల త్యాగ ఫలం అంతర్జాతీయ కార్మిక దినోత్సవం అని రాష్ట్ర గనులు, భూ గర్భ వనరులు, ఎక్సయిజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. టీఎన్‌టీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు గొట్టుముక్కల రఘురామ రాజు ఆధ్వర్యంలో విజయవాడ సిద్ధార్థ కాలేజి మైదానంలో గురువారం జరిగిన మే డే వేడుకల్లో పాల్గొన్న మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ ప్రపంచంలోని కార్మిక సోదరులందరికీ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో టీఎన్‌టీయూసీ ఏర్పడిన తర్వాత కార్మికుల కోసం చేసిన సేవలు అభినందనీయమన్నారు. గత ఐదేళ్లు కార్మికుల సంక్షేమం కోసం గొట్టుముక్కల రఘురామ రాజు సేవలు అభినందనీయం. జగన్ రెడ్డి అధికారంలోకి రాగానే ఉచిత ఇసుక రద్దు చేసి, కృత్రిమ కొరత సృష్టించి కార్మికుల్ని రోడ్డున పడేశాడు. కానీ, నేడు ఉచిత ఇసుక నిర్ణయంతో సీఎం చంద్రబాబు కార్మికులకు అండగా నిలిచారు. కార్మికులు బాగుంటేనే దేశం బాగుంటుందని నమ్మే ఏకైక నాయకుడు మన ముఖ్యమంత్రి. కాలం మారుతున్న కొద్దీ కార్మిక వర్గాలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. మారుతున్న సాంకేతికత కారణంగా అన్‌స్కిల్డ్ వర్కర్లు ఉపాధి కోల్పోతున్నారు. అందుకే నేడు స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలు ఏర్పాటు చేసి మెరుగైన ఉపాధి కల్పించేలా ప్రణాళికలు రచిస్తున్నాం. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు ఇవ్వడానికి కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. మన కార్మిక వర్గాల కోసం



ముఖ్యమంత్రి చంద్రబాబు అనునిత్యం తపిస్తున్నారు. చంద్రబాబును అరెస్టు చేస్తే 100 దేశాల్లో రోడ్డెక్కి నిలదీశారంటే రాష్ట్రం కోసం రాష్ట్ర ప్రజల కోసం ఆయన చేసిన సేవలే నిదర్శనం. అమరావతి పునర్నిర్మాణ పనులను ప్రారంభించటం ద్వారా రాష్ట్ర అభ్యున్నతికి కీలకమైన అడుగు వేస్తున్నాం. ఉద్యమాల నుండి వచ్చిన మంత్రి సుభాష్ కార్మికులకు అండగా నిలవాలి అని మంత్రి కొల్లు రవీంద్ర కోరారు.

# ప్రధాని సభకు భారీగా తరలిరావలి

**- ఏపీటీడీసీ చైర్మన్ నూకసాని బాలాజీ**

ఒంగోలు (చైతన్యరథం): రాజధాని అమరావతిలో జరిగే ప్రధాని నరేంద్ర మోదీ సభకు జనం భారీగా రావాలని ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ (ఏపీటీడీసీ) చైర్మన్ డా. నూకసాని బాలాజీ పిలుపు ఇచ్చారు. ఒంగోలులో గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ అమరావతిలో శుక్రవారం జరగబోయే రాజధాని పునర్నిర్మాణ పనుల ప్రారంభోత్సవం ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఒక చారిత్రాత్మక ఘట్టంగా నిలిచిపోతుందన్నారు. 2014లో చంద్రబాబు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత అద్భుతమైన రాజధాని నిర్మాణానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. రైతుల నుంచి 34 వేల ఎకరాలు ఒక్క రూపాయి ఖర్చు లేకుండా స్వచ్ఛందంగా సమకూర్చుకోవడం దేశ చరిత్రలోనే ఒక అపూర్వ ఘట్టమని కొనియాడారు. అయితే 2019లో అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం అభివృద్ధిని, రాజధాని లక్ష్యాలను తుంగలో తొక్కి, మూడు రాజధానుల పేరుతో మూడు ముక్కలాట అడిందన్నారు. వైసీపీ పాలనలో అభివృద్ధి పూర్తిగా అధోగతి పాలయిందన్నారు. దీంతో ప్రజలు కూటమి పార్టీలకు అఖండ విజయం



అందించారన్నారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రాజధాని అమరావతి పనులును తిరిగి పట్టాలెక్కిస్తోందన్నారు. ఈ నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం రూ.49,000 కోట్ల విలువైన రాజధాని పునర్‌నిర్మాణ కార్యక్రమాలను ప్రారంభిస్తున్నారన్నారు. ప్రధాని సభకు రాష్ట్రం నలుమూలల నుండి దాదాపు 5 లక్షలమంది ప్రజలు హాజరవుతురున్నారన్నారు. ప్రకాశం జిల్లాలో 8 నియోజకవర్గాల నుంచి 470 వాహనాలలో సుమారు 20,000 మంది పాల్గొంటారని వివరించారు.

బీసీ అభివృద్ధిలో మైలురాయి

ఇలాఉంటే కులగణనను చేపట్టిన కేంద్ర ప్రభుత్వానికి, దానికి సహకరించిన సీఎం చంద్రబాబుకి నూకసాని బాలాజీ కృతజ్ఞతలు తెలియజేశారు. బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి ఇది మైలురాయి అని పేర్కొన్నారు. తెలుగుదేశం అంటే బీసీలు.. బీసీలు అంటే తెలుగుదేశం' అనే భావజాలంతో పార్టీ స్థాపితమైనప్పటి నుండి సాగుతున్న వైఖరికి ఇది నిదర్శనమని వ్యాఖ్యానించారు.

ఇక కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని, కార్మిక సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఆయుష్‌లో మెడికల్ టూరిజానికి మంచి అవకాశాలు

- భారతీయ, ఆధునిక వైద్యవిధానాల మేళవింపు
- సమీకృత ఆసుపత్రులతో పెట్టుబడులకు అవకాశం
- ప్రధాని మోదీ చేయూతనిస్తే..జగన్‌రెడ్డి నిర్లక్ష్యం చేశారు
- రాష్ట్రంలో ఆయుష్ రంగం పునరుజ్జీవానికి కృషిచేస్తున్నాం
- ఆయుష్‌పై జాతీయ సదస్సులో మంత్రి సత్యకుమార్‌యాదవ్

అమరావతి (చైతన్యరథం): ఆయుష్ వైద్యసేవల విస్తరణలో 2014 నుంచి దేశంలో నవశకం ప్రారంభమైందని, ఈ రంగంలో అవకాశాలను పూర్తిస్థాయిలో అందిపుచ్చుకు నేందుకు రాష్ట్రాలు ద్విగుణీకృత ప్రయత్నాలు చేయాలని వైద్యఆరోగ్య మంత్రి సత్యకుమా ర్ యాదవ్ సూచించారు. ఆయుష్ రంగ విశిష్టత, సేవల వ్యాప్తి, పెట్టుబడి అవకాశాలపై కేంద్ర ఆయుష్ మంత్రిత్వ శాఖ పూణె సమీపంలోని లోనావాలా వద్ద గురువారం ఏర్పా టు చేసిన రౌండ్ టేబుల్ సదస్సులో మంత్రి పాల్గొన్నారు. ప్రాచీన భారతీయ వైద్య విధా నాల విశిష్టతపై అవగాహన కలిగిన ప్రధాని ఆయుష్ వైద్య విధానాలను ప్రోత్సహించడా నికి 2014 నుంచి నడుంకట్టారని, దీనివల్ల సత్ఫలితాలొస్తున్నాయని మంత్రి వ్యాఖ్యానిం చారు. భారతీయ, అల్లోపతి వైద్యవిధానాల మేళవింపుతో సమీకృత ఆసుపత్రుల ఏర్పాటు తో



ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని పేర్కొన్నారు. ఈ రెండింటి మేళవింపుతో రాష్ట్రంలో ఆసుపత్రులను స్థాపించడానికి పెట్టుబడుల సమీకరణతో పాటు మెడికల్ టూరిజాన్ని అభివృద్ధి చేయడానికి ఉన్న అవకాశాల దృష్ట్యా దీనిపై దృష్టి కేంద్రీకరిస్తున్నా మని తెలిపారు. భారతీయ వైద్య విధానానికి కేరళలో లభిస్తున్న ఆదరణను, తద్వారా కలుగుతున్న ప్రయోజనాలను ప్రస్తావించారు. కేంద్రం మద్దతుతో రాష్ట్రంలో ఆయుష్ వైద్యసేవలు విస్తృతం చేసి ప్రజలకు భారీఎత్తున అందుబాటులోకి తెచ్చే సదవకాశం ఉన్నా 2019-24 కాలంలో అప్పటి ప్రభుత్వం ఈ రంగాన్ని పూర్తిగా గాలి కొదిలేసిందని మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ రంగంపై అప్పట్లో రాష్ట్ర నిరాసక్తత కారణంగా రాష్ట్రానికి కేంద్రం నుంచి రావాల్సిన నిధులు రాలేదని, ఇతర రాష్ట్రాలు బాగా లబ్ధిపొందా యని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో మొదటి రెండేళ్లలో ఆయుష్ రంగంలో కేవ లం నామమాత్రంగా నిధులు ఖర్చు చేశారని, ఆఖరు మూడేళ్లలో ఒక్క రూపాయి కూడా వెచ్చించలేదని వివరించారు. ఆయుష్ వైద్యులు ఇతర పోస్టుల్లో భారీగా ఖాళీలు ఉండడం వల్ల ఆయుష్ సేవలు పూర్తిస్థాయిలో అందించలేకపోతున్నామన్న విషయం సమీక్షా సమా వేశాల్లో వెల్లడైందని తెలిపారు. ఈ విధంగా కుదేలైన ఆయుష్ రంగానికి కూటమి ప్రభు త్వం జీవం పోయడానికి కృషి చేస్తుందని వివరించారు. గత ప్రభుత్వ ఐదేళ్ల హయాంలో ఆయుష్ రంగానికి కేంద్రం నుంచి రాష్ట్రానికి కేవలం రూ.37కోట్లు మాత్రమే లభించ గా, కూటమి ప్రభుత్వం మొదటి సంవత్సరం 2024-25కి కేంద్రం నుంచి రూ.87 కోట్లు తెచ్చుకోగలిగిందని, 2025-26 వార్షిక ప్రణాళిక కింద రూ.150 కోట్లు ప్రతిపా దించామని తెలిపారు.

## బలహీనులకు అండగా నిలవడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం : గిడ్డి ఈశ్వరి



పాడేరు (చైతన్యరథం): పేదలకు అండగా ఉండే ప్రభుత్వం కూటమి ప్రభుత్వానిదేనని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ గిడ్డి ఈశ్వరి వ్యాఖ్యానించారు. పేదరిక నిర్మూలన, బడుగు-బలహీనులకు అండగా నిలవడమే తమ ప్రభుత్వం లక్ష్యంగా పనిచేస్తుందని అన్నారు. పాడేరు మండలం వంతాడపల్లి పంచాయతీ వంతాడపల్లి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్‌ను అధికారులతో కలిసి ఆమె మంగళవారం అందజేశారు. ఇంటింటికి వెళ్లి పింఛన్ లబ్ధిదారులకు పెన్షన్ సొమ్ములను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రజల కష్టాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే సూపర్ సిక్స్ అమలు చేస్తామని చెప్పిన విధంగానే తొలితగా అవ్వ తాతల ముఖాల్లో నవ్వులు చూడాలన్న ఉద్దేశంతో రూ.3000 పెన్షన్ రూ.4000 పెంచిన విషయాన్ని గుర్తు చేశారు. అంతేకాకుండా ఎన్నికల సమయంలో ఇవ్వాల్సిన పెన్షన్ కూడా మొత్తం కలిపి ఇచ్చిన సందర్భం ఒక ఆంధ్రప్రదేశ్లోనే చూసామన్నారు. రాష్ట్రంలో ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నా వృద్ధులకు వికలాంగులకు వివిధ రకాలగా పెన్షన్‌కు అర్హులైన వారందరికీ ఒకటో తేదీనే అందించడం జరుగుతుందని తెలిపారు. తాజాగా భర్త చనిపోతే ఆయన భార్యకు మరుసటి నెల నుంచే స్పౌజ్ కేటగిరీ కింద ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అందించే కార్యక్రమానికి కూడా కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని తెలిపారు. దీనికి సంబంధించి అర్హులకు ఆప్షన్లు ఎంపిక చేసుకునేందుకు అవకాశం కల్పించిందని పేర్కొన్నారు. సుమారుగా 89,788 కొత్త వితంతు పెన్షన్లను కూటమి ప్రభుత్వం జారీ చేసిందని తెలిపారు. ఆ పెన్షన్లను ఈ నెల నుంచి అందించడం శుభసూచకం అన్నారు. స్పౌజ్ కేటగిరీ కింద ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ఇవ్వడం 2024 నుంచి అమలు అవుతుందని తెలిపారు. వీటికి అదనంగా రాష్ట్రవ్యాప్తంగా 89,788 వితంతు పెన్షన్‌లను కూటమి ప్రభుత్వం జారీ చేసిందని పేర్కొన్నారు.

## గిరిజన ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి : మంత్రి సంధ్యారాణి



పాడేరు (చైతన్యరథం): గిరిజన ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనపై అధికారులు దృష్టి సారించి పనులు చేపట్టాలని, డోలీ రహిత గిరిజన గ్రామాలుగా చేసేందుకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని స్త్రీ, శిశు సంక్షేమశాఖ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి అధికారులకు అదేశాలు చేశారు. గురువారం పలువురి అధికారులతో సమావేశమైన ఆమె... గిరిజన ప్రాంతాల్లో పూర్తిగా రహదారి నిర్మాణం లేని, నడిచే సౌకర్యం కూడా లేని గ్రామాలపై దృష్టి సారించాలన్నారు. గిరిశిఖర గ్రామాల రహదారులు అభివృద్ధి చేయాలని, సచివాలయాలు, మల్టీ పర్పస్ సెంటర్లు, పాఠశాల భవనాలు, కాంపౌండ్ వాల్స్‌పై దృష్టి పెట్టాలని సూచించారు. డోలి మోతలకు ప్రతి గ్రామానికి రోడ్డు ఏర్పాటు రూ.1100 కోట్లు మంజూరు చేయడం జరిగిందని, హిల్ టాప్ ఏరియాలో ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. గిరిజన పాఠశాలల్లో ప్రత్యేక సీసీ కెమెరాలు అమర్చాలని, హాస్టల్‌కి ఎక్కువ టాయిలెట్స్ సౌకర్యం ఏర్పాటు చేయాలన్నారు. ఏజెన్సీ ఏరియా బ్రిడ్జిలు నిర్మాణానికి నివేదిక రూపొందించాలని, నెల్లూరు, శ్రీశైలం ప్రాంతాల్లోని గిరిజన ప్రజలకు రేషన్ కార్డు, ఆధార్ కార్డు ఏర్పాటు చేయాలన్నారు.

## పింఛన్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే లోకం మాధవి



విజయనగరం (చైతన్యరథం): పేదలు, దివ్యాంగులు, వృద్ధులు, వితంతువులకు ఆర్థిక భరోసా ఇచ్చేందుకు కూటమి ప్రభుత్వం సామాజిక పింఛన్లను పంపిణీ చేస్తుందని నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం మాధవి చెప్పారు. గురువారం భోగాపురం మండలం ముంజేరులో టీడీపీ, బీజేపీ నాయకులతో కలిసి ఆమె పింఛన్లను పంపిణీ చేశారు. రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుకు సాగుతుందని ప్రతి కుటుంబం సంతోషంగా, ఆనందంగా ఉండాలనేది కూటమి ప్రభుత్వం లక్ష్యమని ఆమె తెలిపారు

## పెద్ద కూలీని నేనే... రిక్షా కార్మికులతో కలిసి రిక్షా తొక్కిన మంత్రి రామానాయుడు



పాలకొల్లు (చైతన్యరథం): రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఒక్కసారిగా రిక్షా కార్మికునిగా మారిపోయారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో వందలాది మంది రిక్షా కార్మికులతో కలిసి రిక్షా తొక్కారు. అది కూడా మండుటెండలో నాలుగు కిలోమీటర్లు ఎటువంటి అలసట లేకుండా తొక్కారు. మేడే సందర్భంగా గురువారం రిక్షా కార్మికులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక గాంధీ బొమ్మల సెంటర్ నుంచి పెద్ద గోపురం సెంటర్, పాత పోలీస్ స్టేషన్ సెంటర్, కారుమూరు వారి వీధి, ఎన్టీఆర్ కళాక్షేత్రం, ఆర్టీసీ బస్టాండ్ రోడ్, లాకు దిగువ, రైల్వే గేట్ సెంటర్ మీదుగా మంత్రి కార్యాలయం వరకు సాగింది. ర్యాలీలో పాల్గొన్న కార్మికులందరికీ టీ షర్టు, రెండు టవల్స్ ను ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంత్రి రామానాయుడు అందజేశారు.



అనంతరం అన్నదానం నిర్వహించారు. ప్రతి కార్మికుడికి మంత్రి రామానాయుడు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ... పాలకొల్లు పెద్దకూలి నేనే అన్నారు. గత 15 సంవత్సరాలుగా మేడే రోజున కార్మికులతో కలిసి వేడుకల్లో పాల్గొనడం సంతృప్తి ఆనందాన్ని ఇస్తుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కార్మికులు కర్షకులకు అండగా అనేక పథకాలు అమలు చేస్తున్నారన్నారు. పట్టణంలో పలు సంఘాల ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లోనూ మంత్రి రామానాయుడు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ రావు, రాష్ట్ర టీడీపీ కార్యదర్శి పెచ్చెట్టి బాబు, పాలకొల్లు పట్టణ టీడీపీ అధ్యక్షులు జివి ధనాని ప్రకాష్, మండాది అవినాష్, వల్లభు శ్రీనివాస్, పొట్నూరి శ్రీనివాస్, జగ్రత్ రాంబాబు, బిరుదుపేట సోమశేఖర్, మల్లంపల్లి పకీర్ బాబు, వట్టం గణేష్, జనసేన నాయకులు భాను నరసయ్య, తులా రామలింగేశ్వరరావు, శీలగం సురేంద్ర, కొమ్మల దినేష్, పెనిశెట్టి శ్రీనివాస్, బుట్ట లక్ష్మీనారాయణ, విన్నకోట గోపి, బీజేపీ నాయకులు ఎర్రం శెట్టి పద్మారావు, కపర్తి జక్కంపూడి కుమార్, కొల్లి కొండ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అసలైన కార్మికుడు సీఎం చంద్రబాబునాయుడు : మంత్రి వాసంశెట్టి సుభాష్



రామచంద్రపురం (చైతన్యరథం): రాష్ట్రంలో అసలు సిసలైన కార్మికుడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అని కార్మికశాఖా మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. కూటమి ప్రభుత్వంలో తనతోపాటు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్లకు కార్మికుల కష్టాల గురించి తెలుసన్నారు. రామచంద్రపురం పట్టణంలో మేడే సంబరాలు మంత్రి ఆధ్వర్యంలో జరిగాయి. వెల్ల రోడ్డు వంతెన నుంచి ప్రారంభమైన కార్మికుల ర్యాలీ లలితానగర్ సభావేదిక వరకు సాగింది. అనంతరం సుభాష్ మాట్లాడుతూ కార్మికుల భవితకు భద్రత కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం ఈశ్రమ్ కార్డుల ద్వారా బీమా కల్పిస్తుందన్నారు. చంద్రన్న బీమా ద్వారా రూ.10లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. చిన్న, సూక్ష్మ, మధ్యతరహా పరిశ్రమలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం 2025-26 సంవత్సరానికి రూ.1,28,000 కోట్లను ఎంఎస్ఎంఈలకు కేటాయించడం పట్ల ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆటో కార్మికులకు నూతన దుస్తులు పంపిణీ చేశారు. పలువురు కార్మికులను సత్కరించారు. జిల్లా సహాయ కార్మిక కమిషనర్ నాగలక్ష్మి, సహాయ కార్మిక అధికారి విజయ్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## రాజారాంపురంలో జెట్టీ ఏర్పాటుకు కృషి : బగ్గు రమణమూర్తి

పోలాకి (చైతన్యరథం): సాగరతీర గ్రామం రాజారాంపురంలో మత్స్యకారుల సౌకర్యం కోసం జెట్టీని ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. మత్స్యకారుల వేటనిషేధ భృతి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలో మత్స్యకార గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేసింది గత టీడీపీ, ప్రస్తుత కూటమి ప్రభు త్వమేనని గుర్తు చేశారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో మత్స్యకార గ్రామాలను నిర్లక్ష్యం చేశారన్నారు. వేట నిషేధ భృతి రూ.10 వేల నుంచి రూ.20 వేలకు పెంచి సీఎం చంద్రబాబు నాయుడు మత్స్యకారులను ఆదుకున్నారన్నా రు. మత్స్యకారుల సంక్షేమానికి ప్రభు త్వం కృషి చేస్తోందని అన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో పర్యటించి స్థానికుల నుంచి సమ స్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చా రు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు మిరియబ్బిల్లి వెంకల అప్పలనాయుడు, కాళింగ కార్పొరేషన్ చైర్మన్ రోణంకి కృష్ణంనాయుడు, టీడీపీ నేతలు బైరి భాస్కరరావు, మైలపల్లి త్రినాథరావు, కోడ తాతారావు, లక్ష్మీపతి, సూరపు నారాయణదాస్, సర్పంచ్ ప్రతినిధి యాపర ధర్మారావు, ఎంపీటీసీ మూర్తి, తహసీల్దార్ ఎం.సురేష్‌కుమార్, ఎంపీడీవో రవికుమార్, కూటమి నేతలు పాల్గొన్నారు.



## పి.వి.జి రాజు జయంతి... కుటుంబ సభ్యుల నివాళి



విజయనగరం (చైతన్యరథం): విద్యాదాత రాజా సాహెబ్ పి.వి.జి. రాజు జయంతి సందర్భంగా విజయనగరంలోని ఆయన స్మృతి వనంలో ఘాట్ వద్ద కుటుంబసభ్యులు నివాళులర్పించారు. ఆయన కుమారుడు కేంద్ర మాజీ మంత్రి అశోక్ గజపతిరాజు, మనవరాలు ఎమ్మెల్యే అదితి గజపతిరాజు ఘాట్ వద్ద నివాళు లర్పించారు. ఈ సందర్భంగా విద్యా వ్యవస్థ అభివృద్ధి కోసం ఆయన చేసిన సేవలను కొనియాడారు. నైతికవిలువలు, మంచి గుణంతో కూడిన విద్య నేటి సమాజ అభివృద్ధికి ఎంతగానో దోహపడుతుందని అన్నారు. అప్పట్లో అక్షరాస్యత కేవలం 7 శాతం మాత్రం ఉండేదని, ఉచిత విద్య అందిచడానికి డాక్టర్ పి.వి.జి రాజు ఎంతో కృషి చేశారని అన్నారు.

# రాష్ట్ర అభివృద్ధిలో శ్రామికులే అసలైన భాగస్వాములు

## •కాకినాడలో ఘనంగా అంతర్జాతీయ కార్మిక దినోత్సవం 'మే' డే వేడుకలు



కాకినాడ (చైతన్యరథం): రాష్ట్ర అభివృద్ధిలో శ్రామికులే అసలైన భాగస్వాములు అని, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలనలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవ స్ఫూర్తి అన్ని రంగాలకు విస్తరిస్తోందని, కార్మికులకు సముచిత గౌరవం లభిస్తోందని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. మేడే పతాక ఆవిష్కరణ చేసి కార్మికులకు స్వీట్లు పంపిణీ చేసి ఘనంగా మేడే వేడుకలు నిర్వహించారు. హెచ్ఎంఎస్ యూనియన్, మినీ వ్యాన్స్ అసోసియేషన్, గూడ్స్ వ్యాన్స్ అసోసియేషన్, మోటార్ లారీ వర్కర్స్ యూనియన్, వినాయక డీప్ వాటర్ పోర్ట్ వర్కర్స్ యూనియన్, లక్ష్మీ డిపోటర్ పోర్ట్ వర్కర్స్ యూనియన్, స్టిచ్చింగ్ వర్కర్స్ యూనియన్, స్టీవ్ డోర్స్ అసోసియేషన్, ఎక్స్పోర్ట్ అని ఇంపోర్ట్ ఫోన్ లేబర్ యూనియన్, స్కూటర్ మెకానిక్స్ అసోసియేషన్, సూపర్ బజార్ వర్కర్స్ యూనియన్, జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం, మెడికల్ షాప్ వర్కర్స్ యూనియన్ కార్యాలయ ముందు నిర్వహించిన కార్యక్రమంలో కార్మిక దినోత్సవ మే డే పతాకావిష్కరణ చేసి కార్మికులకు స్వీట్స్ పంపిణీ చేశారు. ఆలు పెరగకుండా శ్రమిస్తున్న కార్మికులందరికీ 'మే డే' సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పినపోతు రాము, పినపోతు జీవరత్నం, చొక్కా నానాజీ, రాముడు, ఏలిపే శ్రీనివాస్, మట్టా చిన్ని, ఓలేటి పాండురంగడు, పితాని నూకరాజు, పలివెల వీరబాబు, సత్యనారాయణ, కోలా ఎల్లారావు, తదితరులు పాల్గొన్నారు.

# అమరావతి పునర్నిర్మాణ సభకు వెళ్లేందుకు అద్భుత ప్రజా స్పందన



పాలకొల్లు (చైతన్యరథం): భారత ప్రధాని మోదీ పాల్గొంటున్న అమరావతి పునర్నిర్మాణ సభకు ఒక్క ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా నుంచే 50వేల మంది వరకు పాల్గొబోతున్నారని ఉభయ గోదావరి జిల్లాల నుంచి లక్ష మంది వరకు వెళ్లేందుకు ఉత్సాహం చూపుతున్నారని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. పాలకొల్లులో గురువారం ఆయన కార్యాలయం వద్ద ముఖ్య కూటమి నాయకులతో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రం దశ

దశ మార్చే ఈ చారిత్రక సభకు హాజరయ్యేందుకు కూటమిలోని టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల సమన్వయంతో తగిన ఏర్పాట్లు చేసామన్నారు. ప్రధాని సభకు తరలి వెళ్లేందుకు ప్రజా స్పందన అద్భుతంగా ఉందన్నారు. జగన్ విధ్వంసం తర్వాత రాష్ట్రానికి రేపటి రోజు పునర్జన్మ లాంటిదన్నారు. అన్ని రంగాలు అస్తవ్యస్తమై కొన ఊపిరితో కునారిల్లుతున్న రాష్ట్రానికి కూటమి ప్రభుత్వ అధినేత చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లు ఊపిరి లూదారు. గాడి తప్పిన ప్రగతిని పట్టాలెక్కించారు. దానికి కేంద్ర ప్రభుత్వం తరపున ప్రధాని మోదీ ఆర్థిక వెన్నుదన్నుగా నిలిచారని మంత్రి రామానాయుడు తెలిపారు. పాలకొల్లు నియోజకవర్గం నుంచి 25 బస్సులు, 120 కార్లలో 5వేల మందికి పైగా తరలివెళు _న్నారని, వీరికి ఎటువంటి ఇబ్బందులు కలక్కుండా కూటమి నాయకులు బాధ్యత తీసుకోవాలని మంత్రి రామానాయుడు తెలిపారు. పార్టీలతో సంబంధం లేకుండా ప్రధాని సభకు రావాలని ఉత్సాహపడుతున్న అందర్నీ కలుపుకుని తీసుకురావాలన్నారు. పాలకొల్లు ప్రజలకు ప్రత్యేక విజ్ఞప్తి ఏమిటంటే.. ప్రభుత్వం చేపట్టే అన్ని కార్యక్రమాలలోనూ, నిధులు తెచ్చి అభివృద్ధి పరచుకోవడంలోనూ మనమే ముందుంటున్నాం. కృతజ్ఞతలు చెప్పడానికి వెళ్లే ప్రజా సంఖ్యలోనూ పాలకొల్లు ఫస్ట్ ఉండాలన్నారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పెచ్చెట్టి బాబు పాలకొల్లు పట్టణ టీడీపీ అధ్యక్షులు జీవీ మీసాల రామచంద్రరావు వల్లభ శ్రీనివాస్ జనసేన నాయకులు భాను నరసయ్య తులా రామలింగేశ్వర సిరగం సురేంద్ర కొమ్ముల దినేష్ బీజేపీ నాయకులు ఉన్నమట్ల కపర్తి జక్కంపూడి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా చంద్రబాబు పాలన



## •రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

ఇబ్రహీంపట్నం (చైతన్యరథం): కార్మికుల సంక్షేమమే సీఎం చంద్రబాబు లక్ష్యమని, తన కుటుంబ సభ్యుల మాదిరిగా కార్మికుల బాగోగులపై ప్రత్యేక శ్రద్ధ చూపుతారని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టంచేశారు. కార్మికుల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా సీఎం చంద్రబాబునాయుడు పాలన సాగిస్తున్నారన్నారు. తెలుగునాడు విద్యుత్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గురువారం ఇబ్రహీంపట్నంలో నిర్వహించిన మే డే ఉత్సవాల్లో ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్‌తో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, మే డే శుభాకాంక్షలు తెలియజేశారు. సంపద సృష్టికి మూలమైన కార్మికుల క్షేమం, సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. పరిశ్రమల్లో పనిచేసే కార్మికుల భద్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. రాష్ట్రంలోని నాలుగు ఈఎస్ఐ ఆసుపత్రులను మరింత బలోపేతం చేస్తున్నామన్నారు. ముఖ్యంగా కార్మికుల ఆరోగ్య భద్రత, కాలుష్య నివారణపై ప్రత్యేక దృష్టి పెట్టామని, దీనిలో భాగంగా ఫ్యాక్టరీల్లో భద్రతా ప్రమాణాలపై థర్డ్ పార్టీతో ఆడిట్ చేయిస్తున్నామని తెలిపారు. ఇబ్రహీంపట్నం థర్మల్ విద్యుత్ ప్లాంట్ (వీటీపీఎస్) కాలుష్యం నియంత్రణతో పాటు ప్లాంట్ నుంచి విడుదలయ్యే కాలుష్య కారకాలను తగ్గించడానికి రూ.600 కోట్లతో ప్రణాళికలు రూపొందించామన్నారు.

**వీటీపీఎస్ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి**

వీటీపీఎస్ కార్మికుల సమస్యల పరిష్కారానికి కూడా కృషిచేస్తామని మంత్రి భరోసా ఇచ్చారు. కార్మికుల సమస్యలపై స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్‌తో కలిసి రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ దృష్టి తీసుకెళతామన్నారు. గతంలో ఇదే పరిశ్రమలో నాలుగు వేల మందికిపైగా కార్మికులను రెగ్యులైజ్ చేసిన ఘనత సీఎం చంద్రబాబునాయుడిదేనన్నారు. కార్మికుల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా సీఎం చంద్రబాబు పాలన సాగిస్తున్నారన్నారు.

**'ఉచిత ఇసుక'తో భవన కార్మికులకు ఆర్థిక భద్రత**

గత జగన్ ప్రభుత్వ అసమర్థ కారణంగా ఎన్నో పరిశ్రమలు రాష్ట్రం నుంచి తరలిపోయాయని మంత్రి సవిత ఆవేదన వ్యక్తంచేశారు. ఇష్టారాజ్యంగా అప్పులు చేయడంతో, రాష్ట్రం ఆర్థిక నష్టాల్లో కూరుకుపోయిందన్నారు. సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పరిశ్రమల స్థాపనకు అధిక ప్రాధాన్యమిస్తోందన్నారు. ముఖ్యం భవన నిర్మాణ రంగంపై ప్రత్యేక దృష్టిసారించి, ఉచిత ఇసుక అందజేస్తున్నామన్నారు.

**పెన్షన్ల పంపిణీ....**

అనంతరం పట్టణంలోని గొల్లపూడి లో మంత్రి సవిత, ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లను పంపిణీ చేశారు. గొల్లపూడి కరకట్టకు ఇరువైపులా ఉన్న లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పెన్షన్లు అందజేశారు. ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ... తమది కార్మిక పక్షపాతి ప్రభుత్వమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజక వర్గ ఇన్చార్జి గాంధీ, ఇతర కూటమి నేతలు, భారీ సంఖ్యలో వీటీపీఎస్, ఇతర కార్మికులు పాల్గొన్నారు.

# కార్మికులకు ఎప్పుడూ అండగా ఉంటాం

## •కార్మికుల ప్రయోజనాలు కాపాడే టీఎన్టీయూసి

## •టీఎన్టీయూసి ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు




రాజమహేంద్రవరం (చైతన్యరథం): కార్మికులకు ఎప్పుడూ అండగా ఉంటామని, వారికి ఎలాంటి కష్టం వచ్చినా ఆదుకుంటామని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) హామీ ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ కార్మిక పక్షపాతి అని, కార్మికుల ప్రయోజనాల కోసం టీఎన్టీయూసి నిరంతరం కృషి చేస్తుందని ఆయన అన్నారు. మేడేను పురస్కరించుకుని టీఎన్టీయూసి ఆధ్వర్యంలో కంబాల చెరువు మదర్ థెరిసా పార్కు వద్ద గురువారం మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ తదితరులు హాజరయ్యారు. టీఎన్టీయూసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వర్రే శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ మేడే వేడుకల కోసం మూడు రోజులుగా వర్రే శ్రీనివాసరావు, టిఎన్టీయూసి జిల్లా మాజీ అధ్యక్షులు నక్కా చిట్టిబాబు, టిఎన్టీయూసి నగర అధ్యక్షుడు నల్లం శ్రీను, బాక్సు ప్రసాద్, బట్లంకి ప్రకాష్ ఈ కార్యక్రమం విజయవంతంగా జరగడానికి చేసిన కృషి ఇప్పుడు కనిపిస్తోందని అభినందనలు తెలిపారు. దేశాభివృద్ధిలో కార్మికులది కీలక పాత్ర అని అందుకే కూటమి ప్రభుత్వం వారి సంక్షేమానికి కృషి చేస్తోందని ఆయన అన్నారు. కార్మికుల చెమటతో పరిశ్రమలు నడుస్తాయని దేశాభివృద్ధిలో కార్మికులు కీలక పాత్ర పోషిస్తున్నారని ఆయన చెప్పారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో కార్మికులు నష్టపోయారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు విమర్శించారు. కార్మికుల సమస్యలను కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ దృష్టికి తీసుకు వెళ్లి పరిష్కరించాలని కోరినట్లు చెప్పారు. పేపరుమిల్లులో టీఎన్టీయూసి జెండా ఎగురవేద్దామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు పిలుపునిచ్చారు. గ్యాస్ ఏజెన్సీ కార్మికులకు మంచి అగ్రిమెంటు చేయించామని ఆయన అన్నారు. రెండేళ్ల క్రితం మేడే నాడు తనను, తన తండ్రిని వైసీపీ నాయకులు అన్యాయంగా అరెస్టు చేసి జైలుకు పంపారని, కార్మికుల స్ఫూర్తితో పోరాడి బయటకు వచ్చామని ఆయన గుర్తు చేశారు. కార్మికుల,ప్రజల అండతో ఇప్పుడు ఎమ్మెల్యేగా అవకాశం ఇచ్చారని ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అందుకే కార్మికులకు ఎప్పుడూ అవసరం వచ్చినా ఆదుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. కార్మికుల ప్రతి సమస్య పరిష్కరిస్తామని ఆయన అన్నారు. కార్మికుల మంచి కోసం టీడీపీ ఆలోచిస్తుందని, పని చేస్తుందని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు స్పష్టం చేశారు. మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ కార్మికుల పక్షపాతి అని అన్నారు. పేపరుమిల్లు పరంపర కార్మికులకు న్యాయం చేశామని ఆయన చెప్పారు. తన కుమారుడు ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు కార్మికులకోసం నిరంతరం పని చేస్తున్నారని, ఎంతో మందికి గుప్త దానాలు చేస్తున్నారని చెప్పారు. టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ మాట్లాడుతూ టీడీపీ అనుబంధ సంఘాలను మరింత బలోపేతం చేయాలని కోరారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ఎన్డీయే ప్రభుత్వం ముఖ్యోద్దేశ్యం

## •ఫించన్ల పింపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపి కేశినేని శివనాథ్



విజయవాడ (చైతన్యరథం): ప్రతిపక్షంలో వున్నప్పుడు సమస్యలపై ఏవిధంగా పోరాడామో... అధికారంలో వచ్చిన తర్వాత ఆ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నామని, ప్రజా సమస్యలు పరిష్కరించటం ఎన్డీయే కూటమి ప్రభుత్వ ముఖ్య ఉద్దేశ్యమని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ అన్నారు. మేడే సందర్భంగా కార్మిక సోదరులందరికీ మేడే శుభాకాంక్షలు తెలియజేశారు. గురువారం తూర్పు నియోజకవర్గం రాణి గారితోటలో 17వ, 18వ డివిజన్స్‌లో ఎన్టీఆర్ భరోసా ఫించన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి దివ్యాంగులు, వృద్ధులు, వితంతువులకు ఫించన్ సొమ్ము రూ.4 వేల రూపాయులు అందజేశారు. ప్రతి నెల ఒకటో తారీఖు ఫించన్ సొమ్ము మొత్తం అందుతుందా లేదా అనే విషయం అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో ఎంపి కేశినేని మాట్లాడుతూ... ఎన్డీయే కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా కృష్ణలంక ప్రాంతంలోని డ్రైనేజీలు, రోడ్లు, పార్కులు, స్కూల్ గ్రౌండ్స్ ఆధునీకరించే విధంగా ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. ఇటీవల వరదలు సంభవించినప్పుడు వరద నివారణకు వాల్వ్‌లు పనిచేయలేదు. ఆ సమస్య పై దృష్టి పెట్టినట్లు తెలిపారు. అలాగే రాణిగారి తోట దగ్గర వున్న హైవే క్రాస్ చేయటానికి ప్రజలు పడుతున్న ఇబ్బందిని తొలగించేందుకు నేషనల్ హైవే అధారిటీతో కలిసి సబ్ వే కానీ అండర్ పాస్ నిర్మించే విధంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ సహకారంతో పనిచేస్తామన్నారు.

# కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ



వినుకొండ (చైతన్యరథం): కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా ఎన్డీఏ ప్రభుత్వం పనిచేస్తుందని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు అన్నారు. ప్రపంచ కార్మికుల దినోత్సవం (మేడే) సందర్భంగా వినుకొండ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద టీఎన్టీయుసీ కార్యాలయంలో గురువారం ఉదయం జరిగిన మే డే వేడుకల్లో చీఫ్ విప్ జీవి ఆంజనేయులు ముఖ్యఅతిథిగా హాజరై కార్మిక సంఘం జెండా ఆవిష్కరణ చేసి కార్మికులకు మే డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల సమస్యలు పరిష్కార దిశగా సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఎన్డీఏ ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. కార్మికులకు ఇన్సూరెన్స్, వైద్య సదుపాయాలు అనేక సమస్యలను అధికమించేందుకు ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. గత వైసిపి ప్రభుత్వం కార్మికులను మోసం చేసిందని, కార్మిక హక్కులను కాలరాస్తూ కార్మిక సంక్షేమ బోర్డు నిధులను పక్కదో పట్టించి కార్మికులకు తీరని అన్యాయం చేసిందన్నారు. కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం నుండి అధికంగా నిధులు ఇచ్చి ఆదుకోవాల్సిది పోయి కార్మిక సంక్షేమ బోర్డు నిధులు కాజేసి కార్మిక కుటుంబాలకు గత వైసిపి ప్రభుత్వం తీరని అన్యాయం చేసిందన్నారు. కార్మికుల సంక్షేమానికి సీఎం చంద్రబాబు నాయుడు అనేక పథకాలు తీసుకొస్తున్నారని, ఎన్డీఏ ప్రభుత్వం కార్మికులకు అండగా ఉంటుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కన మల్లికార్జునరావు, జనసేన నాయకులు కొణిజేటి నాగ శ్రీను రాయల్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# షుగర్ ఫ్యాక్టరీ కార్మికులకు బకాయిలు అందజేసిన నక్కా ఆనందబాబు

గుంటూరు (చైతన్యరథం): మాజీమంత్రి నక్కా ఆనందబాబు క్యాంపు కార్యాలయంలో వేమూరు మండలం జంపని గ్రామంలోని ఎన్.వి.ఆర్ షుగర్ ఫ్యాక్టరీ 12 మంది ఉద్యోగులకు సంబంధించి జీతాల బకాయి ప్రావిడెంట్ ఫండ్ నిధి రూ.37.72 లక్షలు చెక్కులను గురువారం ఆనంద్‌బాబు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతులతో పాటు గ్రామాల అభివృద్ధిని కాంక్షించి ఏర్పాటు చేసిన సహకార చక్కెర ఫ్యాక్టరీ మూతపడడం తనకు ఎంతో బాధాకరమని కొన్ని కారణాల వల్ల మూతపడినప్పటికీ నిరుద్యోగ యువతకు రైతు కూలీలకు ఉపయోగపడే విధంగా మరొక కర్మాగారాన్ని ఏర్పాటు చేసే విధంగా ముఖ్యమంత్రితో సంప్రదించి ప్రధానంగా గతంలో రిటైర్ అయిన ఉద్యోగులు విఆర్ఎస్ పెట్టుకున్న ఉద్యోగులు వారికి సంబంధించిన జీతాల బకాయిలు చెల్లింపుకు తన వంతు సహకరిస్తానన్నారు. తాను ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఆగిపోయిన ఫ్యాక్టరీని తిరిగి తెరిపించడానికి కృషి చేశానన్న విషయాన్ని గుర్తు చేశారు. 2014లో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఉండగా ఉద్యోగుల వీఆర్ఎస్‌కు ఆమోదం తెలపడంతో పాటు వారికి ఆర్థికపరంగా ఆదుకునేందుకు రూ.200 కోట్ల నిధులను సమకూర్చడం జరిగిందని అదే సమయంలో ఎన్నికల నోటిఫికేషన్ రావడం వల్ల ఆ నిధులు పంపిణీ చేయడానికి ఆటంకం ఏర్పడిందన్నారు. సంబంధించిన నిధులను జగన్ ప్రభుత్వం వాడుకోవడం జరిగిందని కంటి తుడుపు చర్యగా కొద్ది మొత్తంలో నిధులు అందించి చేతులు తెలుపుతున్నారని విమర్శించారు. 11 కోట్ల రూపాయల జీతాల బకాయిలు ఉండగా ఫేస్ వన్ ద్వారా 12 మంది ఉద్యోగులకు మే డే సందర్భంగా జీతం మరియు ప్రావిడెంట్ ఫండ్ నిధులు 37.72 లక్షలు పంపిణీ చేస్తున్నామని మిగతా వారికి సంబంధించిన బకాయిలను త్వరలో అందించేందుకు కృషి చేస్తానన్నారు కార్యక్రమంలో లిక్విడేటర్ చంద్రకుమార్, ఫ్యాక్టరీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.




# వచ్చే మార్చికల్లా గుడివాడలో ఫ్లైఓవర్ నిర్మాణం పూర్తి



గుడివాడ (చైతన్యరథం): గుడివాడకు కీలకమైన రైల్వే గేట్లపై ఫ్లే ఓవర్ నిర్మాణ పనులు వచ్చే ఏడాది మార్చి కల్లా పూర్తి చేసి ప్రజలకు అంకితం ఇస్తామని మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలసౌరి తెలిపారు. పట్టణంలో రైల్వే గేట్లపై నిర్మితమవుతున్న ఫ్లేవర్ నిర్మాణ పనులను ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, కూటమి నేతలతో కలిసి ఎంపీ బాలసౌరి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా నేషనల్ హైవే అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులు ఫ్లై ఓవర్ నిర్మాణ పనుల పురోగతిని వివరించారు. ఫ్లే ఓవర్ నిర్మాణ పనులకు సమస్యలు ఎదురైతే, తన దృష్టికి తీసుకురావాలని అధికారులకు ఎంపీ సూచించారు. నిర్మాణ పనుల్లో అలసత్వం వస్తే సహించేది లేదని అధికారులకు ఆయన స్పష్టం చేశారు. అనంతరం ఎంపీ వల్లభనేని బాలసౌరి మీడియాతో మాట్లాడారు.... సంతృప్తికరంగ ఫ్లై ఓవర్ నిర్మాణ పనులు జరుగుతున్నాయని, ఇప్పటివరకు 60% పైగా నిర్మాణం పూర్తయినట్లు తెలిపారు. గుడివాడలోని రెండు రైల్వే గేట్లపై ఫ్లై ఓవర్ నిర్మాణం చాలా ముఖ్యమైందని, రోజుకు వందసార్లకు పైగా గేట్లు పడడంతో ప్రజలు పడే ఇబ్బందులు తనకు తెలుసని ఎంపీ అన్నారు. ప్రజల సమస్యలను పార్లమెంట్లో ప్రస్తావించి... కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి దృష్టికి ప్రజల ఇబ్బందులు తీసుకెళ్లి సాధించిన 330 కోట్ల కేంద్ర నిధులతో భూ సేకరణతో సహా ఫ్లై ఓవర్ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. ఫ్లై ఓవర్ నిర్మాణానికి ఒకటి రెండు చోట్ల అడ్డంకిగా ఉన్న భూ సేకరణ సమస్యలను అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానన్నారు. ప్రధానంగా రైల్వే గేట్ల వద్ద నిర్మాణాలకు అనుమతుల మంజూరు కూడా త్వరలో పూర్తి కావస్తుందన్నారు. రానున్న పది మాసాలలోపు నిర్మాణ పనులు పూర్తి అవుతాయని, అనంతరం అండర్ పాస్ పనులు కూడా త్వరగతిన మొదలుపెడతామని ప్రజలకు ఎంపీ బాలసౌరి భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ.... గుడివాడ ప్రజల చిరకాల సమస్యలను పరిష్కరించిన ఎంపీ బాలశౌరికు ప్రజల తరపున ధన్యవాదాలు తెలియజేశారు. ఫ్లై ఓవర్ నిర్మాణంపై ప్రత్యేక దృష్టి పెట్టిన ఎంపీ, నిర్మాణ పనులకు ఎదురవుతున్న అడ్డంకులను పరిష్కరించేందుకు ఎంతో కృషి చేస్తున్నారని కొనియాడారు.

## గుంటూరులో మేయర్ మార్క్ అభివృద్ధి కనిపించాలి : కేంద్ర మంత్రి పెమ్మసాని సూచన

గుంటూరు (చైతన్యరథం): "నగరాభివృద్ధిలో రాబోయే 10 నెలలు చాలా ముఖ్యమైన కాలం. ఈ 10 నెలల్లో మేయర్ మార్కు అభివృద్ధితో గుంటూరు నగరం సర్వాంగ సుందరంగా మారాలి." అని గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. కేంద్ర సహాయ మంత్రి పెమ్మసానిని మేయర్ కోవెలమూడి రవీంద్రబాబు గురువారం మర్యాదపూర్వకంగా గురువారం కలిశారు. ఈ సందర్భంగా పెమ్మసాని మాట్లాడుతూ నగరపాలక సంస్థ పరిధిలో పారిశుధ్య నిర్వహణ, పలు అభివృద్ధి పనుల పై ఇరువురూ చర్చించారు. బొంగరాల బీడు, నార్ల ఆడిటోరియం, నల్లపాడు చెరువు, పీ.వీ.కే నాయుడు కూరగాయల మార్కెట్ అభివృద్ధి, గుంటూరులోని రైల్వే వంతెనల నిర్మాణాలలో జి.ఎం.సి సంబంధిత పనులు పూర్తయ్యేలా చూడాలని ఈ సందర్భంగా మేయర్ నానికి పెమ్మసాని సూచించారు. అలాగే గోరంట్ల మంచినీటి సరఫరా పనులు, మానస సరోవరం పి. పి. పి.మోడ్‌లో అభివృద్ధి, ఇప్పటివరకు జరిగిన రోడ్ల నిర్మాణాలలో నాణ్యతా ప్రమాణాలు వంటి అనేక అంశాలపై మేయర్ మార్క్ అభివృద్ధి రాబోయే 10 నెలల్లో కనపడాలని సూచించారు. నగరాభివృద్ధిపై దృష్టి పెట్టి అద్భుత ఫలితాలు సాధించేలా మేయర్ పదవికి బ్రాండ్ ఇమేజ్‌ను పెంచేలా పనులు జరగాలని అన్నారు. అనంతరం రవీంద్ర బాబు మాట్లాడుతూ నగరాభివృద్ధి నిమిత్తం కార్పొరేషన్ లో పెండింగ్ ఉన్న సమస్యలను త్వరితగతిన పూర్తి చేస్తామని, అవసరమైతే రాష్ట్ర ప్రభుత్వ సహకారాన్ని కూడా తీసుకుంటామని చెప్పారు.

# రాష్ట్రంలో పండుగ వాతావరణంలో పింఛన్ల పంపిణీ

●లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పంపిణీ చేసిన ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



నందిగామ (చైతన్యరథం): రాష్ట్రవ్యాప్తంగా పింఛన్ల పంపిణీ పండుగ మొదలైంది. ఒకటో తేదీ రావడంతో మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి, మున్సిపల్ కమిషనర్ రమణబాబు, నియోజకవర్గ పరిశీలకులు బచ్చుల సుబ్రహ్మణ్యం బోస్ మరియు సచివాలయ సిబ్బందితో కలసి లబ్ధిదారుల ఇంటింటికీ వెళ్లి ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పింఛన్లు పంపిణీ చేశారు. నందిగామ పట్టణం రెండవ వార్డు మార్కెట్ యార్డు సమీపంలో అర్హులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... "రాష్ట్రంలో పేదలు ఉండకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వానికి ఇబ్బందులు ఉన్నా సరే సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా ఒక్కొక్కటిని అమలు చేసుకుంటూ వస్తున్నామన్నారు. దేశంలోనే అత్యధిక పింఛన్లను మన ఆంధ్రప్రదేశ్లో ఇస్తున్నాం అని గుర్తు చేసారు. అదే విధంగ్గా వితంతువులైన మహిళలకు సకాలంలో పింఛన్లను అందించే ప్రభుత్వం ఈ కూటమి ప్రభుత్వం అన్నారు. గతంలో ఈ పరిస్థితి లేదని, పింఛన్ల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. కానీ నేడు కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో ప్రభుత్వ సేవలు అందరికీ అందిస్తున్నాం" అని తెలిపారు.

# అర్హులందరికీ పింఛన్లు ఇస్తాం : యార్లగడ్డ



గన్నవరం (చైతన్యరథం): రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి కులమత రాజకీయాలకతీతంగా సామాజిక పింఛన్లు అందజేస్తామని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు హామీ ఇచ్చారు. విజయవాడ రూరల్ మండలం, రామవరప్పాడు గ్రామంలో గురువారం ఉదయం పింఛన్ లు పంపిణీ కార్యక్రమంలో యార్లగడ్డ పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు వెళ్లిన యార్లగడ్డ వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానికులు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన ఆయన నిర్దిష్ట గడువులోగా వాటిని పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ప్రభుత్వం పేదల పక్షపాతి అని అధికారంలోకి వచ్చిన వెంటనే పింఛన్ల సొమ్మును పెంచిన సంగతి గుర్తు చేశారు. రాష్ట్ర అభివృద్ధికి ఎంతో అనుభవం ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారని ప్రజలందరూ ఆయనకు అండగా ఉండాలని యార్లగడ్డ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కొల్లా ఆనంద్, గ్రామ సర్పంచ్ వరి శ్రీదేవి, నబిగాని కొండ, సాంబు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# రాజధాని పునర్నిర్మాణ కార్యక్రమం విజయవంతం కావాలని పాదయాత్ర



గుంటూరు (చైతన్యరథం): అమరావతి రాజధాని పునర్నిర్మాణ కార్యక్రమం దిగ్విజయంగా జరగాలని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు శేఖర్ చేపట్టిన పాదయాత్ర విజయంగా పూర్తి కావాలని ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డేగల ప్రభాకర్ పేర్కొన్నారు. పాదయాత్రలో భాగంగా గోరంట్లలోని శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి 1001 కొబ్బరికాయలు కొట్టారు. ఈ సందర్భంగా చైర్మన్ డేగల ప్రభాకర్ మాట్లాడుతూ... మండుటెండలో ఎండను సైతం లెక్కచేయకుండా గుంటూరు నుంచి అమరావతి రాజధాని వరకు శేఖర్ పాదయాత్రకు పూనుకున్నారని పేర్కొన్నారు. రాజధానిలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో జరిగే రాజధాని పునర్నిర్మాణ కార్యక్రమానికి వస్తున్న ప్రధాని నరేంద్ర మోడీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రజల కలల రాజధాని అమరావతి ప్రపంచంలోనే అద్భుతంగా తయారవుతుందని ప్రభాకర్ పేర్కొన్నారు.

## లబ్ధిదారులకు పింఛన్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు



ఒంగోలు (చైతన్యరథం) : నగరంలోని 47వ డివిజన్‌లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమంలో ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్‌రావు స్వయంగా పాల్గొని లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్బంగా జనార్దన్ మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం, చంద్రబాబు నాయకత్వంలో పెంచిన ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ఉదయం 7 గంటల నుండే పంపిణీ చేశామన్నారు. వృద్ధాప్య, వితంతు పింఛన్‌ధారులకు రూ.4వేలు, వికలాంగులకు రూ.6వేలు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, కూటమి నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## దేశంలోనే అతిపెద్ద సంక్షేమ పథకం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

**● ఇంటింటికి వెళ్లి పెన్షన్లు పంపిణీ చేసిన ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్**



ఉదయగిరి (చైతన్యరథం): జలదంకి మండలం జమ్మలపాలెంలో గురువారం ఉదయం ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఇంటింటికి వెళ్లి పెన్షన్ లబ్ధిదారులకు మే నెల పెన్షన్ నగదు అందజేశారు. గ్రామంలోని ఎస్సీ కాలనీ, మిక్సిడ్ కాలనీలో ఎమ్మెల్యే పర్యటించి లబ్ధిదారులకు పింఛన్లు నగదు అందజేశారు. ఈ సందర్భంగా కొత్తగా పింఛన్లు అందుకున్న వృద్ధులు, వితంతువులు ఎమ్మెల్యేకు అభినందనలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే సురేష్ మాట్లాడుతూ... భారత దేశంలోనే అతిపెద్ద సంక్షేమ పథకం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకమని పేర్కొన్నారు. గత వైసిపి ప్రభుత్వ ఐదేళ్ల కాలంలో రెండో ఏడాది రూ.250 పెంచి ప్రతీ ఏడాది రూ.250 పెంచుకుంటూ నాలుగేళ్లలో వెయ్యి రూపాయలు పెంచి రూ.3000 చేశారని అదే సంక్షేమ సారథి ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి పీఠం ఎక్కిన వెంటనే ఏకంగా వెయ్యి రూపాయలు పెంచి మూడు వేల రూపాయలను నాలుగు వేలకు చేసి అదేవిధంగా దివ్యాంగులకు గత ప్రభుత్వం రూ.3000 ఇస్తుండగా కూటమి ప్రభుత్వం 100శాతం పెంచి రూ.6000 చేసిందన్నారు. ఇంత నగదు పెన్షన్ రూపంలో లక్షలాది మందికి నెలవారి పంపిణీ చేయడం దేశంలోనే ఆంధ్రప్రదేశ్ పేదలకు అందడం గర్వకారణమన్నారు. ప్రతి ఒక్క అర్హుడికి పార్టీలకతీతంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ అందుతుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే జమ్మలపాలెం ప్రజలకు హామీ ఇచ్చారు. అదేవిధంగా గ్రామంలో ప్రతి ఒక్క సమస్యను పరిష్కరిస్తానన్నారు.

## మహిళల ఆర్థిక స్వావలంబనతోనే రాష్ట్రాభివృద్ధిసాధ్యం

**●వడమాలపేటలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ తరగతులను ప్రారంభించిన నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్**



నగిరి (చైతన్యరథం): వడమాలపేట మండలం కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణా తరగతులను నగరి శాసనసభ్యులు గాలి భాను ప్రకాష్ గురువారం ప్రారంభించారు. ఉదయం వడమాలపేట ఉచిత కుట్టు మిషన్ శిక్షణ తరగతుల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఆయనకు స్ధానిక మండల నాయకులు, అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం మహిళల కోసం ఏర్పాటు చేసిన కుట్టు మిషను శిక్షణ తరగతులను మండల నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... సీఎం నారా చంద్రబాబునాయుడు విజనరీ నాయకత్వం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.

# ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో పెన్షన్ అందజేత

**●లబ్ధిదారుడికి నేరుగా అందజేసిన నెల్లూరు టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు**



నెల్లూరు (చైతన్యరథం): ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో చికిత్స పొందుతున్న నెల్లూరు నగరానికి చెందిన వేలూరు రమణయ్యకి బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు, టీడీపీ యువనాయకుడు గణేష్ కుమార్, సచివాలయం సిబ్బంది సర్వజన ఆస్పత్రికి వెళ్లి లబ్ధిదారుడికి పెన్షన్ నగదును అందదజేశారు. ఆస్పత్రిలో చికిత్స తీసుకుంటున్న లబ్ధిదారుడు వేలూరు రమణయ్యను పరామర్శించిన టీడీపీ నేతలు... ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. వాలంటీర్లతో పనిలేకుండానే ప్రతి నెలా మొదటి రోజునే అర్హులైనందరికి పెన్షన్ అందించడం జరుగుతుందని, సచివాలయ సిబ్బందిని ఉపయోగించి ఒకే రోజులో రాష్ట్రవ్యాప్తంగా పెన్షన్ అందించడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సెక్రెటరీ గుడిపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అమరావతి ప్రధాని మోదీ సభను విజయవంతం చేయండి : ముక్కు

కనిగిరి (చైతన్యరథం): అమరావతిలో శుక్రవారం జరిగే ప్రధాని నరేంద్రమోదీ బహిరంగ సభకు టీడీపీ శ్రేణులు పెద్దఎత్తున తరలి రావాలని ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు సీఎం చంద్రబాబు సారథ్యంలో ప్రజా రాజధాని అమరావతి పనులు పునఃప్రారంభం కానున్నాయి. ఈ పనులను మోదీ చేతులమీదుగా ప్రార ంభించనున్నట్లు డాక్టర్ ఉగ్ర తెలిపారు. కనిగిరి నియోజకవర్గంలోని మారుమూల గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, శ్రేణులు తరలిరావటంతో పాటు ప్రజలను వెంట పెట్టుకుని రావాలని కోరారు. రాష్ట్రంలోనే కనిగిరి ప్రాంతం నుంచి సభకు తరలివచ్చారనే పేరును తీసుకు రావాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. తెలుగుమహిళలు ప్రధాని సభకు తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు.

## దుర్గమ్మ ఆశీస్సులతో అమరావతి పునర్ నిర్మాణ పనులు విజయవంతం కావాలి

**●విజయవాడ దుర్గమ్మను దర్శించుకున్న ఎన్టీఆర్ తనయుడు రామకృష్ణ**

విజయవాడ (చైతన్యరథం): కనకదుర్గమ్మ అమ్మవారి ఆశీస్సులతో అమరావతి పునః నిర్మాణ పనులు విజయవంతం కావాలని, అమరావతి పునః ప్రారంభ పనులకు శుక్రవారం ప్రధానమంత్రి నరేంద్రమోదీ శంకుస్థాపన చేయనున్నారని, ఏపీలో ప్రధాని మోదీ పర్యటన విజయవంతం కావాలని దివంగత సీఎం, టిడిపి వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) తనయుడు రామకృష్ణ ఆకాంక్షించారు. అమరావతి పున: ప్రారంభ పనుల శంకుస్థాపనలో పాల్గొనేందుకు గురువారం విజయవాడ వచ్చిన రామకృష్ణ రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తితో కలిసి విజయవాడ దుర్గమ్మను దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు రామకృష్ణకు అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం వేదాశీర్వచనం చేసి అమ్మవారి తీర్థప్రసాదాలను అందించి అమ్మవారి శేషవస్త్రాలతో రామకృష్ణను సత్కరించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ.. ప్రజారాజధారి అమరావతి పునఃనిర్మాణ పనులకు మోదీ శు క్రవారం అమరావతికి వస్తున్నారని, ఆయన పర్యటన విజయంతం కావాలని అమ్మవారిని కోరుకున్నానన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వ హయాంలో రాజధాని నిర్మాణం పూర్తి కావాలని, ఏపీ ప్రజల జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు పూర్తి కావాలని, తద్వారా ఏపీ అన్నపూర్ణగా రూపుదిద్దుకోవాలని, సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో రాష్ట్రం అన్నిరంగాల్లో అభివృద్ధి సాధించాలన్నారు. తెలుగుదేశం పార్టీ, తమ తండ్రి ఎన్టీఆర్ ఆశయాల సాధనకు సీఎం చంద్రబాబు నిరంతరం కృషి చేస్తున్నారని, ఆయన నాయకత్వంలో ఏపీ అన్నివిధాలా అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. స్వర్ణాంధ్రగా ఏపీ రూపుద్దికోవాలని, స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కలలు సాకారం కావాలని, ప్రజాశీస్సులతో స్వర్ణాంధ్ర-2047 ద్వారా లక్ష్యాన్ని సాధించాలని రామకృష్ణ ఆకాంక్షించారు. కార్యక్రమంలో రామకృష్ణ వెంట రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి, వీరమాచనేని శివప్రసాద్, వల్లూరు కిరణ్ తదితరులు ఉన్నారు.



## కులగణనతో బీసీ వర్గాలకు న్యాయం... కులగణన చేపట్టాలన్న కేంద్ర నిర్ణయం హర్షణీయం : వీరంకి గురుమూర్తి



విజయవాడ (చైతన్యరథం): కులగణనతో బీసీ వర్గాలకు న్యాయం జరుగుతుందని రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకటగురుమూర్తి అభిప్రాయపడ్డారు. దేశంలో త్వరలో మొదలయ్యే జనాభా లెక్కల సేకరణతోపాటు కులగణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకోవటం, ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన బుధవారం జరిగిన రాజకీయ వ్యవహారాల క్యాబినెట్ కమిటీ (సీసీపీఏ) సమావేశం దీనికి ఆమోదముద్ర వేయడం హర్షణీయమని పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం ఆయన ఓ ప్రకటన విడుదల చేస్తూ కేంద్రం తీసుకున్న నిర్ణయంపట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం చేపట్టనున్న కులగణనతో బీసీ వర్గాలకు న్యాయం జరుగనుందన్నారు.

దేశవ్యాప్తంగా జనాభా లెక్కలు తీయబోతున్నారని, స్వాతంత్ర్య వచ్చిన తర్వాత ఆరుసార్లు తీసిన జనాభా గణనలో కులాల వారీగా లెక్కలు తీయలేదని, కానీ, ఈసారి కులాల వారీగా జనాబా లెక్కలు వేసేందుకు నిర్ణయం తీసుకోవటం ముదావహమన్నారు.

కులగణన చేపట్టం ద్వారా బీసీ వర్గాలకు సంక్షేమ పథకాల అమలులో, రిజర్వేషన్ల అమలులో, విద్యాపరంగా న్యాయం జరుగనుందన్నారు.

కులగణనపై ఎంతోమంది ఎన్నోపోరాటాలు చేసినా గత ప్రభుత్వాలు పట్టించుకోలేదని, ఈ క్రమంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం కులగణన చేసేందుకు ఆమోదించటం సంతోషదాయకమని, ఇది చారిత్రాత్మక నిర్ణయమని గురుమూర్తి కొనియడారు.

బీసీల జనాభా లెక్కపై సరైన సమాచారం అందుబాటులో లేకపోవడంతో బీసీలకు రాజకీయ, ఆర్థిక, ఉద్యోగ తదితర అనేక అంశాల్లో అన్యాయం జరుగుతోందని, సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నప్పటికీ ఆయా వర్గాలు ఇంకా వెనకబడే ఉంటున్నాయని, జనగణన జరిగితేనే బీసీ వర్గాలకు సంక్షేమ ఫలాలతోపాటు అన్ని ప్రయోజనాలు సమకూరుతాయని, తద్వారా బీసీ వర్గాలు అభివృద్ధి చెందే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. త్వరలోనే ఈ నిర్ణయం ఆచరణలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వాలు ఇప్పటివరకు కులగణనను వ్యతిరేకిస్తూ వచ్చాయన్నారు. స్వాతంత్ర్యానంతరం ఏ జనగణనలోనూ కులగణన చేయలేదన్నారు. కులగణనపై కేంద్ర నిర్ణయం చరిత్రాత్మక అడుగుగా నిలిచిపోతుందని, సమాజంలో అన్ని వర్గాల హక్కుల పరిరక్షణకు ప్రభుత్వ కట్టుబాటును ఇది సూచిస్తోందని పేర్కొన్నారు. కులగణనపై నిర్ణయం తీసుకున్న కేంద్ర ప్రభుత్వానికి ఈ సందర్భంగా రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి ధన్యవాదాలు తెలిపారు.

# రాయలసీమ జిల్లాల్లో అకాల వర్షాలు.. దెబ్బతిన్న పంటలు



అమరావతి (చైతన్యరథం): ఉమ్మడి అనంతపురం, చిత్తూరు జిల్లాలు మినహా రాష్ట్ర వ్యాప్తంగా మే నెలలో సాధారణం కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదవుతాయని వాతావరణశాఖ తెలిపింది. వర్షాలు కూడా సాధారణం కంటే ఎక్కువగానే ఉంటాయని అంచనా వేస్తోంది. ఉత్తర కోస్తా మీదుగా ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. దీని ప్రభావంతో రాబోయే నాలుగు రోజుల్లో కోస్తాంధ్రలో ఆకాశం మేఘావృతమై, అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురవొచ్చని ఐఎండీ తెలిపింది. గురు, శుక్రవారాల్లో కొన్ని ప్రాంతాల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు 40 నుంచి 42 డిగ్రీల మధ్యలో నమోదవుతాయని అంచనా వేసింది.

**ఈదురుగాలులతో వర్షం:** పశ్చిమ ప్రకాశం ప్రాంతంలో అకాల వర్షాలు ప్రజలను బెంబేలెత్తించాయి. గిద్దలూరు నియోజకవర్గంలో గురువారం మధ్యాహ్నం నుంచి భారీ వర్షాలతో పాటు ఈదురు గాలులు ప్రజలను వణికించాయి. రాచర్ల, గిద్దలూరు, కొమరోలు ప్రాంతాలలో బలమైన ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. గిద్దలూరు, కొమరోలు ప్రాంతాలలో ఈదురుగాలు వల్ల భారీ వృక్షాలు నేలకొరిగాయి. గిద్దలూరు పట్టణంలోని కొప్పువారి వీధిలో విద్యుత్ స్తంభం నేలకొరిగాయి. దీంతో పలు ప్రాంతాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. గిద్దలూరు- కడప రాష్ట్రీయ రహదారిపై భారీ వృక్షం నేలకొరగగా రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అర్ధవీడు మండలం పాపినేనిపల్లె గ్రామంలో కొబ్బరి చెట్టుపై పిడుగు పడటంతో చెట్టుపై మంటలు చెలరేగాయి. పిడుగు పడ్డ సమయంలో అక్కడ ప్రజలు ఎవరూ లేకపోవడం వల్ల ప్రాణాపాయం తప్పటంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. కొమరోలు మండలం, చింతలపల్లి గ్రామంలో ఓ ఇంటిపై రేకులు గాలికి ఎగిరిపోయాయి. ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని స్థానికులు తెలిపారు. దాదాపు గంటకు పైగా వర్షం దంచి కొట్టడంతో ప్రజలు అవస్థలు పడ్డారు. విద్యుత్ సరఫరా పునరుద్ధరించేందుకు మరింత సమయం పట్టే అవకాశం ఉందని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు.

**అప్రమత్తంగా ఉండాలి:** పార్వతీపురం జిల్లాలో మూడు రోజుల పాటు భారీ గాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో యంత్రాంగం, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టరు శ్యామ్‌ప్రసాద్ సూచించారు. బుధవారం జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్? నిర్వహించారు. వర్షాలతో పాటు 60 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశముందన్నారు. తాగునీరు కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆకస్మికంగా వరదలు వచ్చే అవకాశమున్నందున లోతట్టు, నదీ పరివాహక ప్రాంతాల్లో నివసిస్తున్న వారు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పారిశుద్ధ్యం, వైద్యారోగ్య, రెవెన్యూ, విపత్తుల శాఖల సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. 263 మి.మీ వర్షపాతం నమోదు: బుధవారం తెల్లవారుజామున అన్ని మండలాల్లో వర్షం కురిసింది. జిల్లావ్యాప్తంగా 263 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. పార్వతీపురంలో అత్యధికంగా 46.2 మి.మీ.. తర్వాత సీతానగరంలో 37.8 మి.మీ.. అత్యల్పంగా వీరఘట్టంలో 6.8 మి.మీ నమోదైంది. మిగిలిన అన్ని మండలాల్లో భారీ నుంచి సాధారణ వర్షాలు కురిశాయి.



# పేదల మొహాల్లో ఆనందం చూడాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయం : ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి




పుట్టపర్తి (చైతన్యరథం) : పేదల మొహాల్లో చిరునవ్వు చూడాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆశయమని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి మున్సిపల్ పరిధిలోని ఎస్పీఐ రోడ్డు బిఎస్ఎన్ఎల్ కాలనీ వీధిలో గురువారం పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి హాజరైన సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మూడు వేల రూపాయలు ఉన్న పెన్షన్ ను ఒకేసారి 1000 లకు పెంచి నెలకు మొత్తం రూ.4000 లు అందజేస్తోందని తెలిపారు. ఒకే రోజు 65 లక్షల కుటుంబాలకు రాష్ట్రవ్యాప్తంగా రూ.4400 కోట్లు పింఛన్లు మంజూరు చేసి గ్రామాల్లో ఒక పండుగ వాతావరణం నెలకొనే విధంగా ప్రభుత్వం ప్రతినెల 1న చర్యలు తీసుకుందని చెప్పారు. కుల మతాలకు పార్టీల కచ్చితంగా పేదలకు పెన్షన్లు మంజూరు చేసి ఇది మంచి ప్రభుత్వమని సగర్వంగా ప్రజల ముందుకు పోతున్నామని తెలిపారు. పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. ప్రభుత్వానికి ఎన్ని ఇబ్బందులు ఉన్నా పేదల సంక్షేమానికి పెద్దపీట వేసిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో కొనసాగుతున్న కూటమి ప్రభుత్వానికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అంతకుముందు బిజెపి కూటమి నాయకులు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డికి పుష్పగుచ్ఛం అందించి శాలువతో సత్కరించి సన్మానం చేశారు. అనంతరం కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. పుట్టపర్తి చిత్రావతి సుందరీకరణ పనులపై మున్సిపల్ కమిషనర్ ప్రహ్లాద, ఇరిగేషన్ ఎస్ ఈ విశ్వనాథ్‌రెడ్డి, జిల్లా టూరిజం అధికారి నరసయ్య, కాకినాడకు చెందిన ఆర్కిటెక్ ఇంజనీర్ గణేష్, పుట్టపర్తి తహసీల్దార్ కళ్యాణ్, ఆర్ డబ్ల్యు ఎస్ అధికారులతో కలిసి చిత్రావతి రోడ్డు హారతి ఘాట్ తదితర ప్రాంతాలను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పరిశీలించి తగు సూచనలు చేశారు.

# అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకుంటాం : మంత్రి బీసీ





కర్నూలు (చైతన్యరథం): అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు రాష్ట్ర రోడ్ల భవనాలు పెట్టుబడులు మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి భరోసా ఇచ్చారు. జిల్లాలోని బనగానపల్లె నియోజకవర్గంలో అకాల వర్షాలు, గాలి వానతో చేతికొచ్చిన పంట నీట మునగడంపై మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. అకాల వర్షాలు, గాలివానతో నష్టపోయిన ప్రజలకు అండగా ఉంటామంటూ భరోసా ఇచ్చారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఏపీ పర్యటన నేపథ్యంలో అమరావతిలో ఏర్పాట్ల పర్యవేక్షణలో నిమగ్నమై ఉన్నప్పటికీ.. అకాల వర్షాలతో నష్టపోయిన రైతుల పట్ల తక్షణమే స్పందించారు మంత్రి. వెంటనే నంద్యాల జిల్లా బనగానపల్లె నియోజకవర్గం అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. అకాల వర్షాల కారణంగా జరిగిన ఆస్తి నష్టం, పంట నష్టంపై అధికారులతో చర్చించారు. నియోజకవర్గ వ్యాప్తంగా దాదాపు 500 ఎకరాల్లో వరి, 100 ఎకరాలకు పైగా జొన్న పంట నీట మునగడంపై వ్యవసాయ శాఖ అధికారులతో మాట్లాడారు. వ్యవసాయంతో పాటు హార్టికల్చర్‌కు సంబంధించిన పంట నష్టంపై కూడా త్వరితగతిన అంచనా వేయాలని వ్యవసాయ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అకాల వర్షం, గాలివానతో నియోజకవర్గ వ్యాప్తంగా విద్యుత్ తీగలు తెగి పడటంతో ఏర్పడ్డ విద్యుత్ అంతరాయాన్ని త్వరితగతిన పునరుద్ధరించాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు.

# వీరయ్య చౌదరి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే పరిటాల సునీత

- ఇటీవల దారుణహత్యకు గురైన టీడీపీ అధికార ప్రతినిధి వీరయ్య చౌదరి
- ఈ దారుణానికి పాల్పడ్డ వారికి తగిన శిక్ష తప్పదన్న సునీత



రాప్తాడు / సంతనూతలపాడు (చైతన్యరథం): వారం రోజుల క్రితం దారుణహత్యకు గురైన టీడీపీ అధికార ప్రతినిధి, మాజీ ఎంపీపీ వీరయ్య చౌదరి కుటుంబాన్ని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పరామర్శించారు. ప్రకాశం జిల్లా సంతనూతలపాడు నియోజకవర్గం నాగులుప్పలపాడు మండలం అమ్మనబ్రోలు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు ముప్పవరపు వీరయ్య చౌదరిని వారం రోజుల క్రితం కొందరు వ్యక్తులు దారుణంగా పొడిచి చంపారు. ఈనేపథ్యంలో గురువారం పరిటాల సునీత సంతనూతలపాడు ఎమ్మెల్యే బి.ఎన్.విజయకుమార్ ఇతర నాయకులతో కలసి వీరయ్య చౌదరి ఇంటికి వెళ్లారు. అక్కడ వీరయ్య చౌదరి చిత్ర పటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన సానుభూతిని తెలియజేశారు. వీరయ్య చౌదరి కుటుంబం తెలుగుదేశం పార్టీకి ఎంతో చేసిందని కచ్చితంగా ఆ కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందన్నారు. అలాగే ఈ దారుణానికి పాల్పడిన వారిని ప్రభుత్వం వదిలిపెట్టదని.. కచ్చితంగా వారికి తగిన శిక్ష పడుతుందని ఎమ్మెల్యే సునీత అన్నారు.

# అమరావతికి తరలి వెళ్లిన అనంత టీడీపీ నాయకులు



అనంతపురం (చైతన్యరథం): అమరావతి పున‌ర్నిర్మాణ సభకు అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో నుంచి పెద్ద ఎత్తున నాయకులు తరలి వెళ్లారు. అర్బన్ టీడీపీ కార్యాలయం వద్ద ఇందు కోసం ప్రత్యేకంగా బస్సులు ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో నాయకులు పెద్ద ఎత్తున అమరావతికి తరలి వెళ్లారు. ముందుగా ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు గంగారామ్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బుగ్గయ్య చౌదరి జెండా ఊపి బస్సులను ప్రారంభించారు. జై అమరావతి అంటూ టీడీపీ నాయకులు నినాదాలు చేస్తూ ఈ కార్యక్రమానికి తరలి వెళ్లారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ... ఆంధ్రుల రాజధాని అమరావతి దేశంలోనే తొలి అత్యాధునిక, సాంకేతిక నగరం కాబోతుందన్నారు. అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో ప్రపంచ ప్రఖ్యాత నగరాలకు ధీటుగా నిర్మాణం కాబోతున్న పనుల ప్రారంభోత్సవానికి తాము వెళ్లడం గర్వంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పలు కార్పొరేషన్ ల డైరెక్టర్లు పరమేశ్వర్, కొండన్న, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, బిసి సెల్ నగర అధ్యక్షుడు గోపాల్ గౌడ్, టీడీపీ నాయకులు నెట్టెం బాలకృష్ణ, నారాయణస్వామి యాదవ్, వేలూరు మారుతి నాయుడు, బండి కాశీ విశ్వనాథ్, మణికంఠ బాబు, వడ్డే వెంకటేష్, శివాజీ, కదిరప్ప తదితరులు పాల్గొన్నారు.

# ఇది తెలుగుదేశం పార్టీ విజయం : మేడా విజయశేఖర్‌రెడ్డి

ఒంటిమిట్ట ఎంపీపీ స్థానాన్ని తెలుగుదేశం పార్టీ దక్కించుకోవడం పార్టీ విజయమని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ నల్లగొండు లక్ష్మీదేవి బాధ్యత స్వీకరణ కార్యక్రమానికి ఆయన విచ్చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా టీడీపీ విజయడంకా మోగిస్తుందన్నారు.

# దాడికి కొన్ని రోజుల ముందే పహల్గాంలో ఉగ్రవాదుల పాగా

**- నాలుగు చోట్ల రెక్కీలు, పక్కా ప్రణాళికతోనే బైసరన్ లోయలో దాడి**

శ్రీనగర్: జమ్ముకశ్మీర్ లోని పహల్గాంలో పర్యాటకులపై సాయుధ ఉగ్రవాదులు కాల్పులు జరిపిన ఘటనకు సంబంధించి సంచలన విషయాలు ఒక్కక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. ఉగ్రమూకలు దాడికి పాల్పడ్డ పహల్గాంలోని బైసరన్ లోయకు కొన్ని రోజుల ముందే చేరుకుని.. పక్కా ప్రణాళికతో దాడి చేసినట్లు దర్యాప్తులో తేలింది. ఏప్రిల్ 22 ఘటన అనంతరం దర్యాప్తు బృందాలు టెర్రరిస్టులకు క్షేత్ర స్థాయిలో సహకరించిన స్థానికులను పెద్ద సంఖ్యలో అరెస్టు చేశాయి. వీరిలో ఒకరు ఈ విషయాన్ని ధ్రువీకరించారు. దర్యాప్త బృందంలో భాగమైన సీనియర్ అధికారులు ఈ విషయాన్ని వెల్లడించారు.

ఉగ్రవాదులు ఏప్రిల్ 15వ తేదీనే పహల్గాంకు చేరుకొన్నారు. ఆ తరవాత వారు నాలుగుచోట్ల రెక్కీలు నిర్వహించారు. వీటిలో బైసరన్ వ్యాలీ, అరు వ్యాలీ, స్థానిక అమ్యూ జ్‌మెంట్‌పార్క్, బేతాబ్ వ్యాలీ ఉన్నాయి. వీటిల్లో చాలాచోట్ల భద్రతా ఏర్పాట్లు ఉండటంతో వారు దాడులు చేయడానికి వెనుకంజ వేశారు. ఈ ఉగ్రవాదులకు క్షేత్రస్థాయిలో దాదాపు 20 మంది సహకరించినట్లు జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) గుర్తించింది. వీరిలో చాలామందిని ఇప్పటికే అరెస్టు చేసింది. మిగిలిన వారు నిఘా నీడలో ఉన్నారు.

మహారాష్ట్రలోని జాల్నాకు చెందిన పర్యాటకుడు ఆదర్శ్ రౌత్ ఇటీవల కాశ్మీర్ పర్యటనకు వెళ్లగా.. తాను పహల్గాం దాడికి ముందురోజు అక్కడే



ఒక అనుమానిత వ్యక్తితో మాట్లాడినట్లు వెల్లడించారు. ఎన్ఐఏ విడుదల చేసిన ఉగ్రవాదుల ఊహాచిత్రాలను చూశాక తన అనుమానం మరింత బలపడినట్లు తెలిపారు. ఇలాంటి అనుభవాన్ని పుణేలో స్థిరపడిన మలయాళ సామాజిక వేత్త కూడా వెల్లడించారు. తాము బేతాబ్ వ్యాలీలో తీసిన వీడియోలో ఇద్దరు ఉగ్రవాదులు సంచరిస్తున్నట్లు రికార్డయిందని వెల్లడించారు.

ఉగ్రవాదులకు సాయం చేసిన క్షేత్రస్థాయిలోని సానుభూతిపరులే అత్యంత కీలక పాత్రను పోషించినట్లు నిఘా సంస్థలు చెబుతున్నాయి. వీరే వారికి అవసరమైన సమాచారం, ప్రయాణ ఏర్పాట్లు చేసినట్లు గుర్తించారు. ఉగ్రదాడికి ముందు ఈ ప్రాంతంలో రెండు శాటిలైట్ ఫోన్లు వాడిన సంకేతాలను దర్యాప్తు బృందాలు గుర్తించాయి. మొత్తం 2,500 మందిని ఈ దాడికి సంబంధించి ప్రశ్నించాయి. వీరిలో 186 మంది ఇప్పటికీ దర్యాప్తు బృందాల కస్టడీలో ఉన్నారు.

***పహల్గాంకు ఎన్ఐఏ చీఫ్***

ఉగ్రదాడి దర్యాప్తును పర్యవేక్షించడానికి ఎన్ఐఏ చీఫ్ సదానంద దాటే పహల్గాం చేరుకొన్నారు. ఆయనతోపాటు పలువురు ఐజీలు, డీఐజీలు కూడా ఉన్నారు. బైసరన్ లోయకు వెళ్లి అక్కడి. పరిస్థితులను కూడా స్వయంగా చూడనున్నారు.

పహల్గాం దాడికి పాల్పడిన ఉగ్రవాదులు ఇంకా దక్షిణ కశ్మీర్లోనే ఉన్నట్లు జాతీయ దర్యాప్తు సంస్థ వర్గాలు చెబుతున్నాయి. ఆ ప్రదేశంలో వారితోపాటు మరికొందరు ఉగ్రవాదులు కూడా ఉండొచ్చని పేర్కొన్నాయి. ఒకవేళ భద్రతా దళాలు వారిపై దాడి చేస్తే.. మిగిలిన ఉగ్రవాదులు కూడా వారికి రక్షణగా వచ్చే అవకాశం ఉన్నట్లు చెబుతున్నాయి. ఇక పహల్గాం దాడిలో పాల్గొన్నవారు.. ఆహారం, ఔషధాలు వంటి వాటిని తమ వెంటే పెద్ద మొత్తంలో తీసుకెళ్లడంతో ఎక్కువకాలం ఆడవిలో ఉండగలుగుతున్నారని చెప్పారు.

## పాక్ సరిహద్దుల్లో ఉగ్రకుట్ర భగ్నం

**పంజాబ్‌లో భారీగా ఆయుధాలు స్వాధీనం**



అమృత్‌సర్: భారత్–పాకిస్థాన్ సరిహద్దులో ఉగ్ర కుట్ర భగ్నమైంది. పంజాబ్ రాష్ట్రం అమృత్‌సర్‌లోని భరోపాల్ గ్రామంలో ఈ ఉగ్రమూక బాగోతం బట్టబయలైంది. దుండగులు ఆయుధాల అక్రమ రవాణాకు ఉపక్రమిస్తోన్న తరుణంలో బీఎస్ఎఫ్, పంజాబ్ పోలీసులు చాకచక్యంగా ఉగ్రమూక ఉనికిని పసిగట్టి పెద్ద ముప్పును తప్పించారు. బీఎస్ఎఫ్, పంజాబ్ పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్‌లో భారీగా ఆయుధాలు పట్టుబడ్డాయి. వాటిలో తుపాకులు, గ్రనేడ్లు ఉన్నాయి. పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్–పాక్ మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతోన్న సంగతి తెలిసిందే, ఈ నేపథ్యంలో సరిహద్దులో ఇలా ఆయుధాలు పట్టుబడటం కలకలం రేపుతోంది. బీఎస్ఎఫ్ ఇంటిలిజెన్స్ వింగ్ సమాచారం మేరకు బుధవారం సాయంత్రం ఈ ఆపరేషన్ నిర్వహించారు. దానిలో భాగంగా ఆయుధాలను గుర్తించారు. వాటిని స్వాధీనం చేసుకొని పోలీసులకు అప్పగించారు. దీనిపై తదుపరి దర్యాప్తు నిర్వహించనున్నారు. రెండు హ్యాండ్ గ్రెనేడ్‌లతో సహా పలు యుధాలు, మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు బీఎస్ఎఫ్ అధికారులు తెలిపారు. పంజాబ్ పోలీసులతో వేగంగా సమన్వయం చేసుకోవడం వల్లే ఒక పెద్ద ఉగ్రవాద ఘటన జరగకుండా నిరోధించామన్నారు.బీఎస్ఎఫ్, పంజాబ్ పోలీసులు అత్యంత వేగవంతంగా, సమన్వయంతో వ్యవహరించడంతో ఈ ఉగ్ర కుట్ర భగ్నమైంది. కొన్ని రోజుల క్రితం, అమృత్‌సర్‌లోని సహోవాల్ గ్రామంలో ఇదే విధమైన ఉమ్మడి ఆపరేషన్‌లో ఐదు హ్యాండ్ గ్రెనేడ్‌లు, 4.50 కిలోల ఆర్‌డిఎక్స్, నాలుగు పిస్టళ్లు, 220 రౌండ్లు, రెండు రిమోట్ కంట్రోల్‌లు, బ్యాటరీ ఛార్జర్ స్వాధీనం చేసుకున్నారు.

***బంగ్లా సరిహద్దుల్లో ఐఎస్ఐ***

ఇదిలాఉంటే బంగ్లా సరిహద్దులో కూడా పాక్ ఐఎస్ఐ కలకలం సృష్టించినట్లు వార్తలు వచ్చాయి. ఇటీవల కాలంలో మహమ్మద్ యూనస్ అధికారంలోకి వచ్చాక.. ఆ రెండు దేశాల మధ్య సంబంధాలు బలోపేతం అయ్యాయి. దీంతో పాక్ నిఘా సంస్థ ఐఎస్ఐ, మిలిటరీ అధికారులు బంగ్లాదేశ్ లోని భారత్ సరిహద్దుల వైపునకు రావడం పెరిగింది. బంగ్లాదేశ్‌లోని ర్యాడికల్ గ్రూప్స్‌తో కూడా పాక్ సంబందాలు పెట్టుకొంటోంది.

ఈ నేపథ్యంలో బంగ్లా ర్యాడికల్ గ్రూపులను పాకిస్థాన్ వాడుకొనే అవకాశాలున్నట్లు ఇంటెలిజెన్స్ వర్గాలు వెల్లడించాయి. ఈనేపథ్యంలో భద్రతా ఏజెన్సీలు బంగ్లాదేశ్ సరిహద్దుల్లోని ముర్షిదాబాద్ వంటి ప్రాంతాల్లోని పోస్టులపై దృష్టిపెట్టాయి. పహల్గాంలో ఏప్రిల్ 22న పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన పాశవిక దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. పర్యాటకుల తలపైనే గురిపెట్టి కాల్చారు. మొత్తం 10 నిమిషాల్లో 26 మందిని పొట్టన పెట్టుకున్నారు. ఈ ఘటనతో భారత్, పాక్ మధ్య విభేదాలు భగ్గుమన్నాయి.

## నీట్‌పై తప్పుడు ప్రచారం..120కి పైగా టెలిగ్రాం, ఇన్‌స్టా ఛానళ్లపై కేసులు

న్యూఢిల్లీ: వైద్య విద్య కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే నీట్(యూజీ) పరీక్షకు (నీట్–యూజీ 2025) సంబంధించి అసత్య ప్రచారం చేస్తున్న వారిపై నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) చర్యలు చేపట్టింది. ఆన్‌లైన్‌లోఈ పరీక్షపై తప్పుదారి పట్టించే సమాచారాన్ని ప్రచారం చేస్తున్న దాదాపు 120కి పైగా సామాజిక మాధ్యమ ఖాతాల్ని గుర్తించి కేసులు నమోదు చేసినట్లు సమాచారం. వీటిలో 106 టెలిగ్రామ్, 16 ఇన్‌స్టాగ్రామ్ ఛానళు ఉన్నట్లు ఎన్టీఏ వర్గాలు పేర్కొన్నాయి. ఈ ఛానళ్లపై తదుపరి దర్యాప్తు కోసం కేసులను కేంద్ర హోంమంత్రిత్వ శాఖ పరిధిలోని సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్‌కు బదిలీ చేసినట్లు తెలిసింది. అలాగే, అసత్య ప్రచారాన్ని, విద్యార్థుల్లో అనవసర భయాందోళనల్ని నివారించేందుకు ఈ ఛానళ్లను తొలగించాలని టెలిగ్రామ్, ఇన్‌స్టాగ్రామ్ సంస్థలను సైతం కోరినట్లు తెలుస్తోంది.



నీట్ ప్రశ్నపత్రం గురించి తప్పుడు ప్రచారం చేసే అనధికార వెబ్‌సైట్లు/సోషల్ మీడియా ఖాతాలు, పరీక్ష కంటెంట్ యాక్సెస్‌కు సంబంధించి క్లెయిమ్ చేసే వ్యక్తుల గురించి ఫిర్యాదు చేసేందుకు ఎన్టీఏ ఇటీవల కొత్త వేదికను ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ పరీక్షకు సంబంధించి అనుమానాస్పద కంటెంట్ ప్రచారం చేసినట్లు గుర్తిస్తే https://neetclaim.centralindia.cloudapp.azure.com/,కు ఫిర్యాదు చేయాలని తల్లిదండ్రులకు సూచించింది. ఈ నేపథ్యంలో ఇప్పటివరకు 1500కు పైగా ఫిర్యాదులు అందగా.. వీటిలో అధిక భాగం టెలిగ్రామ్ ఛానల్ లింక్‌లో ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు ఈ ఏడాది మే 4న జరగనున్న నీట్ యూజీ పరీక్షకు ఎన్టీఏ రంగం సిద్ధం చేసింది. నీట్ అడ్మిట్ కార్డుల్ని బుధవారం విడుదల చేసింది.

## పుట్టింటివారు పెట్టిన బంగారం..విడాకుల తర్వాత తిరిగి ఇవ్వాల్సిందే

**- కేరళ హైకోర్టు తీర్పు**



తిరువనంతపురం: వివాహం సమయంలో వధువుకు బహుమతిగా ఇచ్చే బంగారం, నగదును ఆమె ప్రత్యేక ఆస్తి లేక స్త్రీధనంగా పరిగణించాలంటూ ఒక విడాకుల కేసులో కేరళ హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. విడాకుల విచారణలో భాగంగా తన బహుమతులు, ఆభరణాలు తిరిగి ఇప్పించాలంటూ ఒక మహిళ చేసిన అభ్యర్థనను కిందికోర్టు తిరస్కరించటంతో ఆమె హైకోర్టులో సవాలు చేశారు. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు తీర్పు వెలువరించింది.

ఎర్నాకుళంలోని కలమస్సేరికి చెందిన ఒక మహిళకు 2010లో వివాహం జరిగింది. ఆ సమయంలో తన కుటుంబం నుంచి 71 సవర్ల (సవర అంటే 8 గ్రాములు) బంగారం అందిందని ఆమె వెల్లడించారు. మంగళసూత్రం, ఒక గాజు, చేతికి ఉన్న రెండు ఉంగరాలు మినహా మొత్తం బంగారన్నంతా భద్రపరుస్తామన్న నెపంతో అత్తింటివారే వారి వద్ద దాచిపెట్టుకున్నారని చెప్పారు. అయితే అదనపు కట్నం కింద తన భర్త అడిగిన రూ. 5 లక్షలు ఇవ్వకపోవడంతో తమ వివాహ బంధం బీటలు వారిందని తెలిపారు. దీంతో విడాకుల కోసం కోర్టుకు రావాల్సి వచ్చిందన్నారు. అయితే తనకు వివాహ సమయంలో పుట్టింటివారు పెట్టిన బంగారాన్ని తిరిగి ఇచ్చేందుకు భర్త తరపువారు అంగీకరించటం లేదని తెలిపారు. తన తల్లిదండ్రుల ఫిక్స్‌డ్ డిపాజిట్లతో ఆ బంగారాన్ని కొనుగోలు చేసిన విషయాన్ని ఆమె కోర్టులో నిరూపించుకోగలిగారు. వాదోపవాదాలు విన్న కేరళ హైకోర్టు ఆమెకు అనుకూలంగా తీర్పును వెలువరించింది. విడాకుల ప్రక్రియలో భాగంగా మిగిలినదిపోనూ 59.5 సవర్ల బంగారం లేక దాని ప్రస్తుత మార్కెట్ విలువ ప్రకారం నగదు చెల్లించాలని ఆమె భర్త కుటుంబాన్ని ఆదేశించింది. అయితే వివాహ సమయంలో ఆమె బంధువులు పెట్టిన బంగారానికి, పెళ్లి సమయంలో ఇచ్చిన గృహోపకరణాలకు ఆధారాలు చూపలేకపోవడంతో.. ఆ మేరకు ఆమె చేసిన అభ్యర్థనను కోర్టు తోసిపుచ్చింది.

## జనన,మరణ రికార్డులతో ఓటర్ల జాబితా అనుసంధానం


న్యూఢిల్లీ: కేంద్ర ఎన్నికల సంఘం (సీఈసీ) కీలక నిర్ణయం తీసుకుంది. జనన, మరణ రికార్డులతో ఓటర్ల జాబితాను అనుసంధానం చేయనున్నట్లు తెలిపింది. ఇందుకోసం రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా (ఆర్‌జీఐ) నుంచి మరణాల సమాచారాన్ని ఎలక్ట్రానిక్ రూపంలో ఎప్పటికప్పుడు తీసుకుంటామని వెల్లడించింది. తద్వారా అత్యంత కచ్చితత్వంతో ఓటరు జాబితాను నవీకరించే వీలుంటుందని పేర్కొంది. దీనిపై ఎన్నికల సంఘం అధికారులు మాట్లాడుతూ నమోదిత మరణాలకు సంబంధించిన సమాచారాన్ని ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు సకాలంలో పొందే వీలుంటుందన్నారు. చనిపోయిన వారి కుటుంబీకుల నుంచి విజ్ఞప్తి వచ్చేంతవరకు వేచి చూడకుండా.. ఆర్జీఐ నుంచి సమాచారం వచ్చిన వెంటనే బూత్ స్థాయి




అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి సమాచారాన్ని ధ్రువీకరించుకుంటారని తెలిపారు. ఎన్నికల నిబంధనలు–1960, జనన, మరణాల నమోదు చట్టం– 1969 ప్రకారం ఎన్నికల సంఘానికి ఈ సమాచారాన్ని తీసుకునే అధికారం ఉంది. కాగా ఓటరు సమాచార చీటీ మరింత స్పష్టంగా కనిపించేందుకు వీలుగా దాని డిజైన్‌ను మార్చాలని ఎన్నికల సంఘం నిర్ణయించింది. సీరియల్ నంబర్, పోలింగ్ స్టేషన్ నెంబర్ల సైజును పెంచనున్నట్లు తెలిపింది. తద్వారా ఓటర్లు తమ పోలింగ్ స్టేషన్లను తేలికగా గుర్తించడంతోపాటు అటు పోలింగ్ అధికారులకు కూడా జాబితాలోని పేర్లను సులభంగా సరిచూసుకునే వీలుంటుంది. దీంతోపాటు బూత్ స్థాయి అధికారులకు కూడా ఫొటో ఐడీ కార్డులను జారీ చేయనున్నట్లు ఈసీ వెల్లడించింది.

# టారిఫ్‌లపై చర్చిద్దాం రండి

## చైనాకు సంకేతాలిచ్చిన అమెరికా



టారిఫ్‌పై విస్తృతస్థాయిలో చర్చలు జరిపేందుకు అమెరికా అధికారుల బృందం చైనా అధికారులను సంప్రదించింది. ఈ విషయాన్ని బీజింగుకు చెందిన ఓ మీడియా సంస్థ వెల్లడించింది. ప్రపంచవ్యాప్తంగా పంపిణీ వ్యవస్థలు దెబ్బతినకుండా ఈ చర్యలు చేపట్టినట్లు అభివర్ణించింది. ట్రంప్ సర్కారు ఇప్పటికే చైనా వస్తువులపై ఏప్రిల్‌లో 145శాతం సుంకాలు విధించింది. దీనికి ప్రతి స్పందనగా బీజింగ్ కూడా అగ్రరాజ్య వస్తువులపై 125శాతం సుంకాలను విధించింది.

ఈ నేపథ్యంలో అమెరికా అధికారులు వివిధ మార్గాల్లో చైనీయులను సంప్రదించినట్లు సీసీటీవీ పేర్కొంది. సంప్రదింపుల కోసం అమెరికానే ఆత్రుతతో ఎదురు చూస్తోందని వెల్లడించింది. ట్రంప్ కార్యవర్గం తీవ్ర ఒత్తిడిలో ఉందని చెప్పింది. ఈ విషయంపై చైనా విదేశాంగశాఖ నుంచి ఎటువంటి ప్రకటన రాలేదు. మరోవైపు చైనానే టారిఫ్‌పై చర్చల కోసం తీవ్రస్థాయిలో యత్నిస్తోందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పదేపదే చెబుతున్నారు. బుధవారం కూడా ఆయన మాట్లాడుతూ డీల్ కదుర్చుకోవడానికి బలమైన అవకాశాలున్నాయని చెప్పారు. “చర్చల్లో మా నిబంధనలకు లోబడే ఒప్పందం చేసుకోనున్నాం. అదే మంచిది” అని ఆయన న్యూస్‌నేషన్ టౌన్ హాల్ కార్యక్రమంలో వెల్లడించారు. దాదాపు వారం క్రితం ట్రంప్ ఇటువంటి ప్రకటనే చేయగా.. చైనా బహిరంగానే ఖండించింది. నాడు బీజింగ్ ప్రతినిధి గువో జియాకున్ మాట్లాడుతూ “ఇరు దేశాల మధ్య సంప్రదింపులు ఏమీ జరగడంలేదు. వాణిజ్య ఒప్పందం కుదరలేదు” అని చెప్పారు. అయితే ఈ అంశంపై భవిష్యత్తులో చర్చలకు సిద్ధమేనని చెప్పడం విశేషం.

# పాక్ కొత్త ఎత్తుగడ!

### ఐఎస్ఐ చీఫ్ మాలిక్‌కు కీలక బాధ్యతలు

పహల్గాం దాడి నేపథ్యంలో భారత్, పాకిస్థాన్ల మధ్య ఉద్రిక్తతలు భగ్గుమన్నాయి. ఉగ్రదాడికి ప్రతీకారంగా తమపై న్యూఢిల్లీ ఏ క్షణమైనా దాడులు చేపట్టొచ్చని పాక్ భయపడుతోంది. ఈ క్రమంలోనే తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. పాక్ నిఘా సంస్థ ఐఎస్ఐ చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ మహమ్మద్ ఆసిమ్ మాలిక్‌కు కీలక బాధ్యతలు అప్పగించింది. ఆయనను జాతీయ భద్రతా సలహాదారుగా నియమిస్తున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు అధికారిక నోటిఫికేషన్ జారీ చేసినట్లు పలు ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడించాయి. మాలిక్‌కు ఎన్ఎస్ఏ చీఫ్ అదనపు బాధ్యతలు అప్పగించినట్లు తెలుస్తోంది. ఆయనను గతేడాది సెప్టెంబరులో ఐఎస్ఐ చీఫ్‌గా నియమించారు. నిఘా సంస్థ అధిపతికంటే ముందు.. పాక్ ఆర్మీ జనరల్ హెడ్ క్వార్టర్లో అడ్జుటంట్ జనరల్‌గా కీలక బాధ్యతలు నిర్వర్తించారు. మిలిటరీ అడ్మినిస్ట్రేటివ్ వ్యవహారాలను పర్యవేక్షించారు.



పాక్ సైన్యంలో మాలిక్ అడ్జుటంట్ జనరల్‌గా పనిచేస్తున్నప్పుడే మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ అరెస్టు.. ఆయన మద్దతుదారుల ఆందోళనలపై ఆర్మీ అణచివేత ఘటనలు చోటుచేసుకున్నాయి. గతంలో బలోచిస్థాన్, దక్షిణ వజీరిస్థాన్‌లో ఆర్మీ డివిజన్లకు నాయకత్వం వహించారు. ఎలాంటి సవాళ్లనైనా ఎదుర్కొని కఠినంగా ముందుకుసాగుతాడని మాలిక్‌కు పేరుంది. అలాంటి వ్యక్తికి ఇప్పుడు జాతీయ భద్రతా సలహాదారుగా పాక్ అదనపు బాధ్యతలు అప్పగించడం ప్రాధాన్యం సంతరించుకుంది.

పహల్గాం దాడికి పాక్ సీమాంతర ఉగ్రవాదమే కారణమన్న భారత్.. దాయాదితో దౌత్య సంబంధాలకు సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈ క్రమంలోనే ఇటీవల త్రివిధ దళాలతో కీలక సమావేశం నిర్వహించిన ప్రధాని మోదీ.. ‘సీమాంతర ఉగ్రవాదం, దాని సూత్రధారులపై చర్యలు ఎప్పుడు, ఎలా తీసుకోవాలన్న విషయంలో సైనిక దళాలకు పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నామని’ స్పష్టం చేసినట్లు సమాచారం.

### వరుసగా ఏడో రోజు కవ్వింపులు..

మరోవైపు, ఉద్రిక్తతలవేళ సరిహద్దుల్లో అలజడి కొనసాగుతూనే ఉంది. వరుసగా ఏడో రోజు నియంత్రణ రేఖ వెంబడి పాక్ సైన్యం కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించింది. ఉరి, కుప్వారా, అఖ్నూర్ సెక్టార్‌లో భారత్ ఆర్మీపై కాల్పులు జరిపింది. దీన్ని భారత సైన్యం గట్టిగా తిప్పికొట్టింది. సరిహద్దుల్లో కొనసాగుతున్న కవ్వింపులపై పాకిస్థాన్‌ను భారత్ గట్టిగా హెచ్చరించినట్టు తెలుస్తోంది. భారత మిలిటరీ ఆపరేషన్స్ డైరెక్టర్ జనరల్, పాక్ సైనిక డైరెక్టర్ జనరల్ మంగళవారం హాట్‌లైన్‌లో మాట్లాడుకున్నారు.

# జనావాసాల మధ్య హాఫీజ్

### - ఉగ్ర గురువుకు పాక్ భారీ భద్రత



జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడి వెనక లష్కరే తోయిబా కుట్ర ఉందనే అనుమానాలు మరింత బలపడుతున్నాయి. దాడి తర్వాతనుంచి లష్కరే చీఫ్, మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాది హాఫీజ్ సయీద్‌కు పాక్ ప్రభుత్వం అమాంతం భద్రత పెంచడమే ఇందుక్కారణం..! గతంతో పోలిస్తే అతడి భద్రతను నాలుగింతలు పెంచినట్లు తెలుస్తోంది. ఈమేరకు పలు జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. లాహోర్‌లోని అత్యంత రద్దీగా ఉండే నివాస సముదాయాల నడుమ హాఫీజ్ సయీద్ నివసిస్తున్నట్లు ఇటీవల కథనాలు వెలువడిన సంగతి తెలిసిందే. అతడి ఇంటి చుట్టూ పాక్ ఆర్మీ, ఐఎస్ఐ, లష్కరే ముఠా నిరంతరం పహారా కాస్తున్నట్టు తాజా సమాచారం. దీంతోపాటు కాంపౌండ్ చుట్టూ పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించేలా డ్రోన్లతో నిఘా పెట్టినట్టు తెలుస్తోంది. ఇక, హాఫీజ్ ఇంటికి నలువైపులా 4 కిలోమీటర్ల పరిధిలో అత్యాధునిక సీసీటీవీ కెమెరాలను అమర్చారట..! లష్కరే చీఫ్ ఇంటి సమీపంలోకి సామాన్య పౌరులెవరినీ అనుమతించడం లేదని సదరు కథనాలు పేర్కొన్నాయి. ఈ ప్రాంతంలో ఆర్మీకి చెందినవి కాకుండా.. ఇతర డ్రోన్లపై నిషేధం విధించినట్టు సమాచారం. పహల్గాం ఉగ్రదాడికి పాల్పడింది ‘ది రెసిస్టెన్స్ ఫ్రంట్ (టీఆర్ఎఫ్)’ ముష్కరులే అయినా.. దీనికి కర్త, కర్మ, క్రియ మాత్రం హాఫీజ్ సయీదేనని భారత నిఘా వర్గాలు ఇప్పటికే అనుమానిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే అతడిని లక్ష్యంగా చేసుకొని దాడులు జరగొచ్చన్న అంచనాలతో లష్కరే చీఫ్‌కు పాక్ భద్రత పెంచడం గమనార్హం.

### గతానికి భిన్నంగా.. జనావాసాల్లోనే

గతంలో అల్‌ఖైదా అధినేత ఒసామా బిన్ లాడెన్ పాక్‌లో అబోట్టాబాద్‌లోని ఓ రహస్య ప్రాంతంలో తలదాచుకున్నాడు. అది జనావాసాలకు దూరంగా ఉండటంతో అమెరికా దాడులు చేసేందుకు సులువైంది. ఇక మసూద్ అజార్ వంటి ఉగ్రనేతలు కూడా బవహల్‌పూర్ పర్వతాల్లో దాక్కొని అక్కడినుంచే కార్యకలాపాలను సాగిస్తున్నారు. కానీ, వారికి భిన్నంగా హాఫీజ్ సయీద్ జనావాసాల మధ్య ఉంటున్నాడు. దీంతో సామాన్య పౌరులకు నష్టం వాటిల్లుతుందనే ఉద్దేశంతో దాడులకు వెనకడుగు వేయొచ్చనేది పాక్ కుటిల యోచనగా తెలుస్తోంది.

# కుదిరిన ఖనిజాల ఒప్పందం

### సంతకాలు చేసిన ఉక్రెయిన్- అమెరికా



ఉక్రెయిన్–అమెరికా మధ్య ఎట్టకేలకు అరుదైన ఖనిజాల తవ్వకాల ఒప్పందం కుదిరింది. యూఎస్ ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బీసెంట్, ఉక్రెయిన్ ఫస్ట్ డిప్యూటీ ప్రధాని యులియా సిద్దెంకో ఈ ఒప్పందంపై సంతకం చేశారు. దీంతో ఉక్రెయిన్‌లో అరుదైన సహజ వనరులు అయిన అల్యూమినియం, గ్రాఫైట్, చమురు, సహజ వాయువు, ఇతర ఖనిజాలను తవ్వకునేందుకు అమెరికాకు అనుమతి లభించినట్టయ్యింది. ఈ ఒప్పందం కుదరడంవల్ల ఉక్రెయిన్‌లో అమెరికా సంయుక్త నిధిని ఏర్పాటు చేయనుంది. ఉక్రెయిన్ పునర్నిర్మాణానికి చేపట్టాల్సిన పలు అభివృద్ధి ప్రాజెక్టుల్లో యూఎస్ పెట్టుబడిదారులకు ప్రాధాన్యత లభించనుంది. ఈ ఒప్పందం కుదరడంపై అమెరికా ట్రెజరీ డిపార్ట్మెంట్ ఎక్స్ పోస్టు చేసింది. “ఉక్రెయిన్ పునర్నిర్మాణానికి కావాల్సిన ఉమ్మడి పెట్టుబడి నిధిని స్థాపించడానికి ఉక్రెయిన్, అమెరికాలు సంతకం చేశాయి. స్వేచ్ఛాయుత, సార్వభౌమ, సంపన్నమైన ఉక్రెయిన్ కోసం ట్రంప్ నిబద్ధతను ఈ చరిత్రాత్మక ఆర్థిక భాగస్వామ్యం సూచిస్తుంది” అని తెలిపింది. రష్యా– ఉక్రెయిన్ మధ్య యుద్ధాన్ని ముగించేందుకు తాము చొరవ తీసుకుంటామని, అందుకు బదులుగా ఉక్రెయిన్ ఖనిజాల తవ్వకానికి తమను అనుమతించాలని యూఎస్ అధ్యక్షుడు ట్రంప్ గతంలో ప్రతిపాదించిన విషయం తెలిసిందే. ఈ ఏడాది ఫిబ్రవరిలోనే ఈ ఒప్పందంపై ఇరుదేశాలు సంతకం చేయాల్సి ఉండగా, ఓవల్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ట్రంప్, జెలెన్‌స్కీ మధ్య మీడియా ముందే మాటల యుద్ధం జరిగింది. దీంతో అప్పటినుంచి ఇది అలాగే ఉండిపోయింది. అయితే ఈ ఒప్పందం కోసం ఇరుదేశాలు చాలా రోజులుగా తెరవెనుక ప్రయత్నాలు సాగించాయి. ఎట్టకేలకు ఇరుపక్షాలు అంగీకరించాయి.

# ఇజ్రాయెల్‌లో భీకర కార్చిచ్చు




ఇజ్రాయెల్‌లో భీకర కార్చిచ్చు చెలరేగింది. జెరూసలెం శివారులోని అడవుల్లో మంటలు ఎగసిపడుతున్నాయి. ఆ నగరంలో దట్టమైన పొగ అలముకుంది. దీంతో దేశంలో అత్యవసర పరిస్థితి ఏర్పడింది. 24 గంటల్లో వేలాది స్థానికులను అధికారులు సురక్షిత ప్రాంతానికి తరలించారు. దేశ చరిత్రలో అతిపెద్ద అగ్ని ప్రమాదాల్లో ఒకటిగా దీనిని అధికారులు అభివర్ణిస్తున్నారు. కార్చిచ్చు కారణంగా 13మంది గాయపడ్డారు. అయితే ప్రాణనష్టం తెలియరాలేదు. ప్రస్తుతం కార్చిచ్చు దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. వాతావరణం పొడిగా ఉండటం, బలమైన గాలులవల్ల మంటలు వేగంగా వ్యాపిస్తున్నాయి. ఈ అగ్ని కీలలు జెరూసలెం నగరానికి చేరుకోవచ్చని ప్రధాని బెంజమిన్ నెతన్యాహు హెచ్చరించారు. ఇది జాతీయ అత్యవసర పరిస్థితి అని అన్నారు. జెరూసలెంను రక్షించుకోవడం ప్రస్తుత ప్రాధాన్యమని పిలుపునిచ్చారు. టెల్ అవీవ్, జెరూసలెంను కలిపే రోడ్డుని మూసివేశారు. రహదారులు మొత్తం దట్టమైన పొగ కమ్ముకుంది. రోడ్డుమార్గంలో మంటలు చుట్టుముట్టడంతో, పలువురు తమ వాహనాలు విడిచిపెట్టి పరిగెడుతున్న దృశ్యాలు వెలుగులోకి వచ్చాయి. సహాయక చర్యల కోసం సైన్యం కూడా రంగంలోకి దిగింది. అత్యవసర వైద్య సేవలు అందిస్తున్నారు. ఇప్పటివరకు 23మందికి చికిత్స అందిందని, 13మంది కాలిన గాయాలతో చికిత్స తీసుకుంటున్నారని అధికారులు వెల్లడించారు.

# ముంబై ఇండియన్స్ జైత్రయాత్ర

### *రాజస్థాన్‌పై 100 పరుగుల తేడాతో విజయం*



ఐపీఎల్ 2025 సీజన్‌లో ముంబై ఇండియన్స్ జైత్రయాత్ర కొనసాగుతోంది. వరుసగా ఆరో విజయాన్ని నమోదు చేసింది. రాజస్థాన్ రాయల్స్‌తో జైపూర్ వేదికగా గురువారం ఏకపక్షంగా సాగిన మ్యాచ్‌లో సమష్టిగా చెలరేగిన ముంబై ఇండియన్స్ 100 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. బ్యాటింగ్‌లో ముంబై టాప్-4 బ్యాటర్లు చెలరేగగా.. బౌలింగ్‌లో కర్ణ్ శర్మ, ట్రెంట్ బౌల్ట్, బుమ్రా రాజస్థాన్ రాయల్స్ పతనాన్ని శాసించారు.

ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ముంబై ఇండియన్స్ నిర్ణీత 20 ఓవర్లలో 2 వికెట్లకు 217 పరుగులు చేసింది. ర్యాన్ రికెల్టన్(38 బంతుల్లో 7 ఫోర్లు, 3 సిక్సర్లతో 61), రోహిత్ శర్మ(36 బంతుల్లో 9 ఫోర్లతో 53) హాఫ్ సెంచరీలతో రాణించారు. సూర్యకుమార్ యాదవ్(23 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్సర్లతో 48 నాటౌట్), హార్దిక్ పాండ్యా(23 బంతుల్లో 6 ఫోర్లు, సిక్స్‌తో 48 నాటౌట్) మెరుపులు మెరిపించారు. రాజస్థాన్ రాయల్స్ బౌలర్లలో మహీష్ తీక్షణ, రియాన్ పరాగ్ చెరో వికెట్ తీసారు.

**12 ఏళ్ల తర్వాత విజయం..**

అనంతరం రాజస్థాన్ రాయల్స్ 16.1 ఓవర్లలో 117 పరుగులకు ఆలౌటై ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. జోఫ్రా ఆర్చర్(27 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సర్లతో 30) టాప్ స్కోరర్‌గా నిలవగా.. మిగతా బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. ముంబై బౌలర్లలో కర్ణ్ శర్మ(3/19), ట్రెంట్ బౌల్ట్(3/28) మూడేసి వికెట్లు తీయగా.. జస్‌ప్రీత్ బుమ్రా(2/15) రెండు వికెట్లు పడగొట్టాడు. దీపక్ చాహర్, హార్దిక్ పాండ్యా తలో వికెట్ తీసారు. 12 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత జైపూర్ గడ్డపై ముంబై ఇండియన్స్ విజయం సాధించింది. ఈ ఓటమితో రాజస్థాన్ రాయల్స్ అధికారికంగా ప్లే ఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించింది.

**కొంపముంచిన బ్యాటింగ్ వైఫల్యం..**

218 పరుగుల భారీ లక్ష్యఛేదనలో రాజస్థాన్ రాయల్స్‌కు ఆశించిన ఆరంభం దక్కలేదు. ఓపెనర్లు వైభవ్ సూర్యవంశీ(0), యశస్వి జైస్వాల్(13) తీవ్రంగా నిరాపరిచారు. తొలి ఓవర్‌లోనే వైభవ్ సూర్యవంశీ చెత్త షాట్‌తో వికెట్ పారేసుకోగా.. యశస్వి జైస్వాల్‌ను బౌల్ట్ క్లీన్ బౌల్డ్ చేశాడు. నితీష్ రాణా(9)ను బౌల్ట్ పెవిలియన్ చేర్చగా.. రియాన్ పరాగ్(16) బుమ్రా ఔట్ చేశాడు. షిమ్రాన్ హెట్‌మైర్(0)ను సూర్య స్టన్నింగ్ క్యాచ్ సాయంతో బుమ్రా డకౌట్ చేసి రాజస్థాన్ రాయల్స్‌ను కోలుకోలేని దెబ్బతీసాడు.

పవర్ ప్లేలోనే 5 వికెట్లు కోల్పోవడం రాజస్థాన్ రాయల్స్ పతనాన్ని శాసించింది. టాప్-5 బ్యాటర్లు ఏ ఈ ఇద్దరూ ఆచితూచి ఆడినా మ్యాచ్ ఆఖరి వరకు సాగేది. వైభవ్ సూర్యవంశీ వైఫల్యం రాజస్థాన్ రాయల్స్ కొంపముంచింది. ఇంపాక్ట్ ప్లేయర్ శుభమ్ దూబే(15) కూడా రాజస్థాన్ రాయల్స్‌ను గట్టెక్కించలేకపోయారు. జోఫ్రా ఆర్చర్(30) పోరాడినా.. మహీష్ తీక్షణ(2), కుమార్ కార్తీకేయ(2) వరుసగా పెవిలియన్ చేరారు. జోఫ్రా ఆర్చర్‌ను బౌల్ట్ ఔట్ చేసి ముంబై విజయలాంఛనాన్ని పూర్తి చేశాడు.

# ఐపీఎల్ చరిత్రలో ముందుగా నిష్క్రమించిన జట్లు ఇవే..



ఐపీఎల్ 2025లో ప్లేఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించిన మొదటి జట్టుగా చెన్నై సూపర్ కింగ్స్ చెత్త రికార్డును మూటగట్టుకుంది. ఈ సీజన్‌లో చెన్నై మిగిలి ఉన్న అన్ని మ్యాచ్ లు గెలిచినా గరిష్టంగా 12 పాయింట్లను చేరుకోలేదు. 12 పాయింట్లతో 10 జట్లు ఉన్న టోర్నమెంట్ లో టాప్-4 స్థానాల్లో కొనసాగడం సాధ్యం కాదు. అందుకే ఈ సీజన్‌లో చెన్నై జట్టు మొదట ఎలిమినేట్ కావడానికి ఇదే కారణం. చెన్నై సూపర్ కింగ్స్ జట్టు 18 ఏళ్ల ఐపీఎల్ చరిత్రలో ప్లేఆఫ్ రేసు నుంచి నిష్క్రమించడం ఇది రెండో సారి మాత్రమే.

సీఎస్కే గురించి చెప్పాలంటే.. 2025కి ముందు 2020 టోర్నమెంట్ లో చెన్నై సూపర్ కింగ్స్ ప్లేఆఫ్స్ రేసు నుంచి మొదటగా నిష్క్రమించింది. ఈ రెండు సార్లు మాత్రమే సీఎస్కే ప్లేఆఫ్ రేసు నుంచి వెళ్లిపోయింది. ఢిల్లీ క్యాపిటల్స్, డెక్కన్ ఛార్జర్స్ హైదరాబాద్ జట్లు అత్యధికంగా 3 సార్లు ముందుగా ప్లేఆఫ్ రేసు నుంచి వెళ్లిపోయాయి. ముంబై ఇండియన్స్ పంజాబ్ కింగ్స్ , రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్లు వరుసగా రెండు సార్లు ప్లేఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించాయి. వీటితో పాటు కోల్‌కతా నైట్ రైడర్స్, పుణె వారియర్స్ ఇండియా, రైజింగ్ పుణె సూపర్ జెయింట్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ కూడా ఈ సీజన్ లో ఒక్కొక్కసారి మొదట ఎలిమినేట్ అయ్యాయి. ఐపీఎల్ ప్రారంభమైన 2008 నుంచి ఇప్పటివరకు ఐపీఎల్ నుంచి మొదట నిష్క్రమించిన జట్ల గురించి తెలుసుకుందాం.

***ఐపీఎల్ నుంచి ముందుగా ఎలిమినేట్ అయిన జట్లు ఇవే.. (2008 నుంచి 2025 వరకు)***

- *2008 – డెక్కన్ ఛార్జర్స్ హైదరాబాద్*
- *2009 – కోల్‌కతా నైట్ రైడర్స్*
- *2010 – పంజాబ్ కింగ్స్*
- *2011 – డెక్కన్ ఛార్జర్స్ హైదరాబాద్*
- *2012 – డెక్కన్ ఛార్జర్స్ హైదరాబాద్*
- *2013 – పుణె వారియర్స్ ఇండియా*
- *2014 – ఢిల్లీ క్యాపిటల్స్*
- *2015 – పంజాబ్ కింగ్స్*
- *2016 – రైజింగ్ పుణె సూపర్ జెయింట్స్*
- *2017 – రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు*
- *2018 – ఢిల్లీ క్యాపిటల్స్*
- *2019 – రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు*
- *2020 – చెన్నై సూపర్ కింగ్స్*
- *2021 – సన్‌రైజర్స్ హైదరాబాద్*
- *2022 – ముంబై ఇండియన్స్*
- *2023 – ఢిల్లీ క్యాపిటల్స్*
- *2024 – ముంబై ఇండియన్స్*
- *2025 – చెన్నై సూపర్ కింగ్స్*



# మహిళల టీ20 ప్రపంచ కప్ షెడ్యూల్

మహిళల టీ20 ప్రపంచ కప్ తేదీలను ఐసీసీ ప్రకటించింది. ఈ టోర్నమెంట్‌లో ప్రపంచంలోని అగ్రశ్రేణి జట్లు ఒకదానితో ఒకటి తలపడతాయి. మహిళల టీ20 ప్రపంచ కప్ 2026 జూన్ 12 నుంచి ప్రారంభం కానుంది. ప్రపంచ కప్ ఫైనల్ జులై 5న లండన్‌లోని లార్డ్స్ క్రికెట్ గ్రౌండ్‌లో జరగనుంది. ఈ టోర్నమెంట్‌లో మొత్తం 33 మ్యాచ్‌లు ఉంటాయి. ఇది 24 రోజుల పాటు కొనసాగుతుంది. ఈ సారి 12 జట్లు పాల్గొంటాయి.

**మహిళల టీ20 ప్రపంచ కప్ కు సన్నాహాలు ప్రారంభం**

2026లో ఇంగ్లాండ్‌లో జరగనున్నమహిళల టీ20 ప్రపంచ కప్ కోసం సన్నాహాలు ప్రారంభమయ్యాయి. మే 1న లార్డ్స్ లో జరిగిన కార్యక్రమంలో వేదికలు, తేదీలను ప్రకటించారు. బర్మింగ్‌హామ్‌లోని ఎడ్జ్‌బాస్టన్, సౌతాంప్టన్‌లోని హాంప్‌షైర్ బౌల్, లీడ్స్‌లోని హెడింగ్లీ, మాంచెస్టర్‌లోని ఓల్డ్ ట్రాఫోర్డ్, లండన్‌లోని కెన్నింగ్టన్ ఓవల్, బ్రిస్టల్‌లోని కౌంటీ గ్రౌండ్ కూడా ఈ టోర్నమెంట్‌కు వేదికలుగా ఉంటాయి.

**తమ స్థానాన్ని నిర్ధారించుకున్న జట్లు ఇవే..**

భారత్, న్యూజిలాండ్, పాకిస్తాన్, దక్షిణాఫ్రికా, శ్రీలంక, వెస్టిండీస్, ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా ఇప్పటికే ప్రపంచ కప్ లో తమ స్థానాన్ని నిర్ధారించుకున్నాయి. మిగిలిన జట్లను వచ్చే ఏడాది జరిగే క్వాలిఫయర్స్ నుంచి ఎంపిక చేస్తారు. ఐసీసీ ఛైర్మన్ జైషా మాట్లాడుతూ.. "వేదిక నిర్ధారణ ఒక ముఖ్యమైన క్షణం. మనం 2026 ఐసీసీ మహిళల టీ20 ప్రపంచకప్ వైపు అడుగులు వేస్తున్నాం. ఈ టోర్నమెంట్ ప్రపంచంలోని అత్యుత్తమ క్రీడాకారిణులను ఒక చోట చేర్చుతుంది. ఇది నైపుణ్యం, క్రీడాస్ఫూర్తికి ఒక వేడుక అవుతుంది." అని అన్నారు.

యూకేలో అన్ని జట్లకు ఎల్లప్పుడూ అపారమైన మద్దతు లభించిందని ఆయన చెప్పుకొచ్చారు. గతంలో కూడా మనం దీనిని చూశామన్నారు. 2017లో లార్డ్స్ లో జరిగిన మహిళల ప్రపంచ కప్ ఫైనల్ ఒక చిరస్మరణీయ క్షణమని గుర్తు చేసుకున్నారు. మహిళా క్రికెట్ అభివృద్ధిలో ఇది ఒక మైలురాయి అని అన్నారు. ఫైనల్ కు లార్డ్స్ కంటే మెరుగైన ప్రదేశం మరొకటి ఉండదని తాను భావిస్తున్నానన్నారు. 2017 మహిళల క్రికెట్ ప్రపంచ కప్ ఫైనల్ మహిళల క్రికెట్‌ను కొత్త శిఖరాలకు తీసుకెళ్లిందని జైషా అన్నారు.

**ఫార్మాట్ ఇలా..**

12 జట్లను రెండు గ్రూపులుగా విభజించనున్నారు. ఒక్కొక్క గ్రూపులో ఆరు జట్లు ఉంటాయి. దీని తర్వాత నాకౌట్ దశ, ఫైనల్ ఉంటుంది. న్యూజిలాండ్ డిఫెండింగ్ ఛాంపియన్లు. గత ఏడాది అక్టోబర్‌లో దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో లారా వోల్వార్ట్ నేతృత్వంలోని దక్షిణాఫ్రికాను 32 పరుగుల తేడాతో ఓడించారు. భారతదేశం ఇంకా ఈ టైటిల్ గెలవలేదు. 2020లో మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్‌లో ఆస్ట్రేలియాతో భారత్ ఫైనల్ ఆడింది.

# రోబోటిక్ డాగ్ 'చంపక్' వివాదం.. బీసీసీఐకి బిగ్ షాక్!



బీసీసీఐకి బిగ్ షాక్ తగిలింది. ఐపీఎల్-2025 సందర్భంగా తీసుకున్న నిర్ణయం వివాదానికి దారి తీసింది. ఈ క్రమంలో భారత క్రికెట్ నియంత్రణ మండలి(%దీజజు×%)కి ఢిల్లీ హైకోర్టు నుంచి నోటీసులు వచ్చాయి. ప్రతి ఏటా ఐపీఎల్ లో ఏదో ఒక కొత్త హంగుతో అభిమానులను ఆకట్టుకుంటున్న సంగతి తెలిసిందే. ఈ ఏడాది రోబోటిక్ డాగ్ ఐపీఎల్ బ్రాడ్ కాస్టర్ల టీంలో చేరింది. ఏప్రిల్ 13న ఢిల్లీ క్యాపిటల్స్, ముంబై ఇండియన్స్ జట్ల మధ్య మ్యాచ్ సందర్భంగా ఈ రోబోటిక్ కుక్కను నిర్వాహకులు ఐపీఎల్ అభిమానులకు పరిచయం చేశారు. రిమోట్ తో ఆపరేట్ చేసే ఈ రోబోటిక్ కుక్కకు "చంపక్" అని పేరు కూడా పెట్టారు. సోషల్ మీడియాలో రోబోటిక్ కుక్కకు తాము ఎంచుకున్న పేర్లలో ఎక్కువ మంది చంపక్ పేరుకు ఓటేశారని.. అందుకే ఆ పేరు పెట్టినట్లు వెల్లడించారు.

అయితే చంపక్ పేరు విషయంలో ఢిల్లీ ప్రెస్ పత్రా పకాశన్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. 1968వ సంవత్సరం నుంచి తాము చంపక్ పేరుతో పిల్లల కోసం మ్యాగజైన్ ప్రచురిస్తున్నట్లు.. తమ అనుమతి లేకుండానే తమ ట్రేడ్ మార్కును వాడుకున్నారని న్యాయస్థానాన్ని విన్నవించింది. ఈ మేరకు ఢిల్లీ ఉన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేసింది. ఈ క్రమంలో విచారణ చేపట్టిన కోర్టు.. ఈ విషయంపై వివరణ ఇవ్వాల్సిందిగా బీసీసీఐకి కోర్టు నోటీసులు ఇచ్చింది. 4 వారాల్లోగా సమాధానంతో తమ ముందుకు రావాలని బీసీసీఐ, ఐపీఎల్ ను న్యాయస్థానం ఆదేశించింది. ఈ క్రమంలో తదుపరి విచారణను జులై 9కి వాయిదా వేస్తున్నట్లు వెల్లడించింది.

కాపీ రైట్ కేసు

పిటిషనర్ తరపున వాదించిన న్యాయవాది అమిత్ గుప్తా.. రోబో కుక్కకు చంపక్ అని పేరు పెట్టడం రిజిస్టర్డ్ ట్రేడ్ మార్కును ఉల్లంఘించడమేనని, చంపక్ ఒక ప్రసిద్ధ ట్రేడ్ మార్క్ కాబట్టి వాణిజ్యపరంగా దోపిడీకి పాల్పడటమేనని వాదించారు. ఐపీఎల్ మ్యాచ్ ల సమయంలో వినోదం కోసం చంపక్(రోబో డాగ్)ని ప్రసారం చేశారని.. దీని వల్ల పిటిషనర్ కు తీరని నష్టం వాటిల్లిందని.. బ్రాండ్ వాల్యూ దెబ్బతిందని వాదించారు. బీసీసీఐ తరపున హాజరైన సీనియర్ న్యాయవాది జె.సాయి దీపక్ ఈ పిటిషన్ ను వ్యతిరేకిస్తూ.. చంపక్ అనేది ఒక పువ్వు పేరు అని.. ప్రజలు రోబో కుక్కను ఒక పత్రికతో కాకుండా ఒక టీవీ సిరీస్ లోని పాత్రతో పోల్చుకుంటారని అన్నారు.


బీసీసీఐ, ఐపీఎల్ తమ ట్రేడ్ మార్క్ ను ఉల్లంఘించకుండా నిరోధించాలని పిటిషనర్ తరపున న్యాయవాది కోర్టును కోరారు. దాని ట్రేడ్‌మార్క్‌కు జరిగిన నష్టానికి రూ. 2 కోట్ల నష్టపరిహారాన్ని కోరారు.

# గల్వాన్ ఘర్షణల నేపథ్యంగా..



యుద్ధం నేపథ్యంతో ఇప్పటికే ఎన్నో సినిమాలు తెరకెక్కి విజయాలను సొంతం చేసుకున్నాయి. తాజాగా దీనిపై మరో చిత్రం రానున్నట్టు తెలుస్తోంది. ఐదేళ్ల క్రితం జరిగిన గల్వాన్ ఘర్షణలపై సినిమా రానున్నట్టు వార్తలు వస్తున్నాయి. దీనికి సంబంధించిన కొన్ని విశేషాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. 2020 జూన్‌లో తూర్పు లద్దాఖ్ సరిహద్దుల్లోని గల్వాన్ లోయలో భారత్, చైనా జవాన్ల మధ్య తీవ్ర ఉద్రిక్తతలు చోటు చేసుకున్నాయి. ఆ ఘర్షణల్లో 20మంది భారత జవాన్లు అమరులయ్యారు. ఇప్పుడీ ఘర్షణలపై అపూర్వ అభియా దర్శకత్వంలో సినిమా రానుందని బాలీవుడ్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. ఇందులో హీరోగా సల్మాన్ ఖాన్ నటించనున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే దీనికి సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ పనులు పూర్తయ్యాయని సమాచారం. సల్మాన్‌తో చర్చలు కూడా జరిపారని ఆయన గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని టాక్. ఈ ప్రాజెక్ట్ అధికారిక ప్రకటన కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు. మరోవైపు సల్మాన్ ఖాన్‌ను ప్రముఖ రచయిత విజయేంద్ర ప్రసాద్ ఇటీవల కలిశారు. 'బజరంగీ 'భాయిజాన్' సీక్వెల్ కోసం చర్చించారు. సీక్వెల్ కోసం ఒక లైన్ ఆయనకు చెప్పినట్టు తెలిపారు. అది సల్మాన్‌కు నచ్చిందట. 2015లో విడుదలైన 'బజరంగీ భాయిజాన్' భారీ విజయాన్ని సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే.

బ్లో అప్


రాశిఖన్నా

# భయపడినట్టే జరిగింది..!



సోషల్‌మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ మిషా అగర్వాల్ ఆత్మహత్యకు పాల్పడిన విషయం తెలిసిందే. ఆన్‌లైన్‌లో తనని అనుసరించే వారి సంఖ్య తగ్గిందనే కారణంతోనే ఆమె ఆత్మహత్య చేసుకుందని మిషా కుటుంబసభ్యులు వెల్లడించారు. దీంతో మిషా మృతి వార్త అంతటా తీవ్ర చర్చకు దారితీసింది. దీనిని ఉద్దేశించి బాలీవుడ్ నటి తాప్సీ పన్ను స్పందించారు. ఇలాంటి ఒక రోజు వస్తుందని తాను ముందే భయపడ్డానని అన్నారు. "ప్రస్తుతం సోషల్‌మీడియాపై ప్రతిఒక్కరికీ ఉన్న వ్యామోహం చూసి ఇలాంటి రోజు వస్తుందని నేను ఎప్పుడో భయపడ్డా. జీవితాన్ని మనం ప్రేమించడం కంటే ఫాలోవర్స్ సంఖ్యకే ఎక్కువగా ప్రాధాన్యం ఇస్తామని.. చుట్టూ ఉన్నవారు చూపించే నిజమైన ప్రేమకంటే ఆన్‌లైన్ ప్రేమకే మొగ్గు చూపుతామని భయపడ్డా. అదేవిధంగా మనం కష్టపడి ఎన్నో ఏళ్లపాటు చదువుకున్న డిగ్రీలను లైకులు, కామెంట్స్ అధిగమిస్తాయని ఊహించా. ఈరోజు ఇలాంటి ఘటనను చూడటం నిజంగా బాధాకరం. నా హృదయం ముక్కలైంది" అని తాప్సీ పోస్ట్ పెట్టారు. మిషా అగర్వాల్ (24) ఏప్రిల్ 24న మృతి చెందింది. ఆమె మరణ వార్తను ఇన్‌స్టా వేదికగా కుటుంబసభ్యులు వెల్లడించారు. 'లా' చదువుకున్న ఆమె కెరీర్‌లో స్థిరపడాలని ఎన్నో కలలు కందని చెప్పారు. "లాయర్ కావాలనుకున్న మిషా.. ఒక దశలో ఇన్‌స్టాపై ఆసక్తి పెంచుకుంది. రీల్స్, పోస్టులతో ఫాలోవర్స్‌ను సొంతం చేసుకుంది. ఫాలోవర్స్ సంఖ్యను ఒక మిలియను చేర్చుకోవాలని కలల కంది. ఇటీవల కాలంలో తన ఫాలోవర్స్ క్రమంగా తగ్గుతూ వచ్చారు. ఆ విషయాన్ని తాను జీర్ణించుకోలేకపోయింది. కెరీర్ పరంగా దృష్టిసారించలేకపోయింది. ఆ భయంతోనే ఆత్మహత్య చేసుకుంది" అని కుటుంబసభ్యులు ప్రకటన విడుదల చేశారు.



# అమితాబ్, కమల్ నాకు స్ఫూర్తి

తనలో స్ఫూర్తినింపిన భారతీయ సినీ నటులపై ప్రముఖ నటుడు చిరంజీవి ప్రశంసలు కురిపించారు. ఒక్కో విషయంలో ఒక్కొక్కరు ఇన్‌స్పైర్ చేశారని తెలిపారు. ముంబయి వేదికగా జరిగిన 'వేవ్స్'లో ఆయన మాట్లాడారు. తన సినీ ప్రయాణాన్నీ గుర్తుచేసుకున్నారు. "బాల్యంలో నేను డ్యాన్స్ చేసి కుటుంబం, స్నేహితులను అలరించేవాడిని. అలా నటనపై మొదలైన ఆసక్తి నన్ను చెన్నై వెళ్లేలా చేసింది. నేను అడుగుపెట్టే సమయానికి ఇండస్ట్రీలో ఎంతోమంది లెజెండరీ యాక్టర్స్ ఉన్నారు. ఇప్పటికే పలువురు సూపర్‌స్టార్స్ ఉన్నారు కదా, అదనంగా నేనేం చేయగలను? అనుకునేవాడిని. ఎలాగైనా అందరి దృష్టిని ఆకర్షించాలనేది లక్ష్యంగా పెట్టుకున్నా. 1977లో నటనలో శిక్షణ పొందా. మేకప్ లేకుండా సహజంగా నటించాలని మిథున్ చక్రవర్తి నుంచి నేర్చుకున్నా. స్టంట్స్ విషయంలో అమితాబ్ బచ్చన్, డ్యాన్స్ విషయంలో నా సీనియర్ కమల్‌హాసన్ నాకు స్ఫూర్తిగా నిలిచారు. వారి సినిమాలు చూస్తూ, నటన పరిశీలిస్తూ నన్ను నేను మలుచుకున్నా" అని పేర్కొన్నారు.

అంతర్జాతీయ స్థాయిలో భారత్‌ను గ్లోబల్ ఎంటర్‌టైన్‌మెంట్ హబ్‌గా మార్చాలనే లక్ష్యంతో కేంద్రం ఏర్పాటు చేసిన కార్యక్రమం 'వరల్డ్ ఆడియో విజువల్ ఎంటర్‌టైన్‌మెంట్ సమ్మిట్ (వేవ్స్). గురువారం అట్టహాసంగా ప్రారంభమైన వేడుక నాలుగు రోజుల పాటు కొనసాగనుంది. వేవ్స్ అడ్వైజరీ బోర్డులో చిరంజీవి తదితరులు సభ్యులుగా ఉన్న సంగతి తెలిసిందే. రజనీకాంత్, మోహన్‌లాల్, అక్షయ్‌కుమార్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అది వాళ్ల ఊహమాత్రమే

సూర్య, పూజాహెగ్డే ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'రెట్రో'. కార్తీక్ సుబ్బరాజు దర్శకుడు. గురువారం సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ నేపథ్యంలోనే కార్తిక్ సుబ్బరాజు, చిత్ర సంగీత దర్శకుడు సంతోష్ నారాయణన్ అభిమానులతో కలిసి సినిమా వీక్షించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ఇందులో భాగంగా ఓ విలేకరి.. "పూజాహెగ్డే యాక్ట్ చేస్తే ఆ సినిమా ఫ్లాప్ అవుతుందని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. దానిపై మీ అభిప్రాయం ఏమిటి?" అని ప్రశ్నించాడు. దీనిపై సంతోష్ నారాయణన్ స్పందిస్తూ.. అది కేవలం వారి ఊహ మాత్రమేనన్నారు. తమ చిత్రానికి వస్తోన్న రెస్పాన్స్ చూస్తుంటే సంతోషంగా ఉందని కార్తీక్ సుబ్బరాజు తెలిపారు. తమ చిత్రాన్ని ఆదరిస్తోన్న ప్రేక్షకులకు ధన్యవాదాలు చెప్పారు. తమ చిత్రానికి సంతోష్ నారాయణన్ అందించిన సంగీతం బలమైందని పేర్కొన్నారు. దర్శకుడిగా కార్తిక్ సుబ్బరాజుకు కోలీవుడ్‌లో మంచి పేరుంది. 'పిజ్జా', 'జిగర్తాండ', 'పేట' వంటి చిత్రాలను ఆయన తెరకెక్కించారు. తొలిసారి ఆయన సూర్యతో కలిసి వర్క్ చేసిన చిత్రమే 'రెట్రో'. రొమాంటిక్ యాక్షన్ డ్రామాగా ఇది సిద్ధమైంది. లవ్.. లాఫ్టర్.. వార్.. ధర్మం.. వంటి విభాగాల్లో కథను ప్రేక్షకులకు అందించారు. ఇందులో పూజాహెగ్డే రుక్మిణి పాత్రలో నటించారు. అయితే ఈ సినిమాలో భాగం కావడంపై ఆనందం వ్యక్తం చేస్తూ ఆమె తాజాగా ఇన్‌స్టాలో పోస్ట్ పెట్టారు. ఈ పాత్రలో భాగం కావడాన్ని ఎప్పటికీ గుర్తు పెట్టుకున్నానన్నారు.



# వెంకీతో ముందుకెళ్తాడా?

మాటల మాంత్రికుడు త్రివిక్రమ్‌నుంచి సినిమా వచ్చి ఏడాది దాటిపోయింది. ఆయన డైరెక్షన్‌లో నెక్స్ట్ మూవీ ఎప్పుడెప్పుడు వస్తుందా? అని అందరూ ఆసక్తిగా చూస్తున్నారు. అయితే, త్రివిక్రమ్ తన నెక్స్ట్ చిత్రాన్ని ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌తో చేయాల్సింది. కానీ, బన్నీ ప్రస్తుతం అట్లీ చిత్రాన్ని పట్టాలెక్కించే పనిలో ఉన్నాడు. దీంతో త్రివిక్రమ్ మరికొంత కాలం వెయిట్ చేయాల్సిన పరిస్థితి నెలకొంది. అయితే, బన్నీ తన సినిమాను పూర్తి చేసేలోపు త్రివిక్రమ్ కూడా ఓ సినిమా చేయాలని ప్లాన్ చేస్తున్నాడట. గతంలో విక్టరీ వెంకటేష్‌తో త్రివిక్రమ్ ఓ సినిమాను అనౌన్స్ చేశాడు. కానీ, ఆ సినిమా ఎందుకో ఆగిపోయింది. ఇప్పుడు ఆ ప్రాజెక్టును త్రివిక్రమ్ పూర్తి చేయాలని చూస్తున్నాడట. వెంకటేష్‌తో త్రివిక్రమ్ రెండు బ్లాక్‌బస్టర్ చిత్రాలను తెరకెక్కించాడు. 'నువ్వు నాకు నచ్చావ్', 'మల్లీశ్వరి' బ్లాక్‌బస్టర్ హిట్స్ తర్వాత వీరిద్దరి కాంబోలో మరో సినిమా వస్తే బాగుంటుందని అభిమానులు కూడా కోరుతున్నారు. మరి ఇప్పటికైనా వీరి కాంబోలో హ్యాట్రిక్ చిత్రం వస్తుందేమో చూడాలి.